# ఆర్టిఐ ఎక్స్‌ప్రెస్


తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 195 ఎడిటర్: కొట్లపల్లి ఫౌజియా పేజిలు : 8, వెల రూ. 1, / బుధవారం - 16 - జూలై - 2026







## ఇరాన్‌పై భీకర దాడులకు ప్రణాళిక..

- సిచ్యుయేషన్ రూమ్‌లో ట్రంప్ ఎమర్జెన్సీ మీటింగ్
- పశ్చిమాసియా మరోసారి రణరంగంగా మారబోతుందా? వైమానిక దాడులతో దద్దరిల్లనుందా? మునుపటి కంటే.. భీకరంగా దాడులు జరగబోతున్నాయా? అంటే అవుననే సమాధానం వస్తోంది.ఖమేనీ అంత్యక్రియల తర్వాత ఇరాన్ వైఖరిలో మార్పులు కనిపిస్తున్నాయి.



పశ్చిమాసియా మరోసారి రణరంగంగా మారబోతుందా? వైమానిక దాడులతో దద్దరిల్లనుందా? మునుపటి కంటే.. భీకరంగా దాడులు జరగబోతున్నాయా? అంటే అవుననే సమాధానం వస్తోంది .ఖమేనీ అంత్యక్రియల తర్వాత ఇరాన్ వైఖరిలో మార్పులు కనిపిస్తున్నాయి. మిగతా 2లో

## రండి.. చట్టాన్ని ఎదుర్కోండి: షేక్ హసీనా రాకపై బంగ్లాదేశ్ సర్కార్ స్పందన

- ఈ ఏడాది చివరి నాటికి బంగ్లాదేశ్ వెళతానంటున్న షేక్ హసీనా
- హసీనాకు స్వాగతమన్న ప్రధాని రెహమాన్ సలహాదారు జాహెద్
- అయితే తనపై ఉన్న కేసులను హసీనా ఎదుర్కోవాలని వ్యాఖ్య



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మళ్లీ స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారనే వార్తలపై అక్కడి ప్రస్తుత ప్రభుత్వం అత్యంత దూకుడుగా స్పందించింది. మిగతా 2లో

## జైల్లో పెట్టినా ప్రజల కోసం పోరాటం ఆగదు



- బాల్కొండ నియోజకవర్గం, భీంగల్ ప్రజల దశాబ్దాల కల అయిన అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తాను తలపెట్టిన శాంతియుత 'కఠోర నిరాహార దీక్ష'ను పోలీసు బలగాలతో అడ్డుకోవడం రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక, రాక్షస చర్య అని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
- ప్రజా సమస్యల సాధన కోసం తాను అహింసా మార్గంలో నిరసన తెలియజేస్తుంటే, ప్రభుత్వం పోలీసులతో ఉక్కుపాదం మోపాలని చూడటం శోచనీయమన్నారు.

బాల్కొండ నియోజకవర్గం, భీంగల్ ప్రజల దశాబ్దాల కల అయిన అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తాను తలపెట్టిన శాంతియుత 'కఠోర నిరాహార దీక్ష'ను పోలీసు బలగాలతో అడ్డుకోవడం రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక, రాక్షస చర్య అని బాల్కొండ మిగతా 2లో

## ఫ్యూచర్ సిటీకి స్టెప్పింగ్ స్టోన్‌గా అమెజాన్ డేటా సెంటర్

- ★ మెట్రో విస్తరణ, ఈవీ బస్సులు, మూసీ ప్రక్షాళనకు ప్రాధాన్యం
- ★ భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందించాలని ఆదేశం
- ★ 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న సీఎం
- ★ ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.
- ★ 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీకి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.
- ★ నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తామన్నారు.
- ★ మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టామని, డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తామని వెల్లడించారు.
- ★ ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని అన్నారు.
- ★ ఫార్చ్యూన్ కంపెనీలకు హబ్‌గా హైదరాబాద్ మారనుందని, ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన నగరాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు.

**ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి అమెజాన్ డేటా సెంటర్ మైలురాయి**

**ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు రేవంత్ శంకుస్థాపన**

**ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్-500 కంపెనీలకు ఆహ్వానం**



ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీకి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భారత జీడీపీకి 10శాతం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తామన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టామని, డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తామని వెల్లడించారు. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని అన్నారు. ఫార్చ్యూన్ కంపెనీలకు హబ్‌గా హైదరాబాద్ మిగతా 2లో

## అప్పుడు ముగ్గురు.. ఇప్పుడు అందరూ!

కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల దిగువ ప్రాంతాల్లో నివసించే ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత దృష్ట్యా బ్యారేజీల్లో నీటిని ఎత్తిపోయొద్దని, నిల్వ చేయొద్దని రిటైర్డ్ హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం అభిప్రాయపడింది. ఎన్‌డీఎసఏ ( జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ) సూచించిన అన్ని భద్రతా చర్యలు పూర్తయ్యే వరకు నీటిని ఎత్తిపోయడం కానీ, నిల్వ చేయడం వద్దని పేర్కొంది. ఆ సంఘం అధ్యక్షుడు జంబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రఘుమారెడ్డి ఈ మేరకు ఓ ప్రకటన చేశారు




కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల దిగువ ప్రాంతాల్లో నివసించే ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత దృష్ట్యా బ్యారేజీల్లో నీటిని ఎత్తిపోయొద్దని, నిల్వ చేయొద్దని రిటైర్డ్ హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం అభిప్రాయపడింది. మిగతా 2లో

## దేశంలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలోని తొలి ఏఐ యూనివర్సిటీ




- దేశంలో ఏఐ విద్య, టెక్నాలజీ, ఆవిష్కరణలకు సంబంధించి కర్ణాటకను ఒక ప్రముఖ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రంగం సిద్ధమైంది.
- విద్య, పరిశోధన, డిజిటల్ మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్రం 'ఏఐ-స్థానిక కర్ణాటక'ను నిర్మించే దిశగా కృషి చేస్తుందని అన్నారు.

దేశంలో ఏఐ విద్య, టెక్నాలజీ, ఆవిష్కరణలకు సంబంధించి కర్ణాటకను మిగతా 2లో

## రూ.1.27 లక్షల కోట్లతో 'సెమీకండక్టర్ మిషన్ 2.0'కు ఆమోదం!

**సెమీకండక్టర్ల స్వదేశీ ఉత్పత్తిని సాధించడమే లక్ష్యం**

- దేశాన్ని గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేసింది.
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం (జూలై 15, 2026) జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0' (ISM 2.0) కింద రూ.1.27 లక్షల కోట్ల బడ్జెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేశారు.



దేశాన్ని గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం (జూలై 15, 2026) జరిగిన కేంద్ర మంత్రివర్గ మిగతా 2లో

## ప్రశాంత్ రెడ్డి నిర్బంధం.. ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనకు నిదర్శనం

**కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకొని ఆరుగురిని హత్య చేశాడు"**

- నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూరులో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని పోలీసులు నిర్బంధించడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు.
- సోషల్ మీడియాతో ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ శాంతియుతంగా నిరాహార దీక్ష చేయాలని నిర్ణయించుకున్న ప్రశాంత్ రెడ్డిని పోలీసులు నిర్బంధించడం దారుణమన్నారు.



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూరులో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని పోలీసులు నిర్బంధించడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియాతో ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజా సమస్యలపై మిగతా 2లో

## 50 నామినేటెడ్ పదవులు ఈ నెలలోనే భర్తీ




- మంచి పనితీరు కనబరిచిన వారిని రెన్యువల్ చేస్తామన్న మహేశ్ గౌడ్
- పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్ తో చర్చించామని వెల్లడి
- మండల కమిటీలలో డీసీసీల రిపోర్ట్ ఫైనల్ అని స్పష్టీకరణ

ఈ నెలలోనే 50 నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. మిగతా 2లో

## హెల్త్ కార్డుల పంపిణీ కూడా జూటాయే

- అర్హులందరూ జాబితాలో పేరుండేలా చూడాలి
- 'సర్' కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్ కుటుంబసభ్యులతో కలిసి వివరాల నమోదు
- కార్డుల జారీ లేదు- ప్రీమియం వసూలు చేసి పథకం అమలు చేయకపోవడం మోసమే
- ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఎంప్లాయిస్ హెల్త్ స్కీం విషయంలో రేవంత్ ప్రభుత్వం తీరు కొండంత రాగం తీసి కూసింత పాట పాడినట్లుంది అని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ధ్వజమెత్తారు.
- రేవంత్‌కు హడావుడి ఎక్కువ.. అసలు విషయం తక్కువ అని, హెల్త్ కార్డులు ఇవ్వడంతోపాటు ఈరోజు నుంచే ఉచిత వైద్య సేవలు అందిస్తామని చెప్పిన మాటలు జూటా అని తేలిపోయిందని విమర్శించారు.
- పథకం అమలుకు మార్గదర్శకాల విడుదల లేదు.. నెట్‌వర్క్ హాస్పిటల్స్‌తో సంతృప్తికరమైన ఒప్పందం లేదు.. పథకం అమలు చేయకుండానే రెండు నెలలుగా ఉద్యోగుల జీతం, పెన్షన్ల నుంచి 1.5 శాతం కోత విధించిన సర్కారు పథకం అమలులో మాత్రం చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు.

**డేట్లు, డెడ్‌లైన్లు మారుతున్నాయి..**

**ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం**



ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఎంప్లాయిస్ హెల్త్ స్కీం విషయంలో రేవంత్ ప్రభుత్వం తీరు కొండంత రాగం తీసి కూసింత పాట పాడినట్లుంది అని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ధ్వజమెత్తారు.రేవంత్‌కు హడావుడి ఎక్కువ.. అసలు విషయం తక్కువ అని, హెల్త్ కార్డులు ఇవ్వడంతోపాటు ఈరోజు నుంచే ఉచిత వైద్య సేవలు అందిస్తామని చెప్పిన మాటలు జూటా అని తేలిపోయిందని విమర్శించారు. పథకం అమలుకు మార్గదర్శకాల విడుదల లేదు.. నెట్‌వర్క్ హాస్పిటల్స్‌తో మిగతా 2లో

## జవహర్‌నగర్ డంప్‌యార్డ్ తరలింపు వరకు పోరాటం ఆగదు



- జవహర్‌నగర్ డంప్‌యార్డ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమానికి పూర్తి మద్దతు ఇస్తానని, సమస్య పరిష్కారమై డంప్‌యార్డ్ తరలించే వరకు ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.
- బుధవారం శామీర్‌పేట్‌లోని తన నివాసంలో జవహర్‌నగర్ డంప్‌యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష నేతలు, జేఏసీ నాయకులు, స్థానిక ప్రజలు ఎంపీని కలిసి తమ ఉద్యమానికి నాయకత్వం వహించాలని కోరారు.

జవహర్‌నగర్ డంప్‌యార్డ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమానికి పూర్తి మద్దతు ఇస్తానని, మిగతా 2లో

ఆర్టిఐ ఎక్స్‌ప్రెస్ తెలుగుదిన/మాసపత్రిక
* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
RTI EXPRESS ఎక్స్ ప్రెస్



## ఇరాన్‌పై భీకర దాడులకు ప్రణాళిక..

శత్రువులపై కాలు దువ్వుతున్నట్లుగా కనిపిస్తోంది. శాంతి ఒప్పందం పేరుతో చర్చలు జరుపుతున్నా.. దాడులకు మాత్రం ఏ మాత్రం వెనకాడడం లేదు. ఇరు పక్షాలు కూడా పరస్పర దాడులకు దిగుతున్నాయి. దీంతో మధ్యప్రాచ్యం మరోసారి అట్టుడుకుతోంది.గత రాత్రి ఇరాన్‌లోని ప్రధాన లక్ష్యాలపై అమెరికా ఏడు గంటల పాటు భీకర దాడులు చేసింది. ఇప్పుడు మరోసారి అత్యంత భీకర స్థాయిలో దాడులు చేసేందుకు అమెరికా సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లోని అత్యంత భద్రత కలిగిన సిచ్యుయేషన్ రూమ్‌లో అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఇరాన్‌కు భారీ నష్టం కలిగించి, హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడంతో పాటు అణు కార్యక్రమాన్ని నిలిపివేయాలనే అమెరికా డిమాండ్‌ను అంగీకరించేలా ఒత్తిడి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా చర్చలు జరిగినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది.సిచ్యుయేషన్ రూమ్ సమావేశానికి ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రుబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్, జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్, సీఐఏ డైరెక్టర్ జాన్ ర్యాట్‌క్లిఫ్, వైట్‌హౌస్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ సహా పలువురు కీలక అధికారులు హాజరైనట్లు సమాచారం. ఈ సమావేశంలో ఇరాన్‌లోని వ్యూహాత్మక లక్ష్యాలపై తీవ్ర స్థాయి దాడులకు కార్యాచరణ రూపొందించినట్లు తెలుస్తోంది. దీంతో రాబోయే రోజుల్లో యుద్ధం మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.అమెరికా మీడియా ఆక్సియోస్ కథనం ప్రకారం.. ప్రస్తుతం అమెరికా లక్ష్యం హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలపై దాడులు చేసే ఇరాన్ సామర్థ్యాన్ని తీవ్రంగా బలహీనపరిచేలా కీలక లక్ష్యాలపై భారీ దాడులు నిర్వహించడం టార్గెట్‌గా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.ఇటీవల కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం విఫలమైన తర్వాత ఇరాన్ మళ్లీ దాడులు ప్రారంభించింది. జోర్డాన్, కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ తాజా క్షిపణి దాడులు జరిపింది. దీనికి ప్రతిస్పందనగా అమెరికా మంగళవారం మధ్యాహ్నం నుంచి ఇరాన్ నౌకాశ్రయాలపై నౌకాదళ దిగ్బంధం అమలు ప్రారంభించింది. ఈ పరిణామంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత దిగజారిపోయాయి.ఇక సమావేశానికి ముందు ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్‌పై వరుస దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు. "ఈ రాత్రి తీవ్రంగా దాడి చేస్తాం.. రేపు ఇంకా తీవ్రంగా దాడి చేస్తాం.. ఆ తర్వాతి రోజు కూడా అదే కొనసాగుతుంది. వచ్చే వారం పరిస్థితి ఇరాన్‌కు మరింత కఠినంగా మారుతుంది." అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

## రండి.. చట్టాన్ని ఎదుర్కోండి: షేక్ హసీనా రాకపై బంగ్లాదేశ్ సర్కార్ స్పందన

ఆమె ఢాకాకు రావాలనుకోవడాన్ని తాము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని పేర్కొంటూనే.. దేశద్రోహం, మానవ హక్కుల ఉల్లంఘన కేసుల్లో మరణశిక్ష పడిన నేరస్థురాలిగా ఆమె చట్టాన్ని ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసింది.2024 ఆగస్టులో జరిగిన ప్రజా తిరుగుబాటుతో బంగ్లాదేశ్‌ను వదిలి పారిపోయిన షేక్ హసీనా... ప్రస్తుతం భారత్ లో తలదాచుకుంటున్నారు. అయితే, ఈ ఏడాది చివరినాటికి ఆమె స్వచ్ఛందంగా ఢాకాకు చేరుకుని, తన 'అవామీ లీగ్' పార్టీని మళ్లీ బతికించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.హసీనా రాకపై బంగ్లాదేశ్ ప్రధానమంత్రి తారిఖ్ రెహమాన్ సలహాదారు జాహెద్ ఉర్ రెహమాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024 నాటి విద్యార్థుల ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేసి, వందల మంది ప్రాణాలు తీసిన నేరాలపై హసీనా కోర్టులో పోరాడాలని ఆయన అన్నారు. దేశ ప్రజలంతా ఆమెకు పడిన మరణశిక్ష అమలు కావాలని కోరుకుంటున్నారని, ఆమె వస్తే న్యాయం జరుగుతుందని వ్యాఖ్యానించారు.అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ లో జరిగే ఈ విచారణ అంతా పారదర్శకంగా ఉంటుందని, ప్రపంచ దేశాల పరిశీలకులు దీనిని గమనించవచ్చని చెప్పారు. ఒకవేళ కోర్టు ఆమెను నిర్దోషిగా ప్రకటిస్తే దానికి కూడా తాము సిద్ధమేనని, హసీనా రాకపై ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి లేదని స్పష్టం చేశారు.గత ఏడాది నవంబర్‌లో ఢాకాలోని ప్రత్యేక ట్రైబ్యునల్... విద్యార్థుల నిరసనల అణచివేత కేసులో హసీనాకు ఆమె లేని సమయంలోనే మరణశిక్ష విధించింది. అయితే ఈ కేసులన్నీ రాజకీయ కక్షసాధింపు చర్యలేనని హసీనా కొట్టిపారేస్తున్నారు. అప్పటినుంచి ఆమెను తమకు అప్పగించాలంటూ బంగ్లాదేశ్ భారత్‌ను కోరుతోంది.హసీనా తాజా ప్రణాళికలపై భారత విదేశాంగ శాఖ అత్యంత జాగ్రత్తగా స్పందించింది. భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. "ఈ విషయంలో మా విధానంలో ఎలాంటి మార్పు లేదు. నేరస్థుల అప్పగింత అనేది పూర్తిగా ఒక చట్టపరమైన ప్రక్రియ. దాని ప్రకారం ఏది జరగాల్సి ఉంటే అది చట్టబద్ధంగానే జరుగుతుంది" అని చెప్పారు.

## జైల్లో పెట్టినా ప్రజల కోసం పోరాటం ఆగదు

ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజా సమస్యల సాధన కోసం తాను అహింసా మార్గంలో నిరసన తెలియజేస్తుంటే, ప్రభుత్వం పోలీసులతో ఉక్కుపాదం మోపాలని చూడటం శోచనీయమన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.గత ప్రభుత్వ హయాంలో మంజూరై, దాదాపు 75 శాతం పనులు పూర్తి చేసుకున్న భీంగల్ 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే, భీంగల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు పూర్తి చేయాలని, మూతపడిన భీంగల్ బస్ డిపోను పునఃప్రారంభించాలని కోరారు. గత మున్సిపల్ ఎన్నికల ముందు రూ. 12 కోట్ల నిధులతో ప్రారంభించిన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఇంకా అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పెండింగ్ పనుల సాధన కోసమే 15వ తేదీన చుక్క మంచి నీరు కూడా ముట్టకుండా ఒక రోజు కఠోర నిరాహార దీక్షకు పూనుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ఎలాంటి రాస్తారోకోలు, ధర్నాలు చేయకుండా, తనకు తాను శిక్ష వేసుకుంటూ అత్యంత శాంతియుతంగా ఒకరోజు దీక్ష చేస్తానని ప్రకటిస్తే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతోందని ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు.

## దేశంలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలోని తొలి ఏఐ యూనివర్సిటీ

ఒక ప్రముఖ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు 6వ తరగతి నుంచే ఏఐ విద్యను ప్రవేశపెట్టాలని, అలాగే బెంగళూరులో భారతదేశపు మొట్టమొదటి ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తుందని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ బుధవారం ఎక్స్‌లో తెలిపారు.విద్య, పరిశోధన, డిజిటల్ మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్రం 'ఏఐ-స్థానిక కర్ణాటక'ను నిర్మించే దిశగా కృషి చేస్తుందని అన్నారు. ప్రతిపాదిత ఏఐ యూనివర్సిటీని బెంగళూరులో స్థాపిస్తామని, ఏఐ, వర్తమాన సాంకేతికత (జుఎవతీప్రఅఅగ్ర^ఽవష్టఅశీశ్రీశీస్త్రవ)ల్లో నైపుణ్యం కలిగిన నిపుణులను అభివృద్ధి చేయడంపై దృష్టిసారిస్తుందని తెలిపారు. విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, పరిశ్రమల మధ్య పరిశోధన, ఆవిష్కరణ, సహకారానికి మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం ఒక ఏఐ హబ్‌ను కూడా ఏర్పాటు చేయాలని ఆలోచిస్తుందని వెల్లడించారుఈ ప్రణాళికలోని ముఖ్యమైన అంశాల్లో మొదటిది 6వ తరగతి నుంచే విద్యార్థులకు ఏఐ విద్యను పరిచయం చేయడం అని శివకుమార్ అన్నారు. ఏఐపై విద్యార్థులకు ప్రాథమిక అవగాహన కల్పించడం, టెక్నాలజీ రంగంలో కెరీర్ కోసం వారిని సిద్ధం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారువిద్యారంగంతో పాటు రెండు హైపర్‌స్కేల్ గ్రీన్ డేటా సెంటర్లను ఏర్పాటు చేసే ప్రణాళికలను కూడా ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు.

## 50 నామినేటెడ్ పదవులు ఈ నెలలోనే భర్తీ

బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గతంలో పనితీరు కనబరిచిన వారిని రెన్యూవల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అవుతామన్నారు. రెన్యువల్ విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. మండల కమిటీలో డీసీసీల రిపోర్ట్ ఫైనల్ అని స్పష్టం చేశారు.ఎంపీ రేణుకా చౌదరితో మాట్లాడానని మహేశ్ తెలిపారు. 'తాను మాట్లాడిన ఉద్దేశం వేరని నాతో అన్నారు. ఖమ్మంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నాయని అన్నట్లు రేణుక నాతో చెప్పారు.. కానీ ఆ వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేశారు' అని తెలిపారు. కూనంనేని మిత్రపక్షం అయినప్పటికీ అక్కడ కాంగ్రెస్ క్యాడర్ కూడా ఉందన్నారు. దానిని కాపాడుకునే ప్రయత్నంలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడి ఉంటారని చెప్పుకొచ్చారు. కూనంనేనితో తమకెలాంటి విభేదాలూ లేవన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకోవాలని చెప్పారు. ప్రతి చిన్న విషయానికీ గాంధీభవన్ రావటం మానుకోవాలని క్యాడర్‌కు సూచించారు. నలుగురు ఐదుగురు మినహా అందరు డీసీసీ అధ్యక్షుల పనితీరు బాగుందని మహేశ్ గౌడ్ కితాబిచ్చారు.రాష్ట్రంలో 50 నామినేటెడ్ పదవులను ఈ నెలలోనే భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ప్రస్తుతం మంచి పనితీరు కనబరిచిన వారిని రెన్యువల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు.

## జవహర్‌నగర్ డంప్‌యార్డ్ తరలింపు వరకు పోరాటం ఆగదు

సమస్య పరిష్కారమై డంప్‌యార్డ్ తరలించే వరకు ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. బుధవారం శామీర్‌పేట్‌లోని తన నివాసంలో జవహర్‌నగర్ డంప్‌యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష నేతలు, జేఏసీ నాయకులు, స్థానిక ప్రజలు ఎంపీని కలిసి తమ ఉద్యమానికి నాయకత్వం వహించాలని కోరారు. గత 20 ఏళ్లుగా డంప్‌యార్డ్ కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని వారు వివరించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. పార్టీలు, జెండాలకు అతీతంగా ప్రజలు ఏకమవడం అభినందనీయమన్నారు. డంప్‌యార్డ్ సమస్యపై తాను ఎప్పటి నుంచో పోరాడుతున్నానని, గతంలో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను అమలు చేయకపోవడం వల్లే పరిసర ప్రాంతాలు విషవలయంగా మారాయని ఆరోపించారు. మూసీ నది కంటే దారుణమైన పరిస్థితి డంప్‌యార్డ్ పరిసరాల్లో నెలకొందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్యమమే మార్గమని, జేఏసీ పిలుపునకు స్పందించిన వారిని అరెస్టు చేయడం సమస్యకు పరిష్కారం కాదన్నారు. పార్లమెంట్‌లోనూ ఈ అంశాన్ని లేవనెత్తుతానని, జవహర్‌నగర్ డంప్‌యార్డ్‌ను అక్కడి నుంచి తొలగించే వరకు ప్రజలతో కలిసి ఉద్యమిస్తానని భరోసా ఇచ్చారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి ఎంపీగా ఉన్న సమయంలో డంప్‌యార్డ్ తొలగిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈటల డిమాండ్ చేశారు

## ఫ్యూచర్ సిటీకి స్టెప్పింగ్ స్టోన్‌గా అమెజాన్ డేటా సెంటర్

మారనుందని, ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన నగరాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు.పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని, పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామని సీఎం చెప్పుకొచ్చారు. ప్రతి రంగానికి ప్రత్యేక పాలసీలు రూపొందించామని తెలిపారు. పాలసీలపై ఎప్పటికప్పుడు రివ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీకి అమెజాన్ డేటా సెంటర్ స్టెప్పింగ్ స్టోన్‌గా ఉంటుందన్నారు.ఫ్యూచర్ సిటీకి రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులు రానున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, ఫ్యూచర్ సిటీలో 202 ఎకరాల్లో అమెజాన్ డేటా సెంటర్ నిర్మాణం జరగనుంది.12 ఏళ్లలో రూ.60వేల కోట్లను అమెజాన్ వెచ్చించనుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు రామకృష్ణా రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఫ్యూచర్ సిటీని ప్రపంచంలోనే అత్యాధునిక నగరంగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటు ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, దీనివల్ల మరిన్ని పెట్టుబడులు, అంతర్జాతీయ పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్-500 కంపెనీలను ఆహ్వానిస్తున్నామని రేవంత్ తెలిపారు. గతేడాది నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌కు 108 దేశాల నుంచి పరిశ్రమలు పాల్గొన్నాయని గుర్తు చేశారు. 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమన్నారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యంలో తెలంగాణ వాటా 10 శాతం ఉండేలా కృషి చేస్తామని అన్నారు.ఈ లక్ష్యాల సాధనకు భారీ పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు అవసరమని, అందుకే 'తెలంగాణ రైజింగ్' విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం మంత్రులు, అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు నగరంలోని పరిశ్రమలను దశలవారీగా తరలిస్తామని, మెట్రో విస్తరణ చేపడతామని సీఎం వెల్లడించారు. డీజిల్ తో నడిచే ఆర్టీసీ బస్సులను నగరం వెలుపలికి తరలించి, వాటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగరంలో ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి జీరో ట్యాక్స్ విధించే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి కాలుష్య రహితంగా మారుస్తామని, మెట్రో విస్తరణ, మూసీ పునరుద్ధరణ, పరిశ్రమల తరలింపుతో కూడిన ప్రాంతాన్ని 'కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)'గా అభివృద్ధి చేస్తామని వివరించారు. ఈ ప్రాంతాన్ని భవిష్యత్తులో సేవల రంగానికి అనుగుణంగా పునర్నిర్మిస్తామని చెప్పారు. అలాగే ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు 10 కిలోమీటర్ల పరిధిని తయారీ పరిశ్రమల (మ్యాన్యుఫ్యాక్చరింగ్) జోన్‌గా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.ఫ్యూచర్ సిటీ కోసం భూములు ఇచ్చిన రైతుల సేవలను ప్రభుత్వం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని రేవంత్ అన్నారు. వారికి ఎలాంటి నష్టం జరగకుండా తగిన పరిహారం అందించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్ ఫ్యూచర్ సిటీని ప్రభుత్వం అభివృద్ధి చేయాలని అనుకుంటుందన్నారు. అభివృద్ధిలో భాగంగానే అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఫ్యూచర్ సిటీకి వచ్చే పెట్టుబడులకు, పరిశ్రమలకు ఇది మంచి ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచంలోనే అత్యంత అధునాతన నగరంగా నిర్మించాలని అనుకున్నట్టు చెప్పారు. ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్ 500లోని కంపెనీలను ఆహ్వానిస్తున్నామని అన్నారు. గతేడాది గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటు చేసి 108 దేశాల నుండి పరిశ్రమలను ఆహ్వానించినట్టు చెప్పారు. తన టీంలోని మంత్రులు ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. 2034 వరకు 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించడమే తన లక్ష్యం అని తెలిపారు. 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. 2047 వరకు భారత ప్రభుత్వం 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని లక్ష్యంగా పెట్టుకుందని అందులో 10శాతం జీడీపీ తెలంగాణ నుండి ఉండాలన్నారు. అది సాధించాలంటే పెట్టుబడులు కావాలని, వసతులు కావాలని నిరుద్యోగం పోవాలన్నారు. అందుకోసమే తమ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ పాలసీని తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ రైజింగ్ పాలసీలో ప్రముఖ విద్యావేత్తలను, వ్యాపారవేత్తలను చేర్చామని చెప్పారు. పరిశ్రమలకు సింగిల్ విండోలోనే అన్ని అనుమతులు ఇస్తామన్నారు. రాబోయే 14ఏళ్లలో 7మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని అమెజాన్ భావిస్తోందని కానీ తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు అది సరిపోదన్నారు. 2034 వరకు ఫ్యూచర్ సిటీలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టాలని కోరారు. అందుకోసం మీకు ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తామని అన్నారు. మంత్రులు, అధికారులను సంప్రదించి మీకు ఏం కావాలన్నా అడగొచ్చని చెప్పారు. తాను దీనిపై తరచూ రివ్యూ నిర్వహిస్తానని అన్నారు. ఒక పాలసీ లేకపోతే రాష్ట్రం అభివృద్ధి జరగదని అన్నారు. అందుకే తెలంగాణను అభివృద్ధి చేసేందుకే పాలసీలను రూపొందించామన్నారు. రాష్ట్రానికి అన్వెస్ట్ మెంట్ పాలసీ, మెడికల్ పాలసీ, స్పోర్ట్స్ పాలసీ, ఎనర్జీ పాలసీ, టూరిజం పాలసీలు ఉన్నాయని చెప్పారు. నిరుద్యోగాన్ని పోగొట్టేందుకు స్కిల్ యూనివర్సిటీని తీసుకువచ్చామన్నారు. 2047 నాటికి భారత్ వంద సంవత్సరాల స్వతంత్ర ఉత్సవాలను జరుపుకోబోతుందని ఆ నాటికి దేశ జీడీపీలో తెలంగాణ జీడీపీ 10 శాతం ఉండేలా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే అధికారులు, మంత్రులు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. అమెజాన్ డేటా సెంటర్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి మైలురాయిగా మారుతుందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వచ్చినప్పుడు ఇది సాధ్యం కాదని చాలా మంది అన్నారని కానీ ఇప్పుడు ఎంతో అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఫార్మా కంపెనీలు, ఐటీ కంపెనీలు వచ్చాయన్నారు. కానీ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చాలంటే ప్రజలకు సౌకర్యాలు కల్పించా లంటే నగరంలోని పరిశ్రమలను తరలించాల్సిన అవసరం ఉందన్నారు.

## హెల్త్ కార్డుల పంపిణీ కూడా జూటాయే

సంతృప్తికరమైన ఒప్పందం లేదు.. [illegible] అమలు చేయకుండానే రెండు నెలలుగా ఉద్యోగుల జీతం, పెన్షన్ల నుంచి 1.5 శాతం కోత విధించిన సర్కారు పథకం అమలులో మాత్రం చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. అభయ హస్తం మేనిఫెస్టోలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సంక్షేమం విషయంలో ఇచ్చిన హామీని 30 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ సర్కారు పట్టించుకోవడం లేదని, కంట్రిబ్యూటరీ హెల్త్ స్కీమ్‌లో అన్ని రకాల జబ్బులకు, అన్ని హాస్పిటల్స్‌లో వైద్యం అందించే విధంగా హెల్త్ కార్డులు జారీ చేస్తామన్న మాట నిలబెట్టుకోవడానికి ఇంకెంత సమయం కావాలి అని ఆయన ప్రశ్నించారు. ముందు జూన్ 2 నుంచి హెల్త్ స్కీం అమలు చేస్తాం అన్నారు.. తర్వాత జులై 15 నుంచి అన్నారు.. అవీ లేదు గతీ లేదు..డేట్లు, డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప హామీని మాత్రం నిలబెట్టుకోలేకపోతున్నారు అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమన్నారు. రాష్ట్ర ఏర్పాటులో, అభివృద్ధిలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాత్రను గుర్తించిన కేసీఆర్ రెండుసార్లు పీఆర్సీ, 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి గౌరవించారని, పెన్షనర్ల వయస్సు పెరుగుతున్నకొద్దీ వారి అవసరాలు తీరేలా పెన్షన్ పెంచారని, ఒక్క రూపాయి తీసుకోకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనర్లకు వెల్‌నెస్ సెంటర్లు, ఇతర హాస్పిటల్స్ ద్వారా నాణ్యమైన వైద్య సేవలందించారని వివరించారు. 1శాతం బేసిక్ పేతో మరింత పటిష్టంగా ఉద్యోగుల హెల్త్ స్కీం రూపొందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లను ఏమాత్రం కనికరం లేకుండా 1.5 శాతం కోత విధిస్తున్నదని, 30 నెలలు గడిచినా పీఆర్సీ లేదు, హెల్త్ కార్డులు లేవు, 6 డీఏల జాడే లేదు.. సీపీఎస్ రద్దు ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. పెన్షన్ బకాయిలు అందక మానసిక వ్యథతో రిటైర్డ్ ఉద్యోగులు ప్రాణాలు తీసుకుంటున్నారన్నారు. మలి వయస్సులో పోరాటం చేయాల్సిన దుస్థితి కల్పించడం, హాస్పిటల్స్‌కు నిధులు చెల్లించకుండా [illegible] ఆరోపించారు.జర్నలిస్టుల హెల్త్ కార్డులను గాలికి వదిలేసి జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రశ్నార్థకం చేశావన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎక్కువన్నాయని విద్యా కమిషన్‌తో చెప్పించావు.. మొన్న రిటైర్డ్ ఇంజినీర్లను జైలుకు పంపుతానని బెదిరింపులకు పాల్పడ్డావు.. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ఎందుకు పగతో వ్యవహరిస్తున్నావు రేవంత్ రెడ్డి అని హరీష్‌రావు నిలదీశారు. ఇప్పటికైనా మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని వారి పక్షాన బీఆర్ఎస్ పోరాటానికి సిద్ధం అవుతుందని హెచ్చరించారు. హెల్త్ కార్డులు వెంటనే జారీ చేసి పథకం అమలు చేయకుంటే కోత విధించిన డబ్బులను తిరిగి వారి ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుఅత్యంత శక్తివంతమైన ఆయుధమని, అర్హులైన ప్రతి ఒకరూ ఓటరు జాబితాలో తమ పేరు ఉండేలా చూసుకొని, తప్పులుంటే సవరించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)లో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లోని నివాసంలో తన ఓటరు వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో నింపి ఎన్నికల అధికారులకు సమర్పించారు. కేటీఆర్ సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షు, కుమార్తె అలేఖ్య పాల్గొని తమ వివరాలను అధికారులకు అందజేసి, పౌర బాధ్యతను నెరవేర్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అర్హులైన ఒక్క పేరు తొలగించకుండా చూడాలని, నకిలీ ఓట్లను గుర్తించి తొలగించాలని అధికారులకు సూచించారు. దేశ పౌరులైనా ఓటరు జాబితాలో సరైన వివరాలు నమోదు చేయడం ప్రతి ఒకరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. బూత్‌స్థాయి నుంచి పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉంటూ, ఓటర్లకు అవగాహన కల్పించాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.అని పవన్ కళ్యాణ్ వైద్యులకు తెలియచేశారు. రెండు భుజాలకు ఒకేసారి శస్త్ర చికిత్స చేయడం వల్ల నొప్పి తీవ్రత ఫిజియోథెరపీ స్థాయిలో ఉంటుందని వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో కుడి భుజానికి సంబంధించిన రొటేటర్ కఫ్ ఇంజ్యూరీకి శనివారం ఆపరేషన్ చేశారు. ముందస్తుగా చేయాల్సిన వైద్య పరీక్షలను శుక్రవారం నిర్వహించారు. శనివారం రోజున నిర్వహించిన ఆపరేషన్ కు మూడున్నర గంటల సమయం పట్టినట్లు వైద్యులు తెలిపారు.

## రూ.1.27 లక్షల కోట్లతో 'సెమీకండక్టర్ మిషన్ 2.0'కు ఆమోదం!

సమావేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0' (**ISM 2.0**) కింద రూ.1.27 లక్షల కోట్ల బడ్జెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేశారు.ఈ భారీ ప్రాజెక్టు ద్వారా దేశంలోకి దాదాపు రూ.4 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, సుమారు రూ.2 లక్షల కోట్ల విలువైన సెమీకండక్టర్ల స్వదేశీ ఉత్పత్తిని సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బుధవారం సమావేశమైన కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. యూరియా 'నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ'కి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సెమీకాన్ 2.0 కోసం 1,27,500 కోట్ల రూపాయల కేటాయింపులకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. వరుణ నది వెంట 6/4 లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 10,998 కోట్ల రూపాయల కేటాయింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గంగానది వెంట ఆరులేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 14,448 కోట్ల రూపాయలు కేటాయించింది. మొబైల్ ఫోన్ తయారీ పథకం కోసం 62,500 కోట్ల రూపాయలు కేటాయింపులకు పచ్చజెండా ఊపింది. పాలాంపేట్-హారదాస్పూర్ రైల్వే లైన్ డబ్లింగ్ కోసం 2,542 కోట్ల రూపాయలు కేటాయింపు చేసింది. దంగోపోసి- రాజ్ ఖర్ సావన్ మధ్య నాలుగవ రైల్వే లైన్ నిర్మాణానికి 1,365 కోట్ల రూపాయలు కేటాయింపునకు ఆమోదం తెలిపింది. **ISM** 2.0 ప్రధాన లక్ష్యాలు - మూడు సూత్రాల దశ విజయవంతం కావడంతో, కేంద్ర బడ్జెట్ 2026-27లో ప్రకటించిన ఈ రెండో దశలో కేవలం చిప్ తయారీకే పరిమితం కాకుండా సమగ్ర ఎకోసిస్టమ్ నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో ప్రధానంగా మూడు అంశాలపై దృష్టి పెట్టనున్నారు:స్వదేశీ స్టార్టప్‌లకు ఊతం: సొంతంగా చిప్ డిజైన్లు తయారుచేసే స్వదేశీ కంపెనీలు, స్టార్టప్‌లకు (**IP Design Houses**) ఆర్థిక ప్రోత్సాహకాలు అందించడం.పూర్తి స్థాయి ఎకోసిస్టమ్: కేవలం ఫ్యాబ్రికేషన్ మాత్రమే కాకుండా సెమీకండక్టర్ తయారీ పరికరాలు, కెమికల్స్, రసాయనాలు, గ్యాస్‌లు, రా మెటీరియల్స్ మరియు టెస్టింగ్ నెట్‌వర్క్‌ను దేశీయంగా అభివృద్ధి చేయడం.

నైపుణ్యాభివృద్ధి (**Skill Development**): పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మానవ వనరులు, నిపుణులను తయారుచేయడానికి ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం. ప్రస్తుతం భారతదేశ సెమీకండక్టర్ మార్కెట్ విలువ సుమారు 50 బిలియన్ డాలర్లుగా ఉండగా.. ఈ దశాబ్దం ముగిసే సమయానికి (2030 నాటికి) ఇది ఏకంగా 100 నుండి 110 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఈ నేపథ్యంలో జపాన్, అమెరికా, యూరప్, సింగపూర్‌లకు చెందిన పలు అంతర్జాతీయ టెక్ దిగ్గజాలు 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0' భాగస్వామ్యం కోసం ఆసక్తి చూపుతున్నాయని ఇండియా ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీకండక్టర్ అసోసియేషన్ (**IESA**) వెల్లడించింది.

## ప్రశాంత్ రెడ్డి నిర్బంధం.. ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనకు నిదర్శనం

ప్రభుత్వాన్ని నిలదీస్తూ శాంతియుతంగా నిరాహార దీక్ష చేయాలని నిర్ణయించుకున్న ప్రశాంత్ రెడ్డిని పోలీసులు నిర్బంధించడం దారుణమన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనకు నిదర్శనం అని వ్యాఖ్యానించారు. 'బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని పోలీసులు నిర్బంధించడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. భీంగల్ మున్సిపాలిటీ అభివృద్ధి, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, ఆర్టీసీ డిపో పునరుద్ధరణ వంటి ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ శాంతియుతంగా నిరాహార దీక్ష చేపట్టాలని ప్రశాంత్ రెడ్డి నిర్ణయించుకుంటే.. ఆయనను పోలీసులు నిర్బంధించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనకు నిదర్శనం. మాది 'ప్రజా ప్రభుత్వం' అని చెప్పుకుంటూ ప్రతిపక్షాన్ని నిర్బంధించడం, పోలీసు రాజ్యాన్ని నడపడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అలవాటుగా మారింది. హిట్లర్ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అధికార అహంకారంతో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష గొంతుకలపై అణిచివేత చర్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలి'' అని ఎక్స్‌లో హరీశ్ రావు పోస్ట్ చేశారు.షాబాద్ నరరూప రాక్షసుడు రాజ్ కుమార్ కేసు విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు సంచలన ఆరోపణలు చేశారు. "సీఎం రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఓ మార్కెట్ కమిటీ చైర్మన్ రూ.20 లక్షలు లంచం తీసుకొని ఆరుషాళ్ల నిందితుడు రాజ్ కుమార్‌ను అరెస్టు కాకుండా కాపాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అండదండలతో పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న రాజ్‌కుమార్‌ను పోలీసులు అరెస్టు చేయకుండా 45 రోజులు టైమ్ ఇచ్చి కాపాడారు. ఈలోపు నిందితుడు కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకొని ఆరుగురిని హత్య చేశాడు" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్సీపీ స్పోక్స్‌పర్సన్ నాగార్జున యాదవ్ అనే నాయకుడు రేవంత్ రెడ్డిని పెయింట్ వేస్తారు అన్నందుకే ఆయనను అరెస్ట్ చేశారని, నల్లబాలు ట్విట్టర్‌లో ట్వీట్ చేస్తే పోలీసులు అతని జైలుకు తరలించారు. కానీ రేప్ చేసిన నిందితుడు రాజ్ కుమార్‌ను అరెస్ట్ చేయకుండా, అతడికి కూర్చొని పోలీసులు మందు తాగారు అని హరీశ్ రావు ఆరోపించారు.కాగా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన షాబాద్ మండలం దైవాలగూడ సామూహిక హత్యల కేసులో నిందితుడు రాజ్‌కుమార్ కోసం పోలీసులు గాలింపు కొనసాగుతోంది. ఈ హంతకుడి కోసం తెలుగు రాష్ట్రాలతో పాటు సరిహద్దు ప్రాంతాలలో పోలీసులు గాలింపులు చేపడుతున్నారు. ఈ విషయంలో ఎటువంటి పుకార్లు నమ్మవద్దని ఏదైనా ఉంటే తామే అధికారికంగా ప్రకటిస్తామని పోలీసులు ప్రకటించారు.ఘనమైనయకర్త, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రస్థాయి లో ధ్వజమెత్తారు.

## అప్పుడు ముగ్గురు.. ఇప్పుడు అందరూ!

ఎన్డీఎస్ఏ ( జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ) సూచించిన అన్ని భద్రతా చర్యలు పూర్తయ్యే వరకు నీటిని ఎత్తిపోయడం కానీ, నిల్వ చేయడం వద్దని పేర్కొంది. ఈ సంఘం [illegible] ఈ మేరకు ఓ ప్రకటన చేశారు.సింగరేణిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వేల కోట్ల దోచుకున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో ఓ వెలుగు వెలిగిన సింగరేణి నేడు నీలినీడలు కమ్ముకున్నాయని, అవినీతి అక్రమాల వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. సింగరేణి భరోసా యాత్రలో భాగంగా ఆయన మంగళవారం భూపాలపల్లి, మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో పర్యటించారు. కార్మికులతో, క్వాటర్స్‌లో, జీడీకే ఓసీపీ 5 ఆవరణలో నిర్వహించిన సభల్లో మాట్లాడారు. భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని తాడిచర్ల బ్లాక్ 2 గని భూములను పరిశీలించి స్థానికులతో ముచ్చటించారు. పదేళ్లలో బీఆర్ఎస్ సింగరేణిలో రూ.26 వేల కోట్లు దోచుకుంటే ఈ రెండున్నరేళ్లలో కాంగ్రెస్ రూ.27 వేల కోట్లు దోచుకుందని ఆరోపించారు. సింగరేణిని అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ బంగారు బాతులా వాడుకుంటున్నాయన్నారు. అప్పుడు హరీశ్‌రావు, కేటీఆర్, కవిత దోచుకుంటే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో హోల్‌సేల్‌గా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.తాడిచర్ల బ్లాక్ 2 బొగ్గు గని ప్రాజెక్టు రాష్ట్రానికి ఒక మణికిరీటం కావొచ్చని, దాన్ని కాపాడటం ఈ ప్రాంత ఆర్థిక రూపురేఖలు మారిపోనున్నాయన్నారు. వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, స్థానికులకు ఉద్యోగ, ఉపాధి, వ్యాపారాభివృద్ధి జరగడంతో పాటు చిన్నతరహా అనుబంధ పరిశ్రమలు వస్తాయని చెప్పారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తాజా నిర్ణయంతో ఈ బ్లాక్ సింగరేణికి వరమైందని, 20 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడిందని వెల్లడించారు. మార్కెట్ ధర ప్రకారమే భూములకు పరిహారం చెల్లిస్తామన్నారు. తాడిచర్ల బ్లాక్ కేటాయింపుపై కొందరు న్యాయపరమైన బెదిరింపులకు దిగుతున్నారని, ఈ విషయంలో అవసరమైతే తాను జైలుకు వెళ్లడానికైనా సిద్ధమని చెప్పారు. 2013-14 ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 430కి పైగా బొగ్గు బ్లాకులను గుర్తించి 118 బొగ్గు బ్లాకులను నామినేషన్ పద్ధతిలో ఇష్టమొచ్చిన వారికి కట్టబెట్టిందని, అప్పటి కేంద్ర మంత్రులే ఆ కుంభకోణంలో జైలుకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. మోదీ ప్రభుత్వంలో కోల్ ఇండియాలోని 15 సంస్థలకు క్వాలిఫైడ్ కింద కొన్ని బొగ్గు బ్లాకులు కేటాయించడం మినహా మిగతావాటిని పారదర్శకంగా వేలం పాటల్లోనే కేటాయిస్తున్నామని చెప్పారు. సింగరేణి పరిస్థితి మేడిపండులా ఉందని, దాన్ని కాపాడుకునేందుకే తాడిచర్ల బ్లాక్ 2ను కేటాయించామని తెలిపారు. సింగరేణి ప్రాంతంలోని ఒక్క బొగ్గు బ్లాక్ కూడా ప్రైవేటుకు వెళ్లదని, వేలం వేసే ప్రతి బ్లాక్ సింగరేణికి వచ్చేలా ప్రయత్నం చేయాలన్నారు. జెన్‌కో, ట్రాన్స్‌కో నుంచి సింగరేణికి రావాల్సిన రూ.60 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
ఆర్టిఐ తెలుగుదిన/మాసపత్రిక
RTI EXPRESS ఎక్స్ ప్రెస్



# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బి.రామాంజనేయులు పదోన్నతి పొంది బదిలీపై వెళుతున్న బ్యాంక్ మేనేజర్



ఏలూరు జిల్లా ,తడికలపూడి ,జులై 15 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బి.రామాంజనేయులు పదోన్నతి పొంది బదిలీపై ఏపీజీబీ హెడ్ఆఫీస్ కి వెళుతున్న సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మేనేజర్ గా ఉన్న కాలంలో ఆయన బ్యాంకు అభివృద్ధికి , బ్యాంక్ టర్నోవర్ పెంచటానికి, అర్హులైన వారికి అన్ని రకాల లోన్స్ ఇవ్వటానికి, బ్యాంకు ఖాతాదారులకు అన్ని రకాల సేవలందించినందుకు శాలువతో సత్కారం చేసి సెండ్ ఆఫ్ కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు మిరియాల చంద్రశేఖర్, చైర్మన్ గంగాధర్ ప్రసాద్, కన్వీనర్ వంగపాడు శ్రీనివాస్ రావు, ఆత్మీయ కమిటీ చైర్మన్ పావులూరు గాంధీ, సెక్రటరీ వాడవల్లి శివ, కార్యవర్గ సభ్యులు మోటేపల్లి శ్రీను, గ్రామ పెద్దలు తుతా సురేష్ ,గంగుల కడియాలు , ఆనంద్, బ్యాంక్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# "కౌతాళం ప్రభుత్వ పశువుల ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్ వచ్చేది ఎప్పుడు పశుపాలకుల అవస్థలు!" తీరేది ఎప్పుడు

వైద్యుడి కోసం ఎదురుచూపులు.. ప్రైవేట్ వైద్యం వైపు రైతుల పరుగులు




కౌతాళ మండలం ప్రతినిధి జూలై 15 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్)కర్నూలు జిల్లా కౌతాళం మండలంలోని ప్రభుత్వ పశువుల ఆసుపత్రిలో కౌతాలానికి అసలు వూా లేదు రెగ్యులర్ డాక్టర్లు లేదు ూనాూ కూడా కౌతాళం గ్రామానికి లేరు పశువైద్యులు అందుబాటులో లేకపోవడంతో మండలంలోని పశు పాలకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యానికి గురైన పశువులకు సకాలంలో చికిత్స అందక రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం పశుసంవర్ధక రంగాన్ని అభివృద్ధి చేయాలని ప్రకటిస్తున్నప్పటికీ, కౌతాళం వంటి గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్య సేవలు సరిగా అందడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో రైతులు ప్రైవేట్ వైద్యులను ఆశ్రయించి వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా పశువైద్యుల కొరతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మండలంలో పాలు ఇచ్చే ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రి పూర్తి స్థాయిలో పనిచేయకపోవడం వల్ల అత్యవసర సమయంలో జంతువుల ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతోందని రైతులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో లేదా సెలవు రోజుల్లో వైద్య సేవలు లేక మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు.కౌతాళం ప్రభుత్వ పశువుల ఆసుపత్రికి శాశ్వత పశువైద్యుడిని వెంటనే నియమించి, అవసరమైన మందులు, సిబ్బంది అందుబాటులో ఉంచాలని పశుపాలకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి పశువైద్య సేవలను బలోపేతం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం దగ్గర డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు .



ఏలూరు జిల్లా ,లింగపాలెం ,జులై 15 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )ధర్మాజీగూడెం గ్రామంలో ఈరోజు ధర్మాజీగూడెం పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి వాహనాన్ని ఆపి వాళ్లకి మీ ఇంటి దగ్గర నీకోసం ఎదురు చూసే మీ కుటుంబాలు ఉంటాయని ఎవరూ కూడా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయరాదని, మద్యం తాగి వాహనాలు నడపకూడదని, ట్రిపుల్ రైడింగ్ , మితిమీరిన వేగం హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ ధర్మాజీగూడెం ఎస్ఐ. కె. వెంకన్న సూచనలు చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) బోర్డులు కనిపించడం లేదు

సమాచారం ప్రతి పౌరుడి హక్కు -- సమాచార హక్కు చట్టం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సంపూర్ణంగా అమలు కావాలి. ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్




భోగాపురం,జూలై 15 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆర్టీఐ ఎక్స్ప్రెస్ న్యూస్ పరిశీలించిన సందర్భంగా, సమాచార హక్కు చట్టం--2005 ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా ప్రదర్శించాల్సిన ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పీళ్ల అధికారి వివరాలతో కూడిన సమాచార హక్కు చట్టం బోర్డులు కనిపించలేదు.సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం ప్రజలకు అవసరమైన సమాచారాన్ని స్వచ్ఛందంగా వెల్లడిస్తూ, సంబంధిత అధికారుల వివరాలు, ప్రజలకు అందించే సేవలు, చట్టానికి సంబంధించిన ముఖ్యమైన సమాచారం తదితర అంశాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించడం తప్పనిసరి. ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశ్యం ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడం మరియు ప్రజలకు సమాచారాన్ని సులభంగా అందుబాటులో ఉంచడం.అయితే భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆర్టీఐ ఎక్స్ప్రెస్ న్యూస్ పరిశీలించిన సందర్భంగా,సమాచార హక్కు చట్టం--2005 ప్రకారం తప్పనిసరిగా



ప్రదర్శించాల్సిన ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పీళ్ల అధికారి వివరాలతో కూడిన సమాచార హక్కు చట్టం బోర్డులు కార్యాలయం లోపల గానీ, బయట గానీ ఎక్కడా కనిపించలేదు.దీంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు సమాచార హక్కు చట్టం కింద తమకు ఉన్న హక్కులు, సమాచారాన్ని పొందే విధానం,సంబంధిత అధికారుల వివరాలు వంటి అంశాలను సులభంగా తెలుసుకునే అవకాశం లేకుండా పోతున్నట్లు తెలుస్తోంది.ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం అమలు సమర్థవంతంగా జరిగి,ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలంటే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, నిబంధనలకు అనుగుణంగా సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆక్వా రైతుల కోసం తలపెట్టిన చలో భీమవరం ఆక్వా రైతుల మహాధర్నా కార్యక్రమంనకు



ఏలూరు జిల్లా ,చింతలపూడి ,జులై 15 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )వై యస్ జగన్ మోహన్ రెడ్డి , ఆక్వా రైతులు కోసం తలపెట్టిన చలో భీమవరం ఆక్వా రైతుల మహా ధర్నా కార్యక్రమం నకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల అధ్యక్షులు, దూలం నాగేశ్వరరావు ,



ముదునూరి ప్రసాద్ రాజు , ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్ (జె పి ) దెందులూరు నియోజకవర్గ ఇన్చార్జి కొఠారు అబ్బయ్య చౌదరి , ఉంగుటూరు నియోజకవర్గ ఇంచార్జి పుప్పాల వాసు బాబు , భీమవరం నియోజకవర్గ ఇంచార్జి చిన్నమిల్లి వెంకట రాయుడు , చింతలపూడి నియోజకవర్గ ఇంచార్జి కంభం విజయ రాజు ,కామవరపుకోట మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ ,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# నిరుద్యోగుల గూడు ప్రభుత్వానికి వినపడదా

ఏలూరు జిల్లా ,కామవరపుకోట ,జులై 15 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )అధికారంలోకి వచ్చి రెండోళ్ళు అవుతున్న కూటమి ప్రభుత్వం లో నిరుద్యోగుల గోడు వినిపించడం లేదు.అధికారంలోకి రావటానికి సంవత్సరానికి ఒక సారి జాబ్ క్యాలెండర్ ఇస్తాను అన్న సీబీన్ రెండు నెలలకు ఒకసారి అప్పుల క్యాలండర్ వదులుతున్నాడు.నిరుద్యోగ భృతి అనే మాట అయితే పూర్తిగా నిర్వీర్యం చేసేశారు.ఇదే తీరు కొనసాగితే నిరుద్యోగులం అందరం తప్పక కూటమికి మా ఓటుతో బుద్ది చెప్తాము .కామవరపుకోట నిరుద్యోగి భీమిరెడ్డి మణికంఠ

# జంగారెడ్డిగూడెంలో రూ.101 కోట్ల మంచినీటి పథకానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



ఏలూరు జిల్లా,జంగారెడ్డిగూడెం ,జూలై 15 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )- ఏఐఐబీ నిధులతో జంగారెడ్డిగూడెం మంచినీటి ప్రాజెక్టు ప్రారంభం- ఎర్రకాలువ నుంచి ఇంటింటికీ నీరు: సొంగా.రోషన్ కుమార్ చేతుల మీదుగా భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపనజంగారెడ్డిగూడెం, జూలై 15: జంగారెడ్డిగూడెం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన భారీ మంచినీటి పథకానికి బుధవారం శంకుస్థాపన జరిగింది. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారురూ.101.16 కోట్లతో మెగా ప్రాజెక్టు ఆసియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ) నిధులతో ఈ



పథకాన్ని చేపడుతున్నారు. మొత్తం అంచనా వ్యయం రూ.101.16 కోట్లు. ఇందులో రూ.85.38 కోట్లు పథకం నిర్మాణానికి, మిగిలిన రూ.15.78 కోట్లు 7 సంవత్సరాల పాటు నిర్వహణకు జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీకి కేటాయించారు.ఎర్రకాలువ నుంచి ఇంటింటికీ కుళాయి నీరు కొంగువారిగూడెం వద్ద ఉన్న ఎర్రకాలువ జలాశయం నుంచి నీటిని తీసుకుని శుద్ధి చేసిన అనంతరం పట్టణంలోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సరఫరా చేయనున్నారు. ఈ పనులను హైదరాబాద్కు చెందిన సి-వెట్ కంపెనీ చేపట్టింది.ఆగిన పనులు మళ్లీ ఊపందుకున్నాయి 2019లో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ పథకానికి అప్పటి టిడిపి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఏఐఐబీ రూ.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాన్ని రీ-ఎస్టిమేట్ చేసి నిధులు పెంచి, నేడు మళ్లీ పనులు ప్రారంభించారు.ప్రజల హర్షం ఏళ్లుగా తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న జంగారెడ్డిగూడెం ప్రజలు ఈ పథకం ప్రారంభంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. పథకం పూర్తయితే పట్టణానికి సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారులు, సి-వెట్ కంపెనీ ప్రతినిధులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కౌతాళం గ్రామానికి 21 గోకులం షెడ్లు మంజూరు... పశువైద్యులు ఎక్కడ?

కౌతాళం మండలంలో వైద్య సేవలలేమిపై రైతుల ఆందోళన -- పశువులకు ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిది?



కౌతాళం, జూలై 15 (ప్రత్యేక ప్రతినిధి): కౌతాళం గ్రామానికి ప్రభుత్వం 21 గోకులం షెడ్లను మంజూరు చేయడం పశుపోషక రైతులకు ఊరటనిచ్చే పరిణామమే అయినప్పటికీ, మండలంలో ప్రభుత్వ పశువైద్యుడు అందుబాటులో లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. కోట్ల రూపాయలతో పశువుల సంరక్షణ కోసం షెడ్లు నిర్మిస్తుండగా, వాటిలో ఉండే గోవులు, గేదెలు, గొర్రెలకు అవసరమైన వైద్య సేవలు కల్పించే వ్యవస్థ లేకపోవడంపై రైతులు ప్రశ్నిస్తున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో వేలాది పశువులు రైతుల జీవనాధారంగా ఉన్నాయి. పశువులకు అకస్మాత్తుగా అనారోగ్యం, ప్రమాదాలు, ప్రసవ సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే చికిత్స అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సమయానికి వైద్యం అందక విలువైన పాడి పశువులు మృత్యువాత పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం గోకులం షెడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ, వాటికి అనుసంధానంగా వెటర్నరీ వైద్య సేవలను బలోపేతం చేయకపోతే పథకం ఆశించిన ఫలితాలు ఇవ్వదని రైతులు అభిప్రాయపడుతున్నారు. కేవలం భవనాలు నిర్మించడం కాకుండా, శాశ్వత పశువైద్యుడిని నియమించడం, అవసరమైన మందులు, సిబ్బంది, అత్యవసర చికిత్స సౌకర్యాలను కల్పించాలని వారు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో రైతులు పలు ప్రశ్నలను లేవనెత్తుతున్నారు.కౌతాళం గ్రామానికి 21 గోకులం షెడ్లలోని పశువులకు అత్యవసర వైద్యం ఎవరు అందిస్తారు? మండలంలో పశువైద్యుడు లేకపోతే పశువులకు ప్రాణనష్టం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు? ప్రభుత్వం ఈ సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తుంది? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కౌతాళం మండలానికి శాశ్వత పశువైద్యుడిని నియమించాలని, గోకులం షెడ్లతో పాటు సమర్థవంతమైన పశువైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# ద్వారకాతిరుమల తెలుగుదేశం పార్టీ మండల సమావేశం



గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి జులై 15 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మరియుగోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు, ద్వారకాతిరుమలమండల, తెలుగుదేశంపార్టీ మండల సమావేశం రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారకాతిరుమలమండల టీడీపీఅధ్యక్షులు లంకసత్యనారాయణ అధ్యక్షతన మండలపార్టీఆఫీస్ మారంపల్లి లో జరిగింది. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికలు, మరియు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం, పార్టీ అభివృద్ధి పై చర్చించారు,ఈ కార్యక్రమం మండల పార్టీ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు ముఖ్య కస్టర్డ్,యూనిట్,బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# రాయదుర్గం కోర్టు సిబ్బంది పై జిల్లా జడ్జి కి ఫిర్యాదు.

రాయదుర్గం/ జూలై 15 ( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ )స్థానిక రాయదుర్గం కోర్టు సిబ్బంది ( ప్రాసెసర్ ) హర్షవర్ధన్ పై బుధవారం జిల్లా జడ్జికి ఓ బాధితుడు ఫిర్యాదు చేశారు. ఓ ఫ్యామిలీ కేసు సమన్లు జారీ చేయకుండా అతనే స్వతహాగా దొంగ సంతకం చేశానని హర్షవర్ధన్ అంతా అయిపోయాక సదరు సమన్ల జారి మరొక నేరానికి ముడిపడిన తరువాత ఫోన్ ద్వారా బాధితుడికి చెప్పుకొచ్చాడని ఫోన్ రికార్డింగ్ చూపాడు. ఓ బాధ్యత గల ప్రభుత్వ కోర్టు ఉద్యోగి అధికార దుర్వినియోగానికి పాల్పడం, కోర్టును తప్పుదోవ పట్టించడం, చీటింగ్ లాంటి వ్యవహారాలకు పాల్పడం పై ఓ ఫ్యామిలీ కేసు బాధితుడు అతడి మనోభావాలు దెబ్బతిన్నాయని భావోద్వేగానికి గురై జిల్లా జడ్జికి ఫిర్యాదు చేశాడు. ఇందులో ఈ పని అతనే స్వయంగా చేశాడా, లేక అతనితో మరి ఎవరైనా చేయించారా అని విచారించి ఇందులో కల్పించుకున్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ముఖ్యంగా ఓ గొడవ కేసులో ఫ్యామిలీ కేసు సమన్లు తీసుకోవాల్సిన ప్రతివాది వారి ఓ గొడవలో దొంగ సంతకంలో గల పేరుని ఉచ్చరించి గొడవ చేయించడం జరిగింది. తీరా ఇదంతా తప్పించడానికి చేస్తున్నారా.? కోర్టు ఉద్యోగు తప్పు చేశాడు అన్నది జిల్లా జడ్జికి చేశామన్నారు. వీటిపై జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు.

# జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ ఏపీజేఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డిఓ కు వినతి పత్రం



సూళ్లూరుపేట జూలై 15 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ తిరుపతి స్టాఫ్ రిపోర్టర్ తిరుపతిలో సోమవారం జర్నలిస్టులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ బుధవారం ఏపీజేఎఫ్ (ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం) ఆధ్వర్యంలో సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు రమణయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిస్టులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీజేఎఫ్ నాయకులు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీజేఎఫ్ జర్నలిస్ట్ సిద్దయ్య, గురవయ్య, ముని రాజా, సుబ్రహ్మణ్యం, మణి, సురేంద్ర, కిషోర్, రాజా, పెంచలయ్య, సుధాకర్ , రవి పాల్గొన్నారు.

# ముదిగల్లులో ఎలుగుబంట్ల కలకలం.. అప్రమత్తమైన అటవీశాఖ! ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు: ఎఫ్ఆర్వో రామచంద్రుడు




కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు జులై 16కళ్యాణదుర్గం.మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో గత కొన్ని రోజులుగా ఎలుగుబంట్ల సంచారం కొనసాగుతుండటంతో గ్రామస్తులు





భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో అటవీశాఖ అధికారులు అప్రమత్తమై గ్రామంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.సోమ, మంగళ, బుధవారాల్లో అటవీశాఖ సిబ్బంది గ్రామ పరిసర కొండ ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ చేపట్టారు. బుధవారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్వో) రామచంద్రుడు ముదిగల్లు గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. గ్రామస్తులతో సమావేశమై ఎలుగుబంట్ల సంచారంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడవి జంతువుల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా కొండ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఎలుగుబంట్ల సంచారంతో గ్రామంలో ఆందోళన నెలకొన్నప్పటికీ, అటవీశాఖ పర్యవేక్షణతో ప్రజల్లో కొంత ఊరట కనిపిస్తోంది. అయితే అడవి మృగాల సంచారం పూర్తిగా నియంత్రించే వరకు అధికారులు నిఘాను కొనసాగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సమాన హక్కులు -- సమాన అవకాశాల కోసం బహుజన గళం మార్మోగనుంది! - ఆర్.పి.ఎస్డ ఆర్.ఈ.ఎఫ్



కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు జులై 15జులై 19న నంద్యాలలో గ్రేటర్ రాయలసీమ బహుజన ఉద్యోగుల న్యాయభేరి సభ.85% బహుజనుల ఐక్యతే భారత భవిష్యత్తుకు బలమైన పునాదిసమాన హక్కులు -- సమాన అవకాశాల కోసమే నంద్యాలలో న్యాయభేరి .జూలై 19న నంద్యాలలో మార్మోగనున్న బహుజన గళంసామాజిక న్యాయం కోసం బహుజనుల ఐక్య వేదికఅంబేద్కర్ ఆశయ సాధనకు బహుజనుల మహాసభడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు, సామాజిక న్యాయం మరియు సమాన అవకాశాల కోసం బహుజనులు ఐక్యంగా ముందుకు రావాలని ఆర్.పి.ఎస్డ ఆర్.ఈ.ఎఫ్ పిలుపునిచ్చింది. జూలై 19న నంద్యాల గోల్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించే "గ్రేటర్ రాయలసీమ బహుజన ఉద్యోగుల న్యాయభేరి సభ"ను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.ఈ సందర్భంగా బహుజన ఉద్యోగులు సురేష్ బాబు, రాజన్న, గోవింద నాయక్,రవి శంకర్ మాట్లాడుతూ డా దేశ జనాభాలో 85 శాతం ఉన్న బహుజనుల ఐక్యతే భారత భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ, న్యాయవ్యవస్థలో సమాన అవకాశాలు, సామాజిక న్యాయం సాధనే సభ ప్రధాన లక్ష్యమని తెలిపారు.సభలో బహుజన ఉద్యోగులు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, వివిధ సామాజిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బహుజన హక్కులపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.జూలై 19న నంద్యాలలో మార్మోగనున్న బహుజన ఉద్యోగుల న్యాయభేరి విజయవంతం చేయడంలో భాగంగా కళ్యాణదుర్గం ప్రాంత ఉద్యోగులను తరలిరావాలని పిలుపునిస్తూ పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించిన రాష్ట్ర కో కన్వీనర్ బాలా రామ మోహన్, ఈ సందర్భంగా రవి ప్రసాద్, బాలా ప్రసాద్,మల్లికార్జున,కైరేవు చిత్తయ్య ,యర్రంపల్లి చిత్తయ్య,పి.సురేష్ కుమార్,యువ నాయకులు పవన్ తదితరులు ఛలో నంద్యాల జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ తెలుగుదిన/మాసపత్రిక
* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
RTI EXPRESS



## పత్రికా స్వేచ్ఛను హరిస్తే సహించేది లేదు !
## కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబుకు జర్నలిస్టుల ఫిర్యాదు

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ (ఏ.పి. డబ్ల్యు.జె.ఎఫ్) డిమాండ్**



కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు జులై 15కళ్యాణదుర్గం.ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ, వాస్తవాలను నిర్భయంగా ప్రచురిస్తున్న జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని కళ్యాణదుర్గం వర్కింగ్ జర్నలిస్టులు హెచ్చరించారు. నియోజకవర్గంలో జర్నలిస్టులకు తక్షణమే రక్షణ కల్పించాలని కోరుతూ బుధవారం కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు కి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏ.పి.డబ్ల్యూ.జె.ఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక విలేకరులు ఫిర్యాదు చేశారు. అసలేం జరిగిందంటే ..నియోజకవర్గంలో కొందరు అధికార పార్టీ నాయకులు సాగిస్తున్న అవినీతి, అక్రమాలను నిలదీస్తూ .. ప్రజలకు వాస్తవాలు తెలిసే విధంగా 'సాక్షి' దినపత్రిక విలేకరి వార్తలు ప్రచురించారు. ఈ కథనాలతో జీర్ణించుకోలేకపోయిన సదరు నాయకులు, పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా సదరు విలేకరిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, వ్యక్తిగత దుర్భాషలాడారు. నిజాలు రాసినందుకు బెదిరింపులకు గురిచేయడాన్ని జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

### డీఎస్పీకి ఫిర్యాదు :

ఈ ఘటనపై ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సాక్షి విలేకరిపై అసభ్యకరంగా దూషించిన, బెదిరింపులకు పాల్పడిన అధికార పార్టీ నాయకులపై తక్షణమే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ రవిబాబును కోరారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాను భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్యానికే ముప్పు అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. విలేకరులు స్వేచ్ఛగా వార్తలు సేకరించి, ప్రచురించే వాతావరణం కల్పించాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులతో పాటు కళ్యాణదుర్గం డివిజన్‌కు చెందిన వర్కింగ్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కంబదూరు మండలం రాళ్ల అనంతపురం గ్రామంలో
## కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఎస్.ఆర్.సి కన్స్ట్రక్షన్స్

సంబంధించిన టిప్పర్లను అక్రమంగా తరలిస్తున్న ఇసుకను

పార్టీలకతీతంగా అడ్డుకున్న రాళ్ల అనంతపురం గ్రామస్తులు



కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు జులై 15కంబదూరు మండలం రాళ్ల అనంతపురం గ్రామంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే గత రెండు సంవత్సరాలుగా ఒక మిక్సింగ్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుని మరియు



ఇసుకను ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తా ఉంటే రాళ్ల అనంతపురం గ్రామస్తులు పార్టీలకు అతీతంగా అడ్డుకోవడం జరిగినది. గతంలో రాళ్ల అనంతపురం ఎస్సీ మహిళా సర్పంచ్ ఎమ్మార్వో కి మరియు ఎస్సై కి మరియు కలెక్టర్ కి. ఎన్నిసార్లు ఆమె అర్జీలు రూపంలో మా ఊరు ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు మా ఊరు గ్రామస్తుల రైతుల బోర్లు అడుగంటి పోతున్నాయి అని అధికార యంత్రంగానికి మొరపెట్టుకున్న ఎమ్మార్వో స్పందించలేదు మరియు ఎస్ఐ స్పందించలేదు.కలెక్టర్ స్పందించలేదు . భూగర్భ గనుల శాఖకు గతంలో ఒకటిన్నర సంవత్సరం క్రితం మహిళా సర్పంచ్ ఒక అర్జీ పెడితే ఎంక్వయిరీ కొచ్చి ఒక ట్రాక్టర్ ఇసుక గాని మిక్సింగ్ ప్లాంట్ తో లేదు అని రిపోర్ట్ ఇచ్చి వెళ్లారు. ఇప్పుడు అన్న చూసారా భూగర్భ గనుల శాఖ అధికారులు లారా. పైగా ఎమ్మార్వో చూసి చూడకునట్లుగా ఉన్నాడు . అతనికి ఎంత బుట్ట చెబుతున్నారో అర్థం కావడం లేదు. పైగా ఎస్ఐ ఆ గ్రామానికి వెళ్లి ఆ ఆ గ్రామస్తులను బెదిరించడం జరుగుతున్నది. కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అక్రమ ఇసుకను అక్రమ రవాణాను ఆపకపోతే కంబదూర్ వైఎస్ఆర్సిపి పార్టీ తరపున పెద్ద ఎత్తున కలెక్టర్ ఆఫీస్ ముందర ఆందోళన కార్యక్రమం చేపడతామని కంబదూర్ వైఎస్ఆర్సిపి పార్టీ తీవ్రంగా హెచ్చరించడం జరుగుతున్నది.

## కాకరపాడు గ్రామంలో తహసీల్దార్, ఎంపీడీఓ పర్యటన

**ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు స్థలాల పరిశీలన -- ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శన**




కొయ్యూరు ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కాకరపాడు గ్రామాన్ని తహసీల్దార్ కె. ప్రసాదరావు, ఎంపీడీఓ జి.డి.వి. ప్రసాద్ మంగళవారం సందర్శించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీవో) ఆదేశాల మేరకు ఈ పర్యటన నిర్వహించారు. పర్యటనలో భాగంగా కాకరపాడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎదురుగా ఉన్న గృహాలు, దుకాణాలను అధికారులు పరిశీలించారు. ఆయా నిర్మాణాలు ఎవరి ఆధీనంలో ఉన్నాయనే వివరాలను సంబంధిత అధికారుల ద్వారా సేకరించి నమోదు చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన తహసీల్దార్, ఎంపీడీఓ కళాశాల సిబ్బందితో సమావేశమయ్యారు. విద్యా బోధన, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, కళాశాలలో ఉన్న మౌలిక వసతులు, పరిష్కారం అవసరమైన సమస్యలపై ఆరా తీశారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన వివరాలను సేకరించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నౌంద్రు శ్రీను, జంగం గిరి, పుట్టపల్లి మధు, పితాని రాంబాబు తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పచ్చదనమే పరిరక్షణే భవిష్యత్ తరాలకు మన బాధ్యత
## ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి -- ఎమ్మెల్యే బోడే ప్రసాద్




కృష్ణా జిల్లా పెనమలూరు మండలం జులై 15 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్) కానూరులో బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా,ఈ కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులకు పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ హృదయపూర్వక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ, పర్యావరణ



పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు,ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా ఒక మొక్కను నాటి,దానిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ ఏడాది వాతావరణంలో వస్తున్న అసాధారణ మార్పులను మనమందరం చూస్తున్నామని, తీవ్రమైన ఎండలు,మారుతున్న ఋతు పరిస్థితులు ప్రకృతికి మనం చేసిన నష్టానికి సంకేతాలని పేర్కొన్నారు,చలికాలం, వేసవికాలం,వర్షాకాలం సహజ సమతుల్యతతో కొనసాగాలంటే అడవుల విస్తీర్ణం,పచ్చదనం పెరగడం ఎంతో అవసరమని అన్నారు.ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించగలమని,ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,క్రెడై సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఆర్.పి.ఎస్ కుందుర్పి మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం తాలూకా

కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు జులై 15ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు, ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు షానుగంటి సాలెంరాజు మాదిగ సూచనల మేరకు, అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మాదిగ ఆధ్వర్యంలో కుందుర్పి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### నూతన మండల కమిటీ వివరాలు:

మండల అధ్యక్షులు: నిజవల్లి యల్లప్ప మాదిగమండల ఉపాధ్యక్షులు: మందలపల్లి అనిల్ కుమార్

మండల ప్రధాన కార్యదర్శి: వెంకటంపల్లి గంగాధర్మండల వర్కింగ్ ప్రెసిడెంట్: కదరంపల్లి ఓబన్నమండల ప్రచార కార్యదర్శి: బాబుమండల కోశాధికారి: నరసింహకార్యవర్గ సభ్యుడు: రఘుసహాయ కార్యదర్శి: మందలపల్లి హరీష్ఈ సందర్భంగా జిల్లా, తాలూకా నాయకులు మాట్లాడుతూ బ్రహ్మయ్య ఆశయాలను మాదిగ పల్లెలకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. కుందుర్పి మండలంలో మాదిగలపై ఉన్న ప్రధాన సమస్యలను ప్రస్తావిస్తూ నాయకులు ఇలా అన్నారు:భూ సమస్యలు, కుల దాడులు, విద్యా సౌకర్యాల కొరత, వైద్య సదుపాయాలు లేకపోవడం, ఇళ్ల సమస్య, తాగునీరు, రోడ్లు, స్మశాన వాటికలు లేకపోవడం వంటి కనీస సదుపాయాల లేమి ఇప్పటికీ మాదిగ కాలనీల్లో కొనసాగుతున్నాయి. ఈ అన్ని అన్యాయాలపై ఇకనుంచి ఎం.ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తామని స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని తెలిపారు. జాతి అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని కోరారు.మండల అధ్యక్షులు యల్లప్ప మాట్లాడుతూ "మాదిగలకే కాదు, మానవులకు ఏమి అన్యాయం జరిగినా ఇకనుంచి ఎం.ఆర్.పి.ఎస్ ముందు ఉంటుంది. కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరూ దీన్ని బరువుగా కాకుండా బాధ్యతగా తీసుకోవాలి. ఆకలి, అవమానం, అవహేళన తట్టుకోలేని వారు ఉద్యమాలు







చేయలేరు. ప్రతి ఒక్కరిని లీడర్లుగా తయారు చేస్తాను" అని అన్నారు.

### కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మాదిగ, జిల్లా అధ్యక్షులు ఆలూరు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి గోవింద, తాలూకా అధ్యక్షులు కృష్ణాపురం బాబు, తాలూకా కన్వీనర్ నిజవల్లి హరీష్, తాలూకా ఇంచార్జ్ ముప్పలకుంట దావీదు, తాలూకా ప్రధాన కార్యదర్శి చాపరి జగదీష్, జిల్లా కార్యదర్శి ముప్పుల కుంట నల్లప్ప, కళ్యాణదుర్గం మండల అధ ్యక్షులు బొట్టు వానపల్లి తిప్పేస్వామి, సెట్టూరు మండల అధ్యక్షులు స్వామి, కుందుర్పి మండల అధ్యక్షులు చెలిమప్ప, తాలూకా సీనియర్ నాయకులు జాకీ, నిజవల్లి గ్రామ అధ్యక్షులు సంజయ్, గ్రామ ఉపాధ్యక్షులు బన్నీ, గ్రామ నాయకులు మనోజ్ కుమార్, నాని తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులను రాజకీయాల కోసం వాడుకోవడం మానుకోవాలి -- జనసేన నాయకుల ఆగ్రహం




నెల్లిమర్ల నియోజకవర్గం జూలై 15 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆదేశాల మేరకు ఈరోజు జనసేన పార్టీ కార్యాలయంలో భోగాపురం, పూసపాటిరేగ మండలాల జనసేన మత్స్యకార నాయకులు బడే గురుమూర్తి (జీకె), దాసు, బర్రి తాతారావు, బొద్దు ఎల్లాజీ, అభి, మూగి శ్రీను, సురేష్, అమ్మోరు, భోగాపురం మండల కోఆర్డినేటర్ పల్లంట్ల జగదీష్, పడాల శ్రీను,పూసపాటిరేగ మండల కోఆర్డినేటర్ జమ్మ రాజు తదితరులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇటీవల మత్స్యకార కుటుంబాలకు ప్రకటించిన పరిహారంపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.అధికారంలోకి వస్తే రూ.50 లక్షల పరిహారం ఇస్తానని చెప్పడం కంటే, ప్రస్తుతం బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ముఖ్యమని అన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి సంఘటనల్లో బాధితులకు న్యాయం చేయడంలో విఫలమైన వైఎస్ జగన్, ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం హామీలు ఇవ్వడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని విమర్శించారు.అదేవిధంగా,2023 నవంబర్‌లో బోటు ప్రమాదంలో బాధితులైన మత్స్యకార కుటుంబాలకు అప్పట్లో ఎలాంటి అధికార హోదా లేకపోయినా జనసేన అధినేత, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తన సొంత నిధుల నుంచి ఒక్కో బాధిత కుటుంబానికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న విషయాన్ని గుర్తు చేశారు.నిన్న మాజీ ముఖ్యమంత్రి చేపట్టిన పరామర్శ కార్యక్రమం నిజమైన మత్స్యకారుల పట్ల ప్రేమతో కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసమే నిర్వహించబడిందని, ముఖ్యంగా మాజీ మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు కుటుంబాన్ని రాజకీయంగా రక్షించేందుకే ఆ కార్యక్రమం పరిమితమైందని జనసేన నాయకులు ఆరోపించారు.మత్స్యకార కుటుంబాలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూడడం దురదృష్టకరమని, వారి బాధలను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడం తగదని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మత్స్యకార సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మత్స్యకారుల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, వారి సంక్షేమం కోసం అసెంబ్లీలో గళం విప్పారని పేర్కొన్నారు.బంగ్లాదేశ్ జలాల్లో చిక్కుకున్న మత్స్యకారులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడంలో ఆమె కీలకంగా కృషి చేశారని, ఇటీవల జరిగిన బోటు ప్రమాదంలో ఆరుగురు మత్స్యకారులు గల్లంతైన వెంటనే బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం ద్వారా తక్షణ పరిహారం అందేలా, గాలింపు చర్యలు వేగవంతం అయ్యేలా అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ కీలక పాత్ర పోషించారని తెలిపారు.మత్స్యకారుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, అలాగే ఎల్లప్పుడూ మత్స్యకారులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే లోకం నాగ మాధవికు జనసేన నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు.

## కార్గో ఎయిర్ పోర్ట్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలంటూ పలాసలో రైతు, ప్రజా సంఘాల డిమాండ్



శ్రీకాకుళం జిల్లా ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ జూలై 15:పలాస ప్రాంతంలో ప్రతిపాదించిన కార్గో ఎయిర్ పోర్ట్ నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలంటూ ప్రజాసంఘాలు పలాస ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ రైతు, ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.చలో ఆర్డీఓ ఆఫీస్ కార్యక్రమాన్ని పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్బంధాలతో అణచివేయాలని చూడటాన్ని వారు తీవ్రంగా ఖండించారు.గ్రామాల నుండి



ప్రజలు, రైతులు రాకుండా పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నప్పటికీ, నిర్బంధాలను ఎదుర్కొని భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారని నాయకులు తెలిపారు. ఆర్డీఓ కార్యాలయంలోకి వెళ్లేందుకు అనుమతించకపోవడంతో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. మూడుసార్లు ఎంపీగా, ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉండి కూడా జిల్లా సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు.గత 20 ఏళ్లుగా ఆఫ్-షోర్ రిజర్వాయర్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, కేవలం 19 కిలోమీటర్ల కాలువ తవ్వకం కూడా పూర్తి చేయలేకపోయారని మండిపడ్డారు.వంశధార నైవేద్యం ఛానల్‌కు రూ. 100 కోట్లు, పెద్దవంక లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ. 200 కోట్లు నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.శ్రీకాకుళం జిల్లాలో ప్రధాన పంటలైన జీడి, కొబ్బరి రైతులకు కనీస మద్దతు ధర కల్పించలేదని, గత రెండేళ్లుగా జీడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నా పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రకృతి సంపదను, ప్రజల ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకే ఈ కార్గో ఎయిర్ పోర్ట్ ప్రతిపాదన తెచ్చారని, నాలుగు పంటలు పండే భూములను, సముద్ర తీర ప్రాంత పర్యావరణాన్ని నాశనం చేస్తే చూస్తూ ఊరుకోమని నాయకులు హెచ్చరించారు. రైతుల భూములను బలవంతంగా లాక్కుంటే భవిష్యత్తులో ప్రజా ఉద్యమం మరింత ఉధృతం అవుతుందని స్పష్టం చేశారు.

## చింతపల్లి అమరావతి కాలేజీ లో ఇంటర్మీడియట్ విద్యార్థిని అనుమానాస్పద మృతి



అల్లూరి జిల్లా చింతపల్లి ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ జూలై 15:- చింతపల్లి అమరావతి కాలేజీలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థిని కాకరి మేరీ వయసు 16



సంవత్సరాలు. మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలోఅనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం విషాదకర సంఘటనగా మారింది.మృతురాలు జీకే వీధి మండలం జెర్రిల పంచాయతీ పరిధిలోని నీట్టామామిడిపాలెం గ్రామానికి చెందిన కాకరి మేరీ .గా గుర్తించారు.ఈ ఘటనపై ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జీవన్ కృష్ణ. స్పందిస్తూ, విద్యార్థిని మృతికి గల కారణాలపై పోలీసులు, ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మృతికి బాధ్యులైన వారిని గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుని శిక్షించాలని వారు కోరారు.

## పగిడిరాయిలో జియో మైసూర్ కంపెనీ ఆర్.ఓ స్వచ్ఛ తాగునీటి ప్లాంట్ ప్రారంభం



తుగ్గలి, జూలై 15. ( ఆర్.టి.ఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే గొప్ప లక్ష్యంతో జియో మైసూర్ కంపెనీ పగిడిరాయి గ్రామంలో ఆధునిక ఆర్.ఓ స్వచ్ఛ తాగునీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేసి బుధవారం



ప్రారంభించింది. ప్రజల ఆరోగ్యమే తమ ప్రథమ ప్రాధాన్యత అని జియో మైసూర్ కంపెనీ ప్రాజెక్ట్ డైరెక్టర్ క్రిష్ణన్ తెలిపారు. ఆధునిక ఆర్.ఓ టెక్నాలజీతో శుద్ధి చేసిన నీటిని గ్రామస్తులకు ఉచితంగా అందించడం ద్వారా నీటి సంబంధిత వ్యాధులను నివారించడం తమ సంకల్పమన్నారు. సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా విద్య, వైద్యం, తాగునీరు రంగాలకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు.ప్రాజెక్ట్ హెడ్ గణేష్ మాట్లాడుతూ, ఈ ఆర్.ఓ ప్లాంట్ ద్వారా 24 గంటలు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంటుందని, గ్రామంలోని ప్రతి ఇంటికీ మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ బాలాజీ, పి.ఆర్.ఓ రాజేష్, ఈశ్వర్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కంపెనీ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తులు జియో మైసూర్ కంపెనీ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని కోరారు.

## రాంకొండ లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం - రైతులకు బీమా, తెగుళ్లపై అవగాహన



తుగ్గలి, జూలై 15. ( ఆర్.టి.ఐ ఎక్స్ప్రెస్ న్యూస్) మండల పరిధిలోని రాశీకొండ గ్రామంలో రైతులకు ప్రభుత్వ పథకాలు, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని ఏవో సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఏడీఏ మోహన్ విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం పంటలపై పురుగులు, తెగుళ్ల ప్రభావం ఎక్కువగా ఉందని, లక్షణాలు కనిపించిన వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించి సరైన మందులు వాడాలని సూచించారు. విత్తనం నుండి పంట కోత వరకు ప్రతి దశలోనూ నిపుణుల సలహాలు తీసుకోవాలన్నారు. పంటల బీమా పథకం గురించి వివరిస్తూ, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే బీమా ద్వారా పరిహారం పొందవచ్చని తెలిపారు. గడువులోపు ప్రీమియం చెల్లించి రైతులందరూ బీమా చేసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, రుణాలు, డ్రిప్, స్ప్రింక్లర్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ మసాలా శీను, ప్రసాద్,రైతు సంఘ నాయకులు, వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారులు ఇచ్చిన సూచనలను తెలుసుకున్నారు.

## 2024--25 పంటల బీమా నిధులు వెంటనే విడుదల చేయాలి: సిపిఎం



తుగ్గలి, జూలై 12. ( ఆర్.టి.ఐ ఎక్స్ప్రెస్ న్యూస్)2024--25 సంవత్సరానికి సంబంధించిన పంటల బీమా నిధులను తక్షణమే విడుదల చేయాలని సిపిఎం మండల కన్వీనర్ శ్రీరాములు డిమాండ్ చేశారు. తుగ్గలి ఏవో కార్యాలయంలో ఏఈఓ లక్ష్మీనారాయణకు కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన అనంతరం మాట్లాడారు.పంటలు దెబ్బతిని ఏడాది అవుతున్నా బీమా సొమ్ము జమ కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమన్నారు. వరుస నష్టాలతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు ఖర్చులు పెరిగి, గిట్టుబాటు ధర లేక, బీమా కూడా అందక రైతు అన్ని వైపులా నష్టపోతున్నాడన్నారు.బీమా దరఖాస్తుల కోసం సిఎస్సీల వద్ద రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, ఇస్తా సారంగా మండలంలో డబ్బులు వసూలు చేస్తున్నారంటూ శ్రీరాములు మండిపడ్డారు. తక్షణమే వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.సచివాలయాల్లో కూడా దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. బకాయిలు వెంటనే విడుదల చేయకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలి... కలెక్టర్ రాజాబాబు



ఒంగోలు జూలై 15 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ఒంగోలులోని మంగమూరు రోడ్డు కూడలిలో ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి.రాజబాబు ఆదేశించారు.బుధవారం ఆయన తరచూ ప్రమాదాలు జరుగుతున్న మంగమూరు రోడ్డు కూడలిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేసే విధంగా సాధ్యసాధ్యాలను పరిశీలించాలని జాయింట్ కమిటీ అధికారులకు సూచించారు. తరచూ ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని దానిని నివారించే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అవసరమైతే ట్రాఫిక్కును దారిని మరలించాలని ఆయన సూచించారు.ఎస్పీ హర్షవర్ధన్ మాట్లాడుతూ తరచూ ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నందున ట్రాఫిక్ నియంత్రణను పాటించాలని ఆయన సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డిటిసి సుశీల, రోడ్లు భవనాల శాఖ ఈఈ గోపి నాయక్, నగరపాలక సంస్థ కమిషనర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




## నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు మండలం కొత్తట పంచాయతీ పార్టీ ప్రెసిడెంట్ గారు మాజీ సర్పంచ్ గారు స్థానిక కార్యకర్తలు జగన్ భీమవరం శ్రీ జగన్ రాక 15వ తారీకు స్వాగతం పలికారు





ఆర్టిఏ ఎక్స్ప్రెస్ మొగల్తూరు జూలై 15 నరసాపురం కార్యకర్తలు ఆక్వా రైతులకు మద్దతుగా జిల్లా ఇన్చార్జి ప్రసాద్ రాజు రేవు రాంబాబు భీమవరం నియోజవర్గంలో ఆక్వా రైతులు జిల్లాలో ఆక్వా రైతుల కోసం నియోజవర్గంలో కోటమి ప్రభుత్వం పెట్టినటువంటి పథకాలు అమలు లేని కారణంగా ఇల్లు విషయాలు ఆరు పథకాలు నియోజకవర్గంలో అమ్మ లవర్ లేని కారణంగా దానికి ఇన్చార్జి ప్రసాద్ రాజు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి లిప్తపూర్వకంగా ప్రసాద్ రావు గారు ఆర్ టి ఎక్స్ప్రెస్ న్యూస్ ద్వారా వీర మహిళలు కార్యకర్తలు తెలియపరిచారు

## కనీస వేతనాల చట్ట సవరణ కోసం జూలై 30న 'చలో కలెక్టరేట్' మహాధర్నా

కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలి: సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్



అల్లూరి జిల్లా చింతపల్లి, ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ జూలై 15: కనీస వేతనాల చట్టాన్ని సవరించి కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులకు న్యాయమైన వేతనాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న నిర్వహించనున్న 'చలో కలెక్టరేట్' మహాధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ అల్లూరి జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు.బుధవారం ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ పరిశోధన స్థానంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, టైమ్స్కేల్ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించాల్సిన కనీస వేతనాలను ప్రభుత్వాలు అమలు చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీస వేతనాల చట్టాన్ని సకాలంలో సవరించి ఉంటే ప్రస్తుతం ప్రతి కార్మికుడికి కనీసం రూ.26 వేల వేతనం లభించేదని పేర్కొన్నారు. మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో కాకపోయినా వేతనాల పెంపు కోసం చర్యలు తీసుకున్నారని, అయితే రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల చట్ట సవరణ చేయడంలోనూ, వేతనాల పెంపులోనూ ఆసక్తి చూపడం లేదని విమర్శించారు.లక్షలాది మంది కార్మికులు తమ శ్రమతో ప్రభుత్వ రంగ సంస్థలను నడిపిస్తున్నప్పటికీ వారికి తగిన వేతనం అందకపోవడం బాధాకరమన్నారు. ప్రతి కార్మికుడికి రూ.26 వేల కనీస వేతనం అమలు చేసే వరకు ఉద్యమాన్ని వివిధ రూపాల్లో కొనసాగిస్తామని హెచ్చరించారు.అందువల్ల ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, టైమ్స్కేల్ కార్మికులందరూ ఈ నెల 30న నిర్వహించే 'చలో కలెక్టరేట్' మహాధర్నాలో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టైమ్స్కేల్ కార్మికులు రాజులమ్మ, కాంట్రాక్ట్ కార్మికులు రాజేశ్వరి, రామచంద్రరావు, గుంట అర్జున్ తో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# లీజు రద్దు... దందా యథేచ్ఛ..!

పెంటపాడు నల్లరాయి క్వారీలో రహస్యంగా కంకర పిక్క రవాణా.

చెరువు ఎండబెట్టి 50 ఎకరాల సాగుభూములను బీడుగా మార్చిన తవ్వకాలు.

జాతీయ రహదారి పనుల పేరుతో అక్రమ విక్రయాలా..?

గిరిజనుల ఉపాధికి గండి...అధికారుల మౌనంపై అనుమానాలు.







అల్లూరి జిల్లా చింతపల్లి, ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ జూలై 15: మండలంలోని పెంటపాడు నల్లరాయి క్వారీ లీజులు అధికారికంగా రద్దయినా, అక్కడ తవ్వకాలు, కంకర పిక్క రవాణా యథేచ్ఛగా కొనసాగుతోందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. 516(ఈ) జాతీయ రహదారి నిర్మాణానికి అనుమతించిన క్వారీ నుంచి నల్లరాయి కంకరను రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలించడంతో పాటు, ప్రైవేటు వ్యక్తులకు కూడా విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లీజు రద్దయిన తర్వాత కూడా భారీ యంత్రాలతో తవ్వకాలు, డంపర్లు, లారీల రాకపోకలు కొనసాగుతుండడం అధికార యంత్రాంగం వైఖరిపై అనుమానాలకు తావిస్తోంది. క్వారీ తవ్వకాల కారణంగా సహజ జల ప్రవాహ మార్గాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, దిగువ భాగంలో ఉన్న కాల్వలు కనుమరుగై పంటచెరువు పూర్తిగా ఎండిపోయిందని రైతులు వాపోతున్నారు. ఈ చెరువుపై ఆధారపడిన సుమారు 50 ఎకరాల ఆయకట్టు ప్రస్తుతం నీటి చుక్క కూడా లేక బీడుభూమిగా మారుతోంది. గతంలో వరి, కూరగాయలు, ఇతర పంటలతో కళకళలాడిన భూములు ఇప్పుడు పశువుల మేతభూములుగా మారిపోయాయని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వర్షాభావంతో వ్యవసాయం సంక్షోభంలో ఉండగా, క్వారీ తవ్వకాల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు, బావులు ఎండిపోతున్నాయని రైతులు చెబుతున్నారు. భూగర్భ జలాలను కాపాడాల్సిన బాధ్యత గల శాఖలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల గిరిజన రైతుల జీవనాధారమే ప్రమాదంలో పడిందని విమర్శిస్తున్నారు.

### జాతీయ రహదారి పనుల పేరుతో అక్రమ దందా..?

జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన రాయిని మాత్రమే వినియోగించాల్సి ఉండగా, క్వారీ నుంచి వెలికితీస్తున్న కంకర పిక్కను గుట్టుచప్పుడు కాకుండా ప్రైవేటు వ్యక్తులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి వేళల్లో లారీలు, డంపర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు రవాణా జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు ఎందుకు మౌనం పాటిస్తున్నాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ జరుగుతున్న ఈ వ్యవహారంపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు నిలదీస్తున్నారు.

### గిరిజనులకు ఉపాధి నష్టం.

క్వారీ తవ్వకాలతో సాగుభూములు ఎండిపోవడంతో వ్యవసాయ పనులు లేక గిరిజన రైతులు, వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోతున్నారు. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు క్వారీ తవ్వకాల ప్రభావంతో గ్రామాల్లో జీవనోపాధి సంక్షోభం నెలకొన్నదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పీసా చట్టం ఎక్కడ..? గ్రామసభల పాత్ర ఏమైంది..?

షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పీసా చట్టం ప్రకారం గ్రామసభ అనుమతి, పీసా కమిటీ నిర్ణయాలు కీలకమైనప్పటికీ, ఈ క్వారీ వ్యవహారంలో గ్రామసభ నిర్వహించారా లేదా అన్నదానిపై స్పష్టత లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గిరిజనుల హక్కులను కాపాడాల్సిన పీసా కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు మౌనం పాటించడం వెనుక ఆంతర్యమేంటని వారు నిలదీస్తున్నారు.

### అటవీశాఖ, గనులశాఖ, రెవెన్యూ శాఖల అనుమతులు.

ప్రస్తుతం అమల్లో ఉన్నాయా లేదా అన్న విషయంపైనా స్పష్టత లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. పర్యావరణ నిబంధనలను విస్మరించి కొండలను కోస్తూ తవ్వకాలు సాగుతున్నా అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలిలీజు రద్దయిన క్వారీలో జరుగుతున్న తవ్వకాలు, కంకర పిక్క రవాణా, ప్రైవేటు విక్రయాలపై జిల్లా యంత్రాంగం, గనులశాఖ, విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. చెరువును పునరుద్ధరించి, భూగర్భ జలాలను పరిరక్షించే చర్యలు చేపట్టడంతో పాటు, నష్టపోయిన గిరిజన రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# ప్రకాశం జిల్లా డి.ఆర్.సి. సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు అధికారులు.










ఒంగోలు జూలై 15ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్జిల్లా సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం మరింత సమన్వయంతో చురుకుగా వ్యవహరించాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రివర్యులు, ప్రకాశం, మార్కాపురం జిల్లాల ఇన్చార్జి మంత్రి .ఆనం రామ నారాయణరెడ్డి చెప్పారు. బుధవారం ఆయన అధ్యక్షతన ఉమ్మడి ప్రకాశం జిల్లా డి.ఆర్.సి. సమావేశం ప్రకాశం భవనంలో జరిగింది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ప్రకాశం, మార్కాపురం జిల్లాల కలెక్టర్లు పి.రాజాబాబు, విజయ సునీత, ఉమ్మడి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ప్రకాశం, మార్కాపురం జిల్లాల జాయింట్ కలెక్టర్లు కల్పనా కుమారి,పులి శ్రీనివాసులు, కందుకూరు సబ్ కలెక్టర్ డి. హిమ వంశీ, ఇరు జిల్లాల ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు. అటవీ, తాగునీటి సరఫరా, పంచాయతీరాజ్, వ్యవసాయ - అనుబంధ శాఖలు, రోడ్డు భవనాలు, నీటిపారుదల రంగాలపై ఈ సమావేశంలో ప్రధాన చర్చ జరిగింది. ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలు, ప్రస్తావించిన అంశాలను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఇరు జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో చెప్పారు.మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం జిల్లాకు పూర్తిస్థాయిలో అధికారులను కేటాయించనందున ప్రస్తుతం ఇరు జిల్లాలకు కలిపి డీ.ఆర్.సీ. సమావేశం పెట్టామన్నారు. తదుపరి సమావేశం ఆయా జిల్లాలలోనే వేరువేరుగా ఉంటుందన్నారు. ఎల్ నినో ప్రభావం ఉంటుందని వాతావరణ శాస్త్రవేత్తలు చెప్పినందున తాగు, సాగునీటికి ఇబ్బంది లేకుండా అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆయన చెప్పారు. చేపలు పట్టుకునేందుకు చెరువులో నీళ్లు ఇష్టారాజ్యంగా వదిలేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శులను బాధ్యులను చేస్తామన్నారు. హార్టికల్చర్ హబ్ గా మార్కాపురం జిల్లాను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నదని, రైతులకు అవసరమైన పరికరాలను, స్ప్రింక్లింగ్ లను ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. వెలుగొండ ఫలాలను ప్రజలు సత్వరం పొందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆయా విషయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. వాణిజ్య పంటల వైపు రైతులను మళ్లించాలని అధికారులకు చెప్పారు. రిజర్వ్ ఫారెస్ట్ అధికారులు కేంద్రం పరిధిలో ఉన్నాము.రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేనట్లు వ్యవహరిస్తే కుదరదని మంత్రి హెచ్చరించారు. అటవీ భూముల పరస్పర మార్పిడి, స్థానిక గిరిజనులకు ఉద్యోగ కల్పనలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఊరుకోబోనని హెచ్చరించారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు, డ్రైనేజీలు, ఇతర నిర్మాణాల విషయంలో నిబంధనలు ఉల్లంఘించకుండా చూడాలని అధికారులకు చెప్పారు.మంత్రి రవికుమార్ మాట్లాడుతూ చెరువులోని చేపలను పట్టుకునేందుకు నీటిని వదిలేస్తున్నారని, ఇది సరికాదని అన్నారు. ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితుల్లో ఇలాంటి చర్యల వలన ఆయా చెరువుల్లో నీరు వృధా కావడంతో పాటు సమీప గ్రామాల్లోని భూగర్భ నీటిమట్టం కూడా పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మంచినీటి పైప్ లైన్ల కోసం రోడ్లను తవ్వుతున్నారని, అనంతరం వాటిని సక్రమంగా పూడ్చకుండా వదిలేయడం వలన ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. పైపులైన్లు వేసే కాంట్రాక్టర్లే తిరిగి రోడ్లకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాల్సి ఉంటుందన్నారు. సంబంధిత కాంట్రాక్టు లోనే ఈ విషయాలను స్పష్టంగా పొందుపరుస్తున్నందున అధికారులు వాటిని అమలయ్యేలా పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. 2014-19 కాలంలో పంచాయతీరాజ్ శాఖలో చేపట్టిన పనులకు బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత అధికారులు కలెక్టర్ తో చర్చించి బిల్లులను ప్రభుత్వానికి పంపించాలని ఆయన చెప్పారు. జాతీయ రహదారుల్లో ప్రమాదాలను నివారించేందుకు పెట్రోలింగ్ వాహనాలను సమర్థంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. మేదరమెట్ల మంచినీటి పథకానికి సంబంధించిన నిర్వాసితులకు బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయించినందున అవసరమైన చర్యలను చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. జాతీయ రహదారుల్లో నీళ్లు నిలిచిపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు. మంత్రి స్వామి మాట్లాడుతూ అటవీ అధికారులు చురుకుగా స్పందిస్తే వారి పరిధిలో లేని భూములు రెవెన్యూ శాఖ పరిధిలోకి వస్తాయని, వీటిని పరిశ్రమల ఏర్పాటుకు వినియోగించుకోవచ్చని చెప్పారు. ఈ పరిస్థితి తన నియోజకవర్గంలో కూడా ఉందన్నారు. తూర్పు నాయుడుపాలెం సమీపంలోని బాపూజీ కాలనీ వద్ద కూడా జాతీయ రహదారిని దాటేందుకు ప్రజలు సుమారు మూడు కిలోమీటర్లు వెళ్లి తిరిగి రావాల్సి వస్తున్నట్లు చెప్పారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎంపీ మాట్లాడుతూ సింగరాయకొండలోని జాతీయ రహదారిపై ఉన్న ఎమర్జెన్సీ లాండింగ్ ఫెసిలిటీ వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. దీనితోపాటు జిల్లా యంత్రాంగం ఇచ్చే నివేదికలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ అటవీ భూముల విషయంలో రెవెన్యూ, అటవీ శాఖల మధ్య యాజమాన్య హక్కులపై స్పష్టత కావాల్సి ఉందన్నారు. కొత్తపట్నం మండలం పల్లెపాలెం అటవీ భూములకు సంబంధించి ఆర్.ఎస్.ఆర్. లో అటవీ భూములుగా ఉందని, అయినా తమవి కావని ఆ శాఖ అధికారులు అంటున్నారని చెప్పారు. ఈ దృష్ట్యా వాటిని రెవెన్యూ భూములుగా బదలాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మేదరమెట్లలోని మంచినీటి పథకం నుంచి అద్దంకి, సంతనూతలపాడు, ఒంగోలు నియోజకవర్గాలకు మంచినీటి సరఫరా జరుగుతున్నందున పైపుల మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని, అవకాశం ఉంటే డిఎంఎఫ్ నిధులను వినియోగించాలని చెప్పారు.గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ రంగనాయక స్వామి ఆలయం వద్ద 60 సెంట్లు రిజర్వ్ అటవీ భూమి అవసరం ఉన్నదని, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని రిజర్వ్ ఫారెస్ట్ అధికారులకు సూచించారు. ఆ భూమిని కేటాయిస్తే ప్రత్యామ్నాయ భూమి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రిజర్వ్ ఫారెస్ట్ లో వెదురు బొంగుల ఆధారంగా జీవనోపాధి పొందుతున్న స్థానిక గిరిజనులకు ఔట్సోర్స్ విధానం ద్వారా ఉపాధి కల్పించేలా దృష్టి సారించాలన్నారు. బేస్తవారిపేట నుంచి కంభం వరకు జాతీయ రహదారి పైన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం, పొదిలిలో త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తినప్పుడు ట్యాంకర్ల ద్వారా మంచినీళ్లు సరఫరా చేసిన వారికి రెండేళ్లుగా బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. పొదిలి నగర పంచాయతీగా మారక మునుపు చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు కూడా పెండింగ్లో ఉన్నాయన్నారు. వీటి చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. జాతీయ రహదారులపై గ్రామాల్లో లైట్లు లేవని, ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల చిరకాల కోరిక అయిన వెలుగొండ ప్రాజెక్టు ఫలాలు పొందేందుకు సమయం ఆసన్నమైంది అన్నారు. ఈ దిశగా సహకరించిన అధికారులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు కాలువ మార్గం మీదగా గ్రీన్ ఫీల్డ్ రహదారి వెళ్తూ ఉందని చెప్పారు. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు డీ.పీ.ఆర్.ను పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో చేయాలన్నారు. లేనిపక్షంలో 100 కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చుపెట్టి మరోసారి నిర్మాణం చేపట్టాల్సిన పరిస్థితి తలెత్తుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎండ్లూరు చెరువులో ఉన్న చేపలను పట్టుకోవటం కోసం అంటూ నీటిమట్టం తగ్గినప్పటికీ సాగర్ జలాలతో నింపడంలో అధికారులు వేచి చూసే ధోరణితో వ్యవహరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ రహదారులపై నీళ్లు నిలుస్తున్నాయని, రోడ్ల వెంట డ్రైనేజీలు నిర్మించకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తిందని అన్నారు. దీని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మార్కాపురం - సంతనూతలపాడు- కొండపి మీదగా రామయ్యపట్నం పోర్టుకు కొత్త రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో వీఆర్వోలు,పంచాయతీ కార్యదర్శులు, ఏఈఈల కొరత ఉందన్నారు. ప్రకాశం జిల్లాలో విలీనమై ఆరు నెలలు గడిచినందిన ఈ సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలని అధికారులను కోరారు ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో సిసి రోడ్ల నిర్మాణం, మంచినీటి బోర్లకు మరమ్మతుల అవసరం ఉందన్నారు. ఎయిమ్స్ కు బస్సు సౌకర్యం కల్పించాలని, మార్కాపురం జిల్లాలో పాలిటెక్నిక్ కాలేజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వెలుగొండ నుంచి టీ-5 కాలువ నిర్మాణంపై దృష్టి పెట్టాలని కోరారు. చిన్న స్పెల్లింగ్ దోషాల వలన వెలుగొండ ప్రాజెక్టు పరిహారం పొందటంలో 1150 మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బిల్లులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ పర్యాటక శాఖ తరఫున హోటల్స్ నిర్మించేందుకు మార్కాపురంలో రెండు ఎకరాల స్థలం కేటాయించాలని కోరారు. తన సొంత గ్రామమైన బింగినపల్లిలో కూడా చేపలను పట్టుకునేందుకు చెరువులోని నీటిని వదిలేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర సాంస్కృతిక మిషన్ చైర్మన్ శ్రీమతి పొడపాటి తేజస్వి మాట్లాడుతూ ఒంగోలులో డాన్స్, మ్యూజిక్ అకాడమీ నిర్మించేందుకు ఫీజిబిలిటీ రిపోర్టును త్వరగా ప్రభుత్వానికి పంపించాలని కోరారు.ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. గత ఏడాదితో పోల్చితే ప్రస్తుత సంవత్సరం తొలి ఆరు నెలల్లో మహిళలపై నేరాలు 23 శాతం తగ్గాయి అన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేయకుండా కట్టడి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మాదక ద్రవ్యాల రవాణాను అడ్డుకునేందుకు, వాటి వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు విస్తృతం చేశామన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 220 కుంభాకార దర్పణాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మిషన్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాల కార్పొరేషన్ చైర్మన్ పి. విజయకుమార్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సునీత, దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ తెలుగుదిన/మాసపత్రిక
* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
RTI EXPRESS ఎక్స్ ప్రెస్



# పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడి చదివిస్తున్న ప్రజలకు విజ్ఞప్తి






గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి జులై 15 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ) ఎంతో కష్టపడి అప్పులు చేసి మనకన్నా గొప్పవారుగా ఉండాలని పిల్లలను చదివించుకుంటున్నాం మరి అటువంటి అప్పుడు స్కూల్లో జాయిన్ చేసేటప్పుడు మనం ఐడి ప్రూఫ్ ఆధార్ కార్డు ఇస్తున్నాం స్కూలు యాజమాన్యం వారు ఆధార్ కార్డు తీసుకుని ఆన్లైన్లో మన పిల్లలు ఏ క్లాస్ చదువుతున్నారు ఆన్లైన్లోకి పిల్లల పేర్లు చేర్చారా లేదా అని చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఖచ్చితంగా ఉంది ద్వారకా తిరుమల పరిసర ప్రాంత స్కూళ్లలో పిల్లల చదువులు ఆన్లైన్ చేయడం లేదు ఒకటి నుంచి నాలుగో తరగతి ఒకే స్కూల్లో చదివిన విద్యార్థినికి టిసి అడగగా మా స్కూల్లో ఒకటి రెండు తరగతుల మాత్రమే చదివింది రెండో తరగతి టిసి మాత్రమే ఇస్తాము అని స్కూలు యాజమాన్యం చెప్పడం జరిగింది . అదేమిటి మీ స్కూల్లో నాలుగో తరగతి వరకు మా పాప చదివింది అని తల్లిదండ్రులను ప్రశ్నించగా మాకు తెలియదు మా రికార్డుల్లో రెండో తరగతి వరకే ఉంది అని స్కూలు యజమాని ప్రిన్సిపల్ చెప్పడం జరిగింది కాబట్టి ప్రజలారా గమనించండి స్కూల్లో జాయిన్ చేసేటప్పుడు పిల్లలను ఆన్లైన్ చేశారా లేదా ఒకసారి చూసుకోవటం మంచిది . దీనిపై ద్వారకా తిరుమల మండల అధికారి వారికి తెలియపరచడం జరిగింది ఒకటి రెండు చదివిన విద్యార్థికి రెండు మూడు నాలుగు తరగతులు చదివిన విద్యార్థికి ఆన్లైన్ చేయలేదు . ఏమైనా అడగక మాకు తెలియదు మీకు తీసి రెండవ తరగతి వరకే ఇస్తాము అని వాళ్ల స్కూలు చుట్టూ తిప్పుకుంటున్నారు డబ్బులు ఇస్తే తీసి ఇస్తాము లేదంటే లేదు అని ఖచ్చితంగా స్కూల్ యాజమాన్యం చెప్పటం గమనార్హం మీరు ఎవరికి చెప్పుకుంటారో ఏమి చేసుకుంటారో చేసుకోండి అని చెప్పటం విడ్డూరం దీనిపై తల్లిదండ్రుల ఆవేదన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి గుణదల పవన్ కళ్యాణ్ నారా లోకేష్ ఏలూరు జిల్లా అధికారులు త్వరలో మండల అధికారులు స్పందించి వెంటనే న్యాయం చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి విజన్‌కు అనుగుణంగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



కుప్పం,/ జులై 15 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): కుప్పం నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో, ఆధునిక సౌకర్యాలతో పూర్తి చేయాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మట్ అధికారులను ఆదేశించారు. బుధవారం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ముందుగా ఇటీవల ప్రారంభమై ప్రజలకు అందుబాటులోకి వచ్చిన కుప్పం ఫుడ్ ప్లాజాను సందర్శించిన వికాస్ మర్మట్ అక్కడి నిర్వహణ, పరిశుభ్రత, ప్రజలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఫుడ్ ప్లాజాకు వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహణ చేపట్టాలని, పరిసర ప్రాంతాల్లో సుందరీకరణ, పార్కింగ్, హరిత వాతావరణం, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. అనంతరం గుడుపల్లి రహదారి పక్కన నిర్మాణంలో ఉన్న అధికారుల అతిథి భవనాన్ని పరిశీలించి పనుల నాణ్యతపై ఆరా తీశారు. నిర్మాణ పనులు నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా సాగుతున్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వికాస్ మర్మట్ మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన సందర్భంగా అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా అధికారుల అతిథి భవన నిర్మాణంలో డిజైన్, సౌకర్యాలు, వినియోగం పరంగా కొన్ని మార్పులు చేయాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు. ముఖ్యమంత్రి సూచించిన మార్పులను పూర్తిస్థాయిలో అమలు చేసి భవనాన్ని ఆధునిక ప్రమాణాలతో నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడే విధంగా ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో పూర్తి చేయడమే లక్ష్యమని వికాస్ మర్మట్ పేర్కొన్నారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తే కుప్పంలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని ఆయన అన్నారు. ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొని జరుగుతున్న పనుల పురోగతిని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు వివరించారు.

# ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది: డాక్టర్ బి.ఆర్. సురేష్ బాబు




కుప్పం,/ జులై 15 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని పీకేఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్. సురేష్ బాబు అన్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 40 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.15.51 లక్షల విలువైన చెక్కులను బుధవారం కుప్పంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. సురేష్ బాబు, కడ సలహా కమిటీ సభ్యుడు రాజ్ కుమార్, కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, ప్రభుత్వ ఆసుపత్రి ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి త్రిలోక్, తిరుపతి గంగమ్మ ఆలయ చైర్మన్ బీఎంకే రవిచంద్రబాబు, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి నబి, క్లస్టర్ ఇన్‌చార్జీలు కన్నన్, రోహిత్, సోమశేఖర్ కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. సురేష్ బాబు మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య చికిత్సల సమయంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం చేయూతనందిస్తోందన్నారు. అవసర సమయంలో ప్రభుత్వం తమకు అండగా ఉందనే నమ్మకాన్ని ప్రతి కుటుంబంలో కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రతి పేద కుటుంబానికి అవసరమైన సమయంలో చేయూతనందిస్తూ వారి జీవితాల్లో భరోసా నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సాయం అనేక కుటుంబాలకు ప్రాణాధారంగా మారుతోందని, అర్హులైన ప్రతి లబ్ధిదారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ డీసీసీ జనరల్ సెక్రటరీ (ఆర్గనైజేషన్)గా వి.కేశవరాజు నియామకం



కుప్పం,/ జులై 15 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): శాంతిపురం మండలం వెదురుగుట్టపల్లి గ్రామానికి చెందిన వి. కేశవరాజును జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ)లో జనరల్ సెక్రటరీ (ఆర్గనైజేషన్)గా నియమించారు. ఈ సందర్భంగా వి.కేశవరాజు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వల్లి, డీసీసీ అధ్యక్షుడు రమేష్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికీ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని కేశవరాజు పేర్కొన్నారు. అలాగే పార్టీ శ్రేణులందరి సహకారంతో కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# అనారోగ్యంతో అంగన్‌వాడీ టీచర్ మృతి.

### బీమా, గ్రాట్యుటీ సదుపాయాలు. ఉద్యోగ భద్రత. కల్పించాలని సీఐటీయూ డిమాండ్



చింతపల్లి, ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ జూలై 15: చింతపల్లి మండలం లోతుగడ్డ పంచాయతీ దోమలగొంది గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ వానికేడి పార్వతమ్మ (40బి) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటికి చేరుకున్న ఆమె, జూలై 14, 2026 రాత్రి సుమారు 7 గంటలకు కన్నుమూశారు. ఇటీవల మినీ అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న పార్వతమ్మకు మెయిన్ అంగన్‌వాడీ టీచర్‌గా పదోన్నతి లభించింది. పదోన్నతి పొందిన కొద్దికాలానికే ఆమె మృతి చెందడం అంగన్‌వాడీ సిబ్బందిని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. మృతదేహానికి సీఐటీయూ, అంగన్‌వాడీ నాయకులు ప్రాజెక్ట్ లీడర్ పి పెంటమ్మ. సెక్టర్ లీడర్లు. నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు పి. పెంటమ్మ మాట్లాడుతూ, మృతి చెందిన అంగన్వాడీ టీచర్ పార్వతమ్మకు. ముగ్గురు పిల్లలు భర్త ఉన్నారు అని అన్నారు అంగన్వాడి టీచర్ మృతి చెందడంపై ఎటువంటి ఉపాధి లేక దిక్కులేని పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు అంగన్‌వాడీ టీచర్లకు బీమా, గ్రాట్యుటీతో పాటు ఇతర సంక్షేమ సదుపాయాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సేవలో ఉండగానే మరణించిన అంగన్‌వాడీ సిబ్బంది కుటుంబాలకు తగిన ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, సెక్టర్ లీడర్లు చెల్లయమ్మ. రాణి.. వెంకటలక్ష్మి. తేజ. ప్రశాంతి. రాజేశ్వరి. పుష్ప. సుభద్ర. నాగరత్నం. సత్యవతి. శాంతి. స్థానికులు పాల్గొన్నారు.

# చింతపల్లి వారపు సంతలో పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమం

### మాదకద్రవ్యాల నిర్మూలన, రహదారి భద్రత, మహిళల రక్షణపై ప్రజలకు సూచనలు



అల్లూరి జిల్లా చింతపల్లి ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్, జూలై 15: చింతపల్లి వారపు సంతలో చింతపల్లి సీఐ బి. సింహాచలం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి. వీరబాబు పాల్గొని మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తులు, కుటుంబాలు, సమాజంపై కలిగే దుష్పరిణామాలను వివరించారు. ప్రజలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా మాదకద్రవ్యాల విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అలాగే రహదారి భద్రతపై



మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, మహిళలపై వేధింపులు, అన్యాయం లేదా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. ప్రజల సహకారంతో నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. వారపు సంతకు వచ్చిన వ్యాపారులు, గిరిజనులు, యువత, మహిళలు ఈ అవగాహన కార్యక్రమంలో ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగేశ్వరరావుతో పాటు చింతపల్లి పోలీసు సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

# కార్యకర్తలే టీడీపీకి అతిపెద్ద బలం కూటమిపై బురద చల్లడమే లక్ష్యంగా జగన్ పర్యటన వంద జన్మలెత్తిన జగన్ అధికారంలోకి రావడం అసాధ్యం

### కొండపిలో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాల ఆవిష్కరణలో మంత్రి గొట్టిపాటి



కొండపి:జూలై 15 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ కొండపి నియోజకవర్గంలో బుధవారం రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డా. డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఆనం రామనారాయణ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు, దివంగత నేత దామచర్ల ఆంజనేయులు విగ్రహాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన అందిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. కూటమికి అఖండ విజయం దక్కడానికి ప్రధాన కారణం పార్టీ కార్యకర్తలేనని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా అంకితభావం కలిగిన కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉందన్నారు. అక్రమ కేసులు



బనాయించి చంద్రబాబు నాయుడిని జైలుకు పంపించిన సమయంలో కూడా కార్యకర్తలు ఏమాత్రం వెనుకడుగు వేయకుండా పార్టీ కోసం అండగా నిలిచారని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై బురద చల్లడమే లక్ష్యంగా వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. జరగనివి జరిగినట్లుగా చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఇప్పటికే వాస్తవాలను గుర్తించారని, అందువల్ల జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని మంత్రి అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజల విశ్వాసాన్ని చూరగొని కూటమి విజయపథంలో ముందుకు సాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# తుగ్గలి రాముల దేవాలయం ఆవరణలో తెదేపా బూత్ కన్వీనర్ల సమావేశం



తుగ్గలి జులై 15.( ఆర్.టి.ఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రజా సమస్యలపై చర్చించేందుకు తుగ్గలి రాముల దేవాలయం ఆవరణలో బుధవారం తెదేపా బూత్ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో బూత్ కన్వీనర్లు గ్రామాల్లో తాగునీరు, సిసి రోడ్లు, హౌసింగ్, ఇతర ప్రజల సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను సేకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ,



ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర్చాలని, ప్రజల్లోకి తీసుకెళ్లాలని బూత్ కన్వీనర్లకు సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలన్నింటినీ పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను వెంటనే పైస్థాయికి చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, మసాలా శీను, ఎద్దులదొడ్డి శ్రీనివాస్ గౌడ్, విజయ్ భాస్కర్, ప్రతాప్ యాదవ్, శీను, సంఘాల కృష్ణ, మోహన్, మై రాముడు, అక్బర్ బాషా, కోటేష్ గౌడ్, మళ్లీ తెదేపా నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# మీ భద్రత--మీ భవిష్యత్ మీ చేతుల్లోనే- కేజీబీవీ విద్యార్థినులకు కొయ్యూరు సీఐ అవగాహన



కొయ్యూరు ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థినులకు భద్రత, సైబర్ నేరాల నివారణ, బాల్య వివాహాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో చదువుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని సీఐ సూచించారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా వెంటనే కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సోషల్ మీడియాలో అపరిచితులను నమ్మవద్దని, వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డు పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండి అవసరమైతే 1930 హెల్ప్‌లైన్‌ను వినియోగించాలని సూచించారు. బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని, ప్రతి బాలిక చదువుతో స్వయం సమృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# గిడ్డి ఈశ్వరిపై అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

### రాజకీయ దురుద్దేశంతోనే అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపణ-టీడీపీ మహిళా విభాగం



కొయ్యూరు ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్.తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరిపై అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని టీడీపీ మహిళా విభాగ నేతలు డిమాండ్ చేశారు. రాజకీయ దురుద్దేశంతో కొందరు నేతలు తెర వెనుక నుంచి కాకూరి లోవదేవి, కాకూరి సుధారాణిల ద్వారా అసత్య ప్రచారం చేయిస్తున్నారని వారు ఆరోపించారు. కాకూరి లోవదేవి గతంలో 2012లో అప్పటి ప్రభుత్వం నిర్వహించిన విచారణ అనంతరం విధుల నుంచి తొలగించబడిన విషయం వాస్తవమని, ఆ ఘటనకు గిడ్డి ఈశ్వరికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. 2024లో ఆమె మళ్లీ పోస్టింగ్ ఆర్డర్ ఎలా పొందారనే అంశంపై అప్పట్లోనే ఫిర్యాదులు వచ్చిన విషయం కూడా గుర్తు చేశారు. విచారణ అనంతరం ప్రభుత్వం ఆ ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. కాకూరి సుధారాణి విషయంలోనూ ప్రభుత్వ నిబంధనల మేరకే చర్యలు తీసుకున్నారని, అందులో గిడ్డి ఈశ్వరి ప్రమేయం లేదని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్దేశిత పనిదినాల లక్ష్యాన్ని చేరుకోకపోతే ప్రభుత్వం నిబంధనల ప్రకారమే రెన్యూవల్ నిలిపివేస్తుందని, ఇది పూర్తిగా పరిపాలనా ప్రక్రియలో భాగమని వివరించారు. ఈ వాస్తవాలను పక్కనబెట్టి కొందరు రాజకీయ నాయకులు వ్యక్తిగత కక్షతో గిడ్డి ఈశ్వరిపై అసత్య ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి నిరాధార ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# నూతన గ్రంథాలయానికి శంకుస్థాపన....

### 17న దమ్మపేటకు మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి



అశ్వరావుపేట ఆర్సి / జులై 15 ( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట పట్టణ కేంద్రంలో ఈ నెల 17వ తేదీ శుక్రవారం నాడు నూతన గ్రంథాలయ శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి మరియు రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి విచ్చేస్తున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొంటున్నారు. కావున దమ్మపేట మండలంలోని 31 గ్రామపంచాయతీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలు, 31 పంచాయతీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మండల సర్పంచులు, ఉప సర్పంచులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని దమ్మపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కక్కిరాల రమేష్ కోరారు.

# వర్షాకాలంలో వైద్య సేవలు మెరుగుపరచాలి - మంత్రికి ఎమ్మెల్యే జారే వినతి....



అశ్వరావుపేట ఆర్సి / జులై 15 ( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనరసింహను హైదరాబాద్‌లోని వారి చాంబర్‌లో అశ్వారావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ



సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాసనసభ్యులు కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావు, కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జారే ఆదినారాయణ తన నియోజకవర్గానికి సంబంధించిన పలు వైద్య ఆరోగ్య సమస్యలను వినతిపత్రం రూపంలో మంత్రికి అందజేసి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. అవసరమైన మందులు, వైద్య సిబ్బంది, పరీక్షా కిట్లు అందుబాటులో ఉంచాలని, ఇందుకోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది, మందులు, వైద్య పరికరాలు మరియు ఇతర మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ RTI EXPRESS
* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
తెలుగుదిన/మాసపత్రిక



## ఫీజు బకాయి - బీజేపీ లడాయి - సత్తుపల్లిలో భారీ నిరసన




సత్తుపల్లి ఆర్సి / జులై 15 ( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు సూచన మేరకు ఖమ్మం జిల్లా పార్టీ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు సత్తుపల్లి పట్టణంలో "ఫీజు బకాయి - బీజేపీ లడాయి" పేరుతో భారీ నిరసన కార్యక్రమం




నిర్వహించారు. సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడు బాణావత్ విజయ్ అధ్యక్షతన, రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వర రావు నేతృత్వంలో వందలాది మంది విద్యార్థులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి వాకధాని పుల్లారావు మాట్లాడుతూ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. కేంద్రం తన వంతు ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తున్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకుండా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మానసిక క్షోభకు గురి చేస్తోందని విమర్శించారు. వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల వీరంరాజు, సుదర్శన్ మిశ్రా, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జొన్నలగడ్డ నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా శివకృష్ణ యాదవ్, కార్యదర్శి జోనబోయిన కార్తీక్ యాదవ్, డాక్టర్ పెద్దిరాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్ పేపర్ మిల్ యాజమాన్యం స్పందించకపోతే ఆందోళన తీవ్రతరం: గోలెం వెంకటేశం

57వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు -- కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్.




కాగజ్‌నగర్ డివిజన్, జూలై 15, ఆర్టిఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్:సిర్పూర్ పేపర్ మిల్లు కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం 57వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సిర్పూర్ పేపర్ మిల్లు ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని పేపర్ మిల్లు ఎంప్లాయీస్ ప్రొటెక్షన్ యూనియన్ (రిజిస్ట్రేషన్ నెం. జు-2381) కార్యనిర్వాహక అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోలెం వెంకటేశం సందర్శించి దీక్ష చేస్తున్న కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని కార్మికులు శాంతియుతంగా 57 రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నప్పటికీ, యాజమాన్యం ఇప్పటివరకు స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. యాజమాన్యం తన మొండి వైఖరిని వీడి కార్మికుల న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించాలని కోరారు. యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలతో పాటు ఆందోళన, నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల హక్కుల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని, వారి న్యాయమైన హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈరోజు రిలే నిరాహార దీక్షలో పి. శ్రీనివాస్, జానకిరామ్, నీలి రాజన్న పాల్గొన్నారు. వారికి జేఏసీ నాయకులు కల్లూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు తన్నీరు పోషం, చిలుముల వెంకటేశ్వర్లు, బి. శంకర్, ఎం. లక్ష్మణ్, తిరుపతితో పాటు పలువురు కార్మికులు సంఘీభావం తెలియజేసి దీక్షలో పాల్గొన్నారు.

## చెదిరిన చేతి పంపులకు మరమ్మతులు.. గ్రామస్తులకు తాగునీటి ఊరట.

సర్పంచ్ తొర్రెం చిరంజీవి చొరవతో బోర్‌వెల్ మరమ్మతులు పూర్తి.



బెజ్జూర్, జూలై 15 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం కుకుడా గ్రామపంచాయతీ పరిధిలో చెడిపోయిన చేతి పంపులకు సర్పంచ్ తొర్రెం చిరంజీవి చొరవతో మరమ్మతులు చేపట్టి గ్రామస్తులకు తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం కల్పించారు. గ్రామంలోని పలుచోట్ల ఉన్న చేతి పంపులు పనిచేయక పోవడంతో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామ రెండో వార్డు సభ్యులు బెడికల తేజశ్రీ--రాజలింగు గుర్తించి సర్పంచ్ తొర్రెం చిరంజీవి దృష్టికి తీసుకెళ్లారు. విషయాన్ని వెంటనే స్పందించిన సర్పంచ్, బోర్‌వెల్ మరమ్మతుల సిబ్బందిని పిలిపించి చెడిపోయిన చేతి పంపులను అత్యవసరంగా మరమ్మతు చేయించారు. దీంతో గ్రామస్తులకు మళ్లీ తాగునీటి సరఫరా అందుబాటులోకి రావడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను ఆలస్యం చేయకుండా పరిష్కరించిన సర్పంచ్ తొర్రెం చిరంజీవిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో జాడి పోషయ్య, దుర్గం వినోద్, పైడి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరాయ విద్యుత్ కోసం 60 కి.మీ ఇన్సులేటెడ్ కవర్డ్ కండక్టర్లు - ఎస్ఈ మహేందర్



అశ్వరావుపేట ఆర్సి/ జులై 15 ( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ ఎస్ఈ మహేందర్ తెలిపారు. దమ్మపేట ఫీడర్ పరిధిలోని గుర్రాలచెరువు ప్రాంతంలో కవర్డ్ కండక్టర్ పనుల ప్రారంభోత్సవంలో భాగంగా ఆయన పర్యటించారు. వినియోగ సామర్థ్యం పెంపునకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా 73 సబ్ స్టేషన్లు ఉన్నాయని, ఈ ఏడాదిన్నర కాలంలో మరో 23 సబ్ స్టేషన్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికే 4 సబ్ స్టేషన్ల



నిర్మాణం పూర్తయిందని, 10 సబ్ స్టేషన్లలో పనులు వివిధ దశల్లో ఉన్నాయని, 9 సబ్ స్టేషన్లు టెండర్ ప్రక్రియలో ఉన్నాయని వివరించారు. 56 ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంపు పనులు జరుగుతున్నాయని తెలిపారు. గడిచిన 2 సంవత్సరాల్లో 14 వేల వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో, పామాయిల్, జామాయిల్, సుబాబుల్ సాగు చేసే వ్యవసాయ క్షేత్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా మొదటి దశలో 33 కేవీ సబ్ స్టేషన్ల పరిధిలోని 39 ఫీడర్లలో 60 కిలోమీటర్ల మేర ఇన్సులేటెడ్ కవర్డ్ కండక్టర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇందులో 2 ఫీడర్ల పరిధిలో పనులు పూర్తయ్యాయని అన్నారు. విద్యుత్ సిబ్బంది కొరతను అధిగమించి అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయడానికి 6 సభ్యులతో కూడిన 9 ఈఆర్టీ బృందాలను ఏర్పాటు చేశామని ఎస్ఈ మహేందర్ వెల్లడించారు. ఆయన వెంట డిఈ నందయ్య, ఏడీఈ వెంకటరత్నం, ఏఈ వెంకటేశ్వరావు ఉన్నారు.

## యాదగిరిగుట్ట దేవాలయం బోర్డు మెంబర్ అయిన బీసీ యాదవ మహిళను, అకారణంగా దూషించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

బీసీల ఎదుగుదలను చూసి ఓర్వలేని అగ్రవర్ణాలు శివ చరణ్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలి



వనపర్తి జిల్లా ప్రతినిధి ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ 15 జూలై బుధవారం బోర్డు మెంబర్ అయిన దీ.జ యాదవ మహిళ ను అకారణంగా దూషించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ



చరణ్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి. ఇలాంటి వారికి మంచి బుద్ధి ప్రసాదించాలని, రాజ్యాంగశీ సూత్రాలు తెలియని మూర్ఖులకు మంచిగా మారుటకు ఒక్క అవకాశం ఇచ్చిమంచి బుద్ధి కలగజేయాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక, కుల. కుల సంఘ ప్రజాసంఘాల నాయకు, ఈరోజు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కు వినతిపత్రం సమర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక ప్రజా సంఘాలు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు డా" సతీష్ యాదవ్, కుల,ప్రజా,సంఘాల నేతలు గంధం నాగరాజు, యాదవ సంఘం జిల్లా నాయకులు సుబ్బయ్య యాదవ్, అవుల శ్రీను, 22వ వార్డ్ కౌన్సిలర్ భర్త మెకానిక్ శ్రీను, టిడిపి జిల్లా నాయకులు కొత్తగొల్ల శంకర్, ఎం,ఆర్,పి,ఎస్ నాయకులు పానుగంటి నాగన్న తదితరులు మాట్లాడుతూ జనాభాలో 80 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీలకు చిన్న పదవులు వచ్చినా కూడా కొందరు అగ్రవర్ణ నేతలు ఆకలింపు చేసుకోలేక మదమెక్కిన ఆంబోతు వలె విర్రవీగుతూ మహిళ అని కూడా చూడకుండా యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు మెంబర్ అయిన పేద మహిళను అకారణంగా దూషిస్తూ తమ నీచ బుద్ధిని బయట పెట్టుకుంటున్నారు, ఈ అకారణ దూషనుడైన,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు,శివ చరణ్ రెడ్డి దీనికి కారకుడు వెంటనే కాంగ్రెస్ పార్టీ, అతన్ని పదవి నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. ఒక తెలంగాణ యూ ట్యూబర్ పవన్ కళ్యాణ్ ను దూషించాడని ఎన్నో కేసులు పెట్టి పక్క రాష్ట్రానికి తీసుకెళ్లారని, మరి ఇక్కడ బోర్డు మెంబర్ మహిళ ని దూషించిన శివ చరణ్ రెడ్డికి తగిన శిక్ష వేయాలని ముక్తకంఠంతో కోరారు. ఇంకోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే తెలంగాణలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలంతా ఏకమై తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సురేష్ యాదవ్, మంగ దొడ్డి రాములు, శ్రీధర్ గౌడ్, కేశవ్ నాయక్, తిరుపతయ్య, నిరంజన్ గౌడ్, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు

## కాకర్లపల్లి ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి....

ప్రజా సంఘాల నాయకుల డిమాండ్...






సత్తుపల్లి ఆర్ సి / జులై 15 ( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): కాకర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తక్షణమే కంప్యూటర్ ఇన్ స్ట్రక్టర్, క్లాస్ రూమ్స్, లైబ్రరీ రూమ్, పర్మినెంట్ ఇంగ్లీష్ టీచర్ను నియమించాలని ప్రజాసంఘాల నాయకులు జాజిరి శ్రీనివాస్, జాజిరి జ్యోతి, కువారపు లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, విద్య స్థితిగతులపై బుధవారం కాకర్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా మండల కమిటీల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ కాకర్లపల్లి ఉన్నత పాఠశాల ప్రారంభమై నెలరోజులవుతున్న విద్యార్థులకు యూనిఫామ్ ఇవ్వలేదన్నారు. ఈ స్కూల్లో 11 కంప్యూటర్లు ఉన్న కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ లేక అవి నిరూపంగా ఉన్నాయన్నారు. పర్మినెంట్ ఇంగ్లీష్ టీచర్ను నియమించాలన్నారు. గతం కంటే ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య పెరగడం వలన ప్రస్తుతం ఉన్న క్లాసులు సరిపోక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడు క్లాసు రూమ్లు శాంక్షన్ చేయించాలని డిమాండ్ చేశారు. హైస్కూల్లో లైబ్రరీ విద్యార్థులకు విషయ పరిజ్ఞానం, జనరల్ నాలెడ్జి, సందేహాల నివృత్తి, వ్యక్తిగత పెరుగుదలకు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. కానీ కాకర్లపల్లి హైస్కూల్లో లైబ్రరీ కోసం ప్రత్యేక రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలకి ప్రతి నెల సానిటరీ ప్యాడ్స్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులు జనరల్ వాటర్ తాగడం వలన చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే స్కూల్లో మినీ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్ ఆవరణలో వర్షం వచ్చినప్పుడు నీరు నిల్వ ఉండటం వలన బురదమయంగా ఉంటుంది దానిలో విద్యార్థులు ఆడుకోవడానికి ఇబ్బందికరంగా ఉందన్నారు. ఆవరణలో మొరం పోయించి పిల్లలు ఆడుకునే విధంగా మైదానాన్ని శుభ్రపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘం బాధ్యులు బండి వేలాద్రి,దాట్ల రాంబాబు, కొప్పుల చిన్నస్వామి, ఆంగోతి చిట్టెమ్మ, శైలజ, సుధాకర్ తదితరులు.

## సీఎంను కలవకుండా 98 జీవో నిర్వాసితుల ముందస్తు అరెస్టు 'ఛలో కొత్తకోట'కు బయలుదేరిన వారిని అడ్డుకున్న పోలీసులు



చిన్నంబావి, జూలై 15 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్) ప్రతినిధి-:వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం కొత్తకోటకు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఛలో కొత్తకోట' కార్యక్రమానికి బయలుదేరుతున్న 98 జీవో శ్రీశైలం నిర్వాసితులను పోలీసులు బుధవారం తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేశారు. బెక్కెం, చెల్లపాడు, పెద్దమారూర్, కొప్పునూరు గ్రామాలకు చెందిన పలువురు నిర్వాసితులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా నిర్వాసితుల నాయకులు మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాలుగా ఉద్యోగాల కోసం పోరాడుతున్న తమకు న్యాయం చేయకుండా, ముఖ్యమంత్రిని కలిసే అవకాశాన్ని కూడా ప్రభుత్వం దూరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను అణచివేయలేరని స్పష్టం చేశారు. సీఎం, మంత్రి ఇచ్చిన ఉద్యోగ హామీలను వెంటనే అమలు చేసి నిర్వాసిత కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కలిసి వినతి పత్రం ఇచ్చిన హిమాయత్ నగర్ యువకులు

సర్వేనంబర్ 151 లో పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను పేదలకు కేటాయించాలి

290 మంది బాధిత కుటుంబాలకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుంది అన్నారు

ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ ఆధ్వర్యంలో



చేవెళ్ల నియోజకవర్గం జులై 15 ( ఆర్టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ )మొయినాబాద్ : మొయినాబాద్ మున్సిపాలిటి హిమాయత్ నగర్ పరిధిలోని సర్వేనంబర్ 151లో గల స్థలంలో 2007 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్వర్గీయ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాయాకత్వంలో అరుహులైన పేదలకు 60 గజాల ఇళ్ల స్థలాల పట్టాలు 290 మందికి మంజూరు చేశారు. అట్టి స్థలం పై కేసు ఉన్నదని అర్హులను భయభ్రాంతులకు గురిచేసి ఆ స్థలంలోఎలాంటి నిర్మాణాలు చేయనీయకుండా ఇప్పుడున్న అదే కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అట్టి స్థలాన్ని గుడిమల్కాపూర్ మార్కెట్ యార్డ్ కు కేటాయించడాని నిరసిస్తూ పేద ప్రజలకు కేటాయించిన 60 గజల ఇండ్ల స్థలాలను పేదల కేటాయించాలని డిమాండ్ చేస్తూ గత 20 రోజులుగా ధర్నా చేపట్టారు. ఇట్టి విషయంపై బాధితులు ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ, మరియు మొయినాబాద్ మండల అధ్యక్షులు కొండిగారి మహేందర్ మాదిగ, మండల ఉప అధ్యక్షులు దార్గుపల్లి రాజు మాదిగ, ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డ్ గ్రహీత గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగను ఆయన నివాసం కలిసి మాకు న్యాయం చేయాలనీ కోరుతూ వినతిపత్రం అందిచ్చారు. మా వినతిని ఆయన సానుకూలంగా స్పందించి ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. 290 మంది బాధిత కుటుంబలకు న్యాయం జరిగేవరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అండగా ఉంటా అన్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్ నగర్ పరిధిలోని డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కట్టమిది శ్రీను, మాజీ ఉపాధ్యక్షుడు శాబాద్ సందీప్ కుమార్, రెడ్డిపల్లి సుమన్, శాబాద్ ప్రవీణ్, కట్టమిది కృష్ణ, ఎండి ఫయుమ్, కట్టమిది సురేష్, దార్గుపల్లి రాజేందర్, కట్టమిది రాకేష్, శాబాద్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం మండలంలో ఎరువుల దుకాణాల తనిఖీలు... -- నాణ్యత పరీక్షల కోసం ఎరువుల నమూనాల సేకరణ....



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 15 ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ పినపాక నియోజకవర్గ ప్రతినిధి

అశ్వాపురం మండల వ్యవసాయ అధికారి మండల పరిధిలోని ఎరువుల విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ నిబంధనల ప్రకారం వివిధ రకాల ఎరువుల నమూనాలను సేకరించి నాణ్యత విశ్లేషణ నిమిత్తం ప్రభుత్వ ప్రయోగశాలకు పంపించారు. తనిఖీల సందర్భంగా ఎరువుల నిల్వలు, విక్రయ రికార్డులు, లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు మరియు ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించారు. ఎరువుల విక్రయదారులు అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, రైతులకు ఎరువుల విక్రయ సమయంలో తప్పనిసరిగా బిల్లు జారీ చేయాలని మండల వ్యవసాయ అధికారి ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధర కంటే అధిక ధరకు ఎరువులు విక్రయించరాదని, నాణ్యత ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్న ఎరువుల విక్రయం, నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్, 1985 మరియు సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని తెలిపారు

## దత్తాయపల్లి గ్రామ అభివృద్ధికి మరిన్ని అడుగులు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

ప్రతి పేద కుటుంబానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామానికి ఇప్పటికే రూ.7 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేసిన ఎమ్మెల్యే




వనపర్తి జిల్లా ప్రతినిధి ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ 15 జూలై బుధవారం వనపర్తి మండలం దత్తాయపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం వనపర్తి శాసనసభ్యులు,తూడి మేఘారెడ్డి శంకుస్థాపనలు భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం, గ్రామపంచాయతీ భవన నిర్మాణం, గోదాముల నిర్మాణం, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజలు నిర్వహించి శంకుస్థాపనలు చేశారు. అనంతరం గ్రామంలోని 8 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరై వారికి నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. సొంత ఇంటి కల నెరవేరిన ప్రతి కుటుంబంతో ఆప్యాయంగా మమేకమై వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, రేకుల ఇళ్లు, గుడిసెలు, అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తూ ఎండలు, వర్షాలు, గాలివానలు వచ్చిన ప్రతిసారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతికామని, పేర్కొన్నారు. చిన్న చిన్న పిల్లలను పెట్టుకొని వర్షపు నీరు కారే ఇళ్లలో, వేసవిలో భరించలేని వేడిలో, చలికాలంలో తీవ్ర ఇబ్బందులతో జీవనం గడిపిన పరిస్థితులను గుర్తు చేశారు. ఒక సురక్షితమైన గూడు కోసం ఎన్నో సంవత్సరాలు ఎదురుచూసామని కన్నీటి పర్యంతమైయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారి సొంత ఇంటి కలను నిజం చేస్తోందని అన్నారు. పేద కుటుంబాలు గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో, సురక్షితమైన వాతావరణంలో జీవించేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, దత్తాయపల్లి గ్రామ అభివృద్ధికి ఇప్పటికే దాదాపు రూ. 7 కోట్ల విలువైన అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, రహదారులు, భవనాలు, తాగునీరు, విద్యుత్, ఇతర ప్రజావసరాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్నామని చెప్పారు. గ్రామ ప్రజలు కోరిన ప్రతి అభివృద్ధి పనిని దశలవారీగా పూర్తి చేసి దత్తాయపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంత గృహాలను అందించడం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అర్హులకు కొత్త రేషన్ కార్డుల మంజూరు, సన్న బియ్యం పంపిణీ, మహిళల ఆర్థిక సాధికారత కోసం వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రైతులకు రైతు భరోసా, రైతు సంక్షేమ కార్యక్రమాలు, విద్యార్థులు, యువత, మహిళలు, వృద్ధులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రతి కుటుంబంలో ఆర్థిక భరోసా, సామాజిక భద్రత, అభివృద్ధి ఫలాలు చేరేలా పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను గ్రామానికి తీసుకువచ్చి ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య ఉప సర్పంచ్ కిషన్ నాయక్ మాజీ ఎంపీపీలు శంకర్ నాయక్, కిచ్చారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు, మధుసూదన్ రెడ్డి, మైనార్టీ, నాయకుడు రహీం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## " చిన్నమారు ఇరిగేషన్ లిఫ్ట్ ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్ల చోరీ...!



చిన్నంబావి, జూలై 15 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ )ప్రతినిధి –:వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామ సమీపంలో జరిగిన ట్రాన్స్‌ఫార్మర్ చోరీ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు చెందిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో గుర్తుతెలియని దుండగులు కాపర్ వైర్లను చోరీ చేయడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఆయిల్‌ను బయటకు వదిలేశారు. దీంతో సుమారు రూ.14 లక్షల నష్టం జరిగినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.ఈ ఘటనతో సుమారు 8 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సరఫరాపై ప్రభావం పడనుంది. సమాచారం అందుకున్న ఇరిగేషన్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే ప్రాంతంలో ఇది మూడోసారి చోరీ జరగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంఘటన స్థల పరిశీలనలో వర్క్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాషువా, ఇరిగేషన్ శాఖ అధికారి కవిత లైన్‌మెన్ ఈశ్వరయ్య, నరేష్, లిఫ్ట్ సిబ్బంది సాయి, రాము, తిరుపతి, లష్కర్లు వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్ రెడ్డి, బాలయ్య, ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాలు అందక ఓటర్ల ఆందోళన - దమ్మపేటలో సిఐటియు పరిశీలన




అశ్వరావుపేట ఆర్సి / జులై 15( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం గడువు దగ్గర పడుతుండటంతో క్షేత్ర స్థాయిలో ప్రజలు, ముఖ్యంగా పేదలు ఎన్యూమరేషన్ ఫారాలు నింపటంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు.బుధవారం దమ్మపేటలోని పలు కాలనీల్లో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన వారికి ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు అందలేదని తెలిపారు. సంబంధిత బిఎల్‌ఓలను సంప్రదించినా వారి వద్ద కూడా ఫారాలు లేవని, సూపర్వైజర్లను అడిగినా సమాధానం లేదని పేర్కొన్నారు. దీంతో ఓటర్లు తమ ఓటు హక్కు పోతుందేమోనని భయాందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.బిఎల్‌ఓలపై పని ఒత్తిడి ఎక్కువగా ఉందని, సేకరించిన ఫారాలను డిజిటలైజ్ చేయడానికి మారుమూల గ్రామాల్లో నెట్ సౌకర్యం లేకపోవడంతో మండల కేంద్రాల్లోని బంధువుల ఇళ్లకు వెళ్లి కంప్యూటర్లలో ఎక్కిస్తున్నారని చెప్పారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన విలువైన ప్రజాస్వామ్య హక్కు అని, ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలో అక్రమాల పేరుతో నిజమైన ఓటర్లను తొలగించరాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ముహరారి రఘు పాల్గొన్నారు.

## : జోన్-4 పోలీస్ డ్యూటీ మీట్‌లో రజత పతకం - సీఐ నాగరాజురెడ్డికి బి ఆర్ ఎస్ సన్మానం



అశ్వరావుపేట ఆర్సి / జులై 15 ( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):పోలీస్ శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన జోన్-4 పోలీస్ డ్యూటీ మీట్-2026 పోటీల్లో అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజురెడ్డి ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించారు. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించి సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు. జోన్ స్థాయిలో అశ్వారావుపేట పోలీస్ సర్కిల్‌కు గుర్తింపు తీసుకురావడంతో ఆయనపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.ఈ సందర్భంగా సీఐ నాగరాజురెడ్డి సాధించిన విజయాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట మండల బీఆర్ఎస్ నేతలు బుధవారం సీఐ కార్యాలయంలో ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ విధుల్లో నిబద్ధతతో పాటు నేరాల దర్యాప్తులో చూపిస్తున్న ప్రతిభను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, కాసాని నాగశేష పద్మ - చంద్రమోహన్, 14వ వార్డు కౌన్సిలర్ భూక్యా ఉదయ జ్యోతి - ప్రసాద్ రావు, బీఆర్ఎస్ నేతలు సంపూర్ణ, జుజ్జూరి శ్రీరామమూర్తి, మాజీ సర్పంచ్ సోమిని శివశంకర్ ప్రసాద్, మొటూరి మోహన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గుంజేపల్లిలో కుక్కల దాడితో వ్యక్తి మృతి.....



నార్పల, జూలై 15 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) నార్పల మండలం గుంజేపల్లి గ్రామంలో కుక్కల దాడిలో ఒక వ్యక్తి మృతి చెందాడు.స్థానికంగా జరిగిన విషాదకర ఘటనతో గ్రామస్థులు భయభ్రాంతులకు గురయ్యారు. గ్రామానికి చెందిన దళిత కుళ్లాయప్ప కుమారుడు పెదన్న(56) బుధవారం ఉదయం అయిదున్నర గంటలకు బహిర్భూమికి వెళ్లాడు. చీకట్లో పొదలో ఉన్న పెదన్నను కుక్కలు వింత ఏదో వింత జంతువుగా భావించి పెదన్న పై దాదాపు 20 కుక్కలు వరకు దాడి చేశాయని గ్రామస్థులు తెలిపారు. అకస్మాత్తుగా కుక్కల గుంపు అతనిపై దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన ఆయనను స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు.అయితే, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు అవి వాహితుడు ఆధ్యాత్మిక మనస్తత్వంతో ఏకాకిగా జీవిస్తున్నారు. మద్య, మాంసాలకు దూరంగా ఉంటూ శివ మాల ధరించేవాడన్నారు. ఈ ఘటనతో స్థానిక ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. వీధి కుక్కల బెడదపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని గతంలో చిన్న పిల్లలను గాయపరి చాయని వాటి నుండి ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు అన్నారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక విఆర్ఓ వెంకటేశ్వర రావు, ఆర్ఐ అఫ్జల్, గ్రామాన్ని సందర్శించి సంఘటనకు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. విషయం వెంటనే స్పందించి వైఎస్సార్ సిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రభుదాస్, ఉపాధ్యక్షులు జిమాను సూర్యనారాయణ,మండల కార్యదర్శి సాకే ఆంజనేయులు (అంజి),ఎంపిటిసి సభ్యులు కాటమయ్య, డీలర్ నారాయణ స్వామి గ్రామంలో పర్యటించి పెదన్న మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు...

# "ప్రశ్నించే హక్కుకు రక్షణ ఎక్కడ?.. ఆర్టీఐ కార్యకర్తలు, విలేఖరుల భద్రతకు డీజీపీకి వినతి"

**సమాచార హక్కు కోసం పోరాడుతున్న వారిపై దాడులు అరికట్టాలని డిమాండ్.. బెదిరింపులపై తక్షణ కేసులు, ప్రత్యేక రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి**




హైదరాబాద్ జులై 15 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల మండలంలోని తాటి నగర్ గ్రామానికి చెందిన ఆర్టిఐ యాక్టివిస్ట్ దుర్గం శరత్ చంద్ర సమాచార హక్కు చట్టం--2005 కింద ప్రజా సమస్యలపై సమాచారం కోరుతున్న ఆర్టిఐ దరఖాస్తుదారులు, సామాజిక కార్యకర్తలు, వార్తా విలేఖరుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)కి సమగ్ర వినతి పత్రం సమర్పించబడింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం పనిచేస్తున్న వారిపై మానసిక వేధింపులు, బెదిరింపులు, శారీరక దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల సామాన్య ప్రజలు కూడా తమ హక్కులను వినియోగించుకోవడానికి వెనుకాడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు.వినతిపత్రంలో భారత రాజ్యాంగంలోని భావప్రకటన స్వేచ్ఛకు సంబంధించిన నిబంధనలతో పాటు సమాచార హక్కు చట్టం--2005 స్ఫూర్తిని ప్రస్తావించారు. అలాగే భారతీయ న్యాయ సంహిత--2023లోని బెదిరింపులు, గాయపరచడం, అక్రమ ప్రవేశం, నేరపూరిత కుట్రలకు సంబంధించిన నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

పెరుగుతున్న దాడులు, బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వ వ్యవస్థను ప్రశ్నించే రాజ్యాంగబద్ధమైన అవకాశం కల్పిస్తుందని, అయితే ఇటీవల సమాచారం కోరుతున్న వారిని లక్ష్యంగా చేసుకుని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నిరోధక) చట్టం ప్రకారం దళిత కార్యకర్తలు, విలేఖరులపై కులం పేరుతో దూషణలు లేదా దాడులు జరిగితే కఠిన నిబంధనల కింద కేసులు నమోదు చేయాలని కోరారు.రాష్ట్రంలోని అన్ని జిల్లా ఎస్పీలు, పోలీసు కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసి ఆర్టీఐ కార్యకర్తలు, క్షేత్రస్థాయి విలేఖరులకు రక్షణ కల్పించే విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం కోరినందుకు ఎవరిపైనైనా దాడులు లేదా బెదిరింపులు జరిగినట్లయితే వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, చట్ట ప్రకారం వేగంగా విచారణ చేపట్టాలని కోరారు.అలాగే పోలీసు ప్రధాన కార్యాలయ పరిధిలో ఆర్టీఐ కార్యకర్తలు, హక్కుల పరిరక్షకుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని, ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ శాఖలు సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం తమ సమాచారాన్ని స్వచ్ఛందంగా ప్రజలకు అందుబాటులో ఉంచితే సమాచార దరఖాస్తులు తగ్గడంతో పాటు వివాదాలు, దాడుల అవకాశాలు కూడా గణనీయంగా తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు బలహీనపడితే అవినీతికి అవకాశం పెరుగుతుందని, అందువల్ల ఆర్టీఐ కార్యకర్తలు, విలేఖరుల భద్రతను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని వినతిపత్రంలో కోరారు. ఈ వినతిపై డీజీపీ కార్యాలయం సానుకూలంగా స్పందించి రాష్ట్రవ్యాప్తంగా స్పష్టమైన రక్షణ మార్గదర్శకాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాహితం కోసం పనిచేసే వారిని రక్షించడం ద్వారా మాత్రమే పారదర్శక పాలన, జవాబుదారీతనం మరియు ప్రజాస్వామ్య విలువలు మరింత బలోపేతం అవుతాయని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# ఆర్టీఐ కమిషన్‌లో 'సెటిల్మెంట్ల' దందా.. చట్టాన్ని ఖూనీ చేస్తున్న కమిషనర్లపై క్రిమినల్ కేసులు తప్పవా?

సెక్షన్ల ముసుగులో దరఖాస్తుదారులపై వేధింపులు.. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు అప్పిలేట్ అధికారులకు ఆర్టిఐ కమిషనర్ల కొమ్ముకాపు!

అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించే 'బిఎన్ఎస్' సెక్షన్లు.. గవర్నర్, ఏసీబీ ముంగిట బాధితులు!




హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర జులై 15 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి దుర్గం శరత్ చంద్ర హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం--2005 ప్రజాస్వామ్యంలో పారదర్శకతను పెంపొందించేందుకు అమలులోకి వచ్చిన కీలక చట్టం. అయితే తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ పనితీరుపై కొందరు దరఖాస్తుదారులు, ప్రజా సంఘాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. సమాచారం ఇవ్వాల్సిన ప్రజా సమాచార అధికారులు చట్టబద్ధ బాధ్యతలను నిర్వర్తించకపోయినా, వారిపై చర్యలు తీసుకోవాల్సిన సమాచార కమిషన్ తగిన విధంగా స్పందించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో సమాచార హక్కు చట్టం లక్ష్యం దెబ్బతింటోందని బాధితులు పేర్కొంటున్నారు.దరఖాస్తుదారుల వాదన ప్రకారం, సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 6(2) ప్రకారం సమాచారం కోరే వ్యక్తి దాని అవసరాన్ని లేదా కారణాన్ని వెల్లడించాల్సిన అవసరం లేదు. అయినప్పటికీ, కొన్ని సందర్భాల్లో దరఖాస్తుదారులను ప్రశ్నించడం, అదనపు వివరాలు కోరడం, సమాచారం ఆలస్యం చేయడం లేదా అసంపూర్ణంగా అందించడం జరుగుతోందని వారు చెబుతున్నారు. అలాగే సెక్షన్ 7 మరియు సెక్షన్ 9 నిబంధనలను అనవసరంగా ఉపయోగించి సమాచారం తిరస్కరిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 20(1) ప్రకారం సమాచారం ఇవ్వకుండా జాప్యం చేసిన లేదా నిరాకరించిన ప్రజా సమాచార అధికారిపై రోజుకు రూ.250 చొప్పున గరిష్టంగా రూ.25,000 వరకు జరిమానా విధించే అధికారం సమాచార కమిషన్‌కు ఉంది. అదేవిధంగా సెక్షన్ 20(2) ప్రకారం సంబంధిత అధికారిపై శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సిఫారసు చేసే అధికారం కూడా ఉంది. ఈ నిబంధనలు సమర్థంగా అమలు కావాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రభుత్వ అధికారి తన అధికారాన్ని దుర్వినియోగం చేసి చట్టాన్ని ఉల్లంఘించినట్లు ఆధారాలు ఉంటే, భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత నిబంధనల ప్రకారం విచారణ జరగవచ్చు. ఉదాహరణకు సెక్షన్ 198 (ప్రభుత్వ ఉద్యోగి చట్టవిరుద్ధంగా వ్యవహరించడం), సెక్షన్ 201 (తప్పుడు పత్రాలు రూపొందించడం లేదా తప్పుడు నమోదు), సెక్షన్ 351 (నేరపూరిత బెదిరింపులు) వంటి నిబంధనలు, ఆరోపణల స్వభావం మరియు అందుబాటులో ఉన్న ఆధారాలపై ఆధారపడి దర్యాప్తు సంస్థలు పరిశీలించే అవకాశం ఉంటుంది. అలాగే అవినీతి నిరోధక చట్టం--1988 కింద కూడా, లంచం లేదా అవినీతికి సంబంధించిన విశ్వసనీయ ఆధారాలు లభిస్తే విచారణ చేపట్టవచ్చు.అయితే, ఏ అధికారిపై అయినా క్రిమినల్ కేసు నమోదు చేయడం స్వయంచాలకంగా జరగదు. అందుబాటులో ఉన్న ఆధారాలు, చట్టపరమైన ప్రక్రియ, దర్యాప్తు సంస్థల పరిశీలన ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయి.అదేవిధంగా సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 17(1) ప్రకారం రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ లేదా సమాచార కమిషనర్ల దుష్ప్రవర్తన లేదా అసమర్థతకు సంబంధించిన అంశాలపై నిర్దిష్ట చట్టపరమైన విధానం ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. సంబంధిత ఆధారాలతో రాష్ట్ర గవర్నర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. అవసరమైతే ఉన్నత న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించవచ్చు.సమాచార హక్కు చట్టం ప్రజల హక్కులను పరిరక్షించే శక్తివంతమైన సాధనంగా కొనసాగాలంటే, దాని అమలులో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం, చట్టబద్ధ చర్యలు తప్పనిసరిగా ఉండాలని న్యాయవర్గాలు, ప్రజా సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. సంబంధిత ఫిర్యాదులపై నిష్పాక్షిక విచారణ జరిపి, చట్టం పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత బలపడేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వైకల్యం చదువుకు అడ్డుకాదు.... 54 మంది దివ్యాంగ

## విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే....





అశ్వరావుపేట ఆర్సి / జులై 15( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): వైకల్యం చదువుకు అడ్డుకాదు. చేయూతనిచ్చిన ప్రతి చేతిలోనూ రేపటి తరాన్ని నడిపించే ఆత్మవిశ్వాసం కనిపిస్తుందని అశ్వారావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ అన్నారు.అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ - సమగ్ర శిక్ష, తెలంగాణ మరియు




అలింకో సంయుక్త ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు సహాయక ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 5 మండలాలకు చెందిన 54 మంది దివ్యాంగ విద్యార్థులకు సుమారు 5 లక్షల రూపాయల విలువ గల వినికిడి యంత్రాలు, వీల్ ఛైర్లు మరియు ఇతర అవసరమైన సహాయక ఉపకరణాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు తమ వైకల్యాన్ని అధిగమించి, విద్యాభ్యాసంలో ముందడుగు వేయాలనే సత్సంకల్పంతో ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఏ ఒక్క విద్యార్థి కూడా సరైన వసతులు లేక చదువుకు దూరం కాకూడదన్నదే తమ ఉద్దేశమన్నారు.గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని దివ్యాంగ



విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి విద్యాశాఖ, సమగ్ర శిక్షా సిబ్బంది మరియు అలింకో సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ ఉపకరణాలు విద్యార్థుల రోజువారీ పాఠశాల జీవితాన్ని సులభతరం చేసి, వారు సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు మేలు చేకూర్చే ఇలాంటి మరిన్ని వినూత్న సామాజిక కార్యక్రమాలను నియోజకవర్గంలో నిరంతరం కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, జిల్లా నాయకుడు తుమ్మ రాంబాబు, మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, దమ్మపేట, అశ్వారావుపేట మండల ఎంఈఓలు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYAPrinted at Mis FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,SREEKANTAPURAM,HINDUPUR,SRI SATYA SAI,ANANTHAUR,ANDHPRADESH- 515201.Cell7668886666Printing Press: FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,LAKSHMIPURAM,HINDUPUR,SRI SATYASAI,ANANTHAUR, ANDHPRADESH- 515201.RNI Regd No APTEL/26/A0016

ఆర్టిఐ
* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
తెలుగుదిన/మాసపత్రిక
RTI EXPRESS ఎక్స్ ప్రెస్



## ఆగస్టు 3 వరకు ఓటరు జాబితా సవరణ గడువు పెంపు

## - ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

## ఆర్టీఐ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి సురేందర్ విజ్ఞప్తి



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 15 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో ఓటరు జాబితాల సవరణ కోసం ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సార్ కార్యక్రమ గడువు పొడిగింపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీ మిట్టపల్లి సురేందర్ కోరారు ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారురాష్ట్రంలో ఓటరు జాబితా సవరణ కోసం ముందుగా నిర్ణయించిన గడువు ఈ నెల 24వ తేదీతో ముగియాల్సి ఉండగా కేంద్ర ఎన్నికల సంఘం దీనిని ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగించిందని ఆయన తెలిపారు ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి అధికారిక ఉత్తర్వులు అందాయని స్పష్టం చేశారుప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పెరిగిన ఈ సమయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని సురేందర్ కోరారు ఇంకా ఓటరుగా నమోదు కాని యువత అర్హులైన పౌరులు వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు ఓటరు జాబితాలో పేర్లు చిరునామా తదితర వివరాల్లో మార్పులు చేర్పులు చేసుకోవడానికి ఈ పొడిగించిన సమయం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు కాగా పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోనూ ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గడువును ఈ నెల 24 వరకు పొడిగించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తుచేశారుప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటరు వివరాలను సరిచూసుకోవాలని మిట్టపల్లి సురేందర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## తిప్రాస్ పల్లి గ్రామంలో చట్టాల పై ప్రజలకు అవగాహన.

## --చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌ న్సిల్ కే. లక్ష్మీపతి గౌడ్....



నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూలై 15(ఆర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) నారాయణపేట జిల్లా న్యాయ సే వాధికార సంస్థ ఆధ్వర్యంలో బు ధవారం ఉట్కూర్ మండలం తి ప్రాస్ పల్లి గ్రామంలో గ్రామపంచా యతీ కార్యాలయం లో వ్యవసా య అవగాహన



శిబిరంనిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి చీఫ్ లీ గల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.ల క్ష్మీపతి గౌడ్ ముఖ్య అతిథిగా హా జరై మాట్లాడుతు ఆధునిక వ్యవ సాయ పద్ధతులు పాటించాలని భూసార పరీక్షల వల్ల నేలలో ఏ పోషకాలు ఉన్నాయో తెలుసుకు ని అదే ఎరువు వాడితే దిగుబడి పెరుగుతిందని,ఖర్చుతగ్గుతుంద ని, ఎరువులు,విత్తనాలు కొనేట ప్పుడు బిల్లు తీసుకోవాలి ఏమై నా సమస్య వస్తే బిల్లు ఆధారం గా ఫిర్యాదు చేయడానికి ఉప యోగపడుతుందని సూచించా రు. ఈ సందర్భంగా నల్సా ఆధ్వ ర్యంలో అమలవుతున్న అన్ని ప థకాల మీద అవగాహన కలిపిం చారు. బాలల న్యాయ సేవల ప థకం,మానసిక వైకల్యులన్యాయ పథకం,వృద్ధుల న్యాయ సహాయ పథకం,పేద పిల్లల విద్యాపథకం, మహిళల రక్షణ పథకం, ఖైదీల పునరావాస పథకం, వ్యసనాల నుండి విముక్తి పథకం, మహిళ ల అవగాహన పథకం,హక్కులు -విధుల అవగాహన, బాల్య వివా హాలు,బాలకార్మిక వ్యవస్థ,పోక్సో చట్టం గురించి,1098 చైల్డ్ హెల్ప్ లైన్ డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరి గే అనర్థాల పలు చట్టాల మీద అ వగహనకలిపించారు.ఉచితన్యా య సహాయం కోసం15100 గు రించి వివరించారు.ఈ శిబిరంలో ఏ.ఈ.ఓ ప్రశాంతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు నూతన సాంకేతిక పద్ధ తు లతో

## వ్యవసాయం చేసి అధి క దిగుబడులు సాధించాలి.

-జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక తెలిపారు.



నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూలై15 (ఆర్.టి.ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) కొస్గి మండలం మల్లారెడ్డి పల్లి రై తు వేదిక ముషీఫా లో జిల్లా కలె క్టర్ బుధవారం క్షేత్ర పర్యటన పం టల వైవిధ్యీకరణ పై రైతులకు అ వ గాహన,"ప్రాజెక్ట్ కె-100"కుపూ ర్తి సహకారం అందిస్తామని హా మీ ఇచ్చారు. ఈ సందర్భంగా రై తులు ఆధునిక పద్ధతుల్లో సాగు చేస్తున్న మల్చింగ్ విధానంలోవం కాయ, పచ్చిమిర్చి సాగు, స్టేకింగ్ విధానంలో టమాట సాగు, అలా గే పూల సాగు(ఫ్లోరికల్చర్) పొలా లను ప్రత్యక్షంగా పరిశీలించారు.రైతులు అవలంబిస్తున్న ఆధుని క సాగు విధానాలు, సాంకేతిక ప రిజ్ఞానం వినియోగం, పంటల ని ర్వహణ తీరు పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.వినూత్న వ్యవసా య పద్ధతులను అనుసరిస్తూ అ ధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగుతున్న రైతులను అభినందించి, ఇతర రైతులు ఇ లాంటి ఆధునిక సాంకేతికతలను స్వీకరించాలని సూచించారు. అ నంతరం ఎల్నినో పరిస్థితుల లో ప్రత్యామ్నాయ పంటలు, కరువు ను తట్టుకునే రకాలు, స్వల్పకాలి క రకాలు సాగు చెయ్యాలని సూ చించారు వర్షపు నీటిని ఆదా చే సు కోవడానికి ఫారం పాండ్స్ త వ్వుకోవాలని సూచించారు. అ నంతరం నిర్వహించిన "ప్రాజెక్ట్ కె-100" ప్రారంభోత్సవ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నారాయణ పేట సక్రి యా నాయక్ తో కలిసి పాల్గొ




న్నారు.ఈ సందర్భంగా రైతుల ను ఉద్దేశించి మాట్లాడుతూ... సంప్రదాయ పంటల తో పాటు ఉద్యాన పంటలు, కూరగాయ లు, పూల సాగు వంటి పంటల వైవిధ్యీకరణ క్రాప్ డివర్సిఫికేషన్ ద్వారా రైతులు అధిక ఆదా యం పొందవచ్చని వివరించా రు.రైతుల ఆదాయాన్ని పెంచేం దుకు, స్థిరమైన వ్యవసాయాభి వృద్ధికి "ప్రాజెక్ట్ కె- 100" ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ ఈ ప్రాజెక్టు విజయవంతమైన అ మలుకు జిల్లా యంత్రాంగం తర ఫున పూర్తి సహకారం అందిస్తా మని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఎ ల్ నినో దృష్టిలో పెట్టుకుని వేయా ల్సిన పంటలపైఅవగాహనకల్పిం చాలన్నారు. పంటల సాగుపై రై తులకు అవసరమైన డాక్యుమెం టేషన్ చేయాలన్నారు. తాను రై తు కుటుంబం నుండే వచ్చానని గతంలో పండే పంటలు నేడు పం డించలేకపోతున్నారని అన్నారు.అలాగే ఈ కార్యక్రమం లో కూర గాయల విత్తనాలు, పత్తి విత్తనా లు రైతులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్ల విజయ్ కు మార్ గ్రంథాలయ చైర్మన్ రఘు వర్ధన్ రెడ్డి ఏ డీ ఏ రామ కృష్ణ , తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపి డిఓ శ్రీధర్ , హార్టికల్చర్ అధికారి హర్ష వర్ధన్ రెడ్డి, కొస్గి డివిజన్ ప రిధిలోని మండల వ్యవసాయ అ ధికారులు (ఎం ఏ ఓ లు)రేష్మ రె డ్డి,రమేష్, ప్రవీణ్ కుమార్, వ్యవ సాయ విస్తరణ అధికారులు , ఉ ద్యాన శాఖ అధికారులు సిబ్బం ది, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్స్,రైతు సోదరులు పాల్గొ న్నారు. అలాగే కోస్గి, మద్దూర్, కొ త్తపల్లి,గుండుమల్ మండలాల కు చెందిన సుమారు120 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొ ని పంటల వైవిధ్యీకరణ, ఆధుని క సాగు పద్ధతులు ప్రాజెక్ట్ కె-100 ద్వారా లభించే ప్రయోజనాల పై అవగాహన పొందారు.జిల్లా పౌర సంబంధాల అధికారి నారాయణ పేట చేజారి చేయబడింది.

## ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు సదుపాయాల తో

## ఉన్నత చదు వులు చదివి ఉత్తమంగా రాణిం చాలని.

--జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు.



నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూ లై(ఆర్.టి.ఐ ఎక్స్ ప్రెస్ న్యూ స్) బుధవారం కోస్గి మండలం నా చారం కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి విద్యార్థినుల కు యూనిఫార్మ్స్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ కేజీబీవీ పాఠశాల లో వసతులు మెరుగ్గా ఉన్నాయా లే దా విద్యార్థినులను అడిగి తెలు సుకున్నారు.మెనూ ప్రకారం భోజ నం ఇస్తున్నారా అని అడిగారు. ప్రభుత్వం కల్పించే వసతి సదు



పాయాల వల్ల మంచిగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరు కోవాలన్నారు. విద్యార్థినులు ఫై నాన్షియల్ ఇండిపెండెన్స్ గా ఉం డాలన్నారు. ప్రభుత్వం మన కో సం ఎంతో ఖర్చు చేస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిన్నెందుకు కేజీ బీవీలను ఏర్పాటు చేసిందని వా టిలో చదివిన మీరు ఇంకా ఉన్న తంగా రాణించాలని అన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థినులు ఎవరికి ఏ బాధ వచ్చినా ఒకరికొ కరు చెప్పుకొని పరిష్కరించుకు నేలా ఉండాలన్నారు. క్షణికావేశం పనికిరాదని క్షణంలో తీసుకునే నిర్ణయాలు సరైనవి కాదని కలెక్ట ర్ తెలిపారు. ఉపాధ్యాయులు మన మంచి కొరకే ఒక్కోసారి కో ప పడతారని దానికి విద్యార్థిను లు అర్థం చేసుకోవాలన్నారు. నేను ఇలాగేచదివికలెక్టర్అయ్యా నని తెలిపారు. నాతో పాటు చది విన వారి లో కొద్దిమంది ఉద్యోగా లు సంపాదించారని మీలో ఎంత మంది ఉద్యోగాలు సాధిస్తారని వి ద్యార్థినులను కలెక్టర్ ప్రశ్నించా రు.అనంతరం పాఠశాల ఆవరణ లో కలెక్టర్ చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ వర్ల విజయ్ కుమార్, రఘువర్ధన్ రె డ్డి, డిఆర్డిఏ పిడి వెంకట్ రాము లు డిఇఓ గోవిందరాజులు తాసి ల్దార్ శ్రీనివాస్ ఎం పీ డీ వో శ్రీధర్ సర్పంచు రేణుక ఉపసర్పంచ్ రా మకృష్ణ ప్రజాప్రతినిధులురఘువ ర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సిబ్బంది పం చాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## చెత్తకుప్పల్లో కాదు. 'ఊయల'లో ఉంచండి.

## జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక...



నారాయణ పేట జిల్లా ప్రతినిధి, జూలై15 (ఆర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) అనివార్య పరిస్థితుల్లో నవజాత శిశువులను రైల్వే స్టేషన్లు,బస్టాం డ్లు, చెత్తకుప్పలు వంటి ప్రాంతా ల్లో వదిలివే యకుండా జిల్లా ప్ర భుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చే



సిన'ఊయల' కార్డిల్ బేబీ సెంట ర్లో సురక్షితంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ప్రజల కు విజ్ఞప్తి చేశారు. నారాయణ పే ట ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఊయల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....వదిలివే యబడిన శిశువుల ప్రాణాలను కాపాడి వారికి భద్రమైన సంరక్ష ణ కల్పించడమే ఈ కేంద్రం ప్రధా న ఉద్దేశమని తెలిపారు.ఒకవైపు కొంతమంది నవజాత శిశువుల ను అనాథలుగా వదిలివేస్తుండ గా,మరోవైపు సంతానం లేని దం పతులు సెంట్రల్ అడోప్షన్ రీసెర్చ్ అథారిటీ నిబంధనల ప్రకారం చ ట్టబద్ధ దత్తత కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పరిస్థితి ఉంద న్నారు. ఈ రెండు అంశాలను దృ ష్టిలో ఉంచుకుని శిశువును పెం చుకునే అవకాశం లేని తల్లి దం డ్రులు ఎలాంటి భయం,సంకోచం లేకుండా 'ఊయల'లో వదిలి వె ళ్లాలని సూచించారు.ఊయలలో ఉంచిన శిశువులను మహిళా, శి శు సంక్షేమ శాఖ పూర్తి బాధ్యత తో సంరక్షించి, అమల్లో ఉన్న చ ట్టాలు, నిబంధనల ప్రకారం అవ సరమైన చర్యలు తీసుకుని అర్హు లైన దత్తత తల్లిదండ్రులకు చట్ట బద్ధంగా దత్తత ఇచ్చే ప్రక్రియను నిర్వహిస్తుందని కలెక్టర్ తెలిపా రు. ఈ కార్యక్రమం ద్వారా నవ జాత శిశువుల ప్రాణాలను కాపా డడంతో పాటు వారికి మంచి భ విష్యత్తు కల్పించే అవకాశం ఉం టుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మం లో మెడికల్ కాలేజీ సూపర్ ఇంటెండెంట్ సంపత్ కుమార్ సింగ్, డిప్యూటీ సూపరింటెండెం ట్ డాక్టర్ ఆదిత్య, డిఎంహెచ్వో జయచంద్ర మోహన్, డి సి పి ఓ కరిష్మా, ప్రొఫెసర్లు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## పీవీ శ్రీనివాసరావు కమిషనర్ విచారణ తీరుపై తీవ్ర అభ్యంతరాలు -- స్పందించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్‌ను కోరిన ఆర్టీఐ దరఖాస్తుదారులు

సెక్షన్ 6(2), 19(3) అమలులో లోపాలున్నాయన్న వాదన -- పూర్తి సమాచారం ఇవ్వకుండా కేసులు ముగిస్తున్నారని ఆవేదన



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జులై 15 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌లో ద్వితీయ అప్పీళ్ల విచారణ తీరుపై కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన పలువురు ఆర్టీఐ దరఖాస్తుదారులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం--2005లోని సెక్షన్ 19(3) ప్రకారం అప్పీళ్లు దాఖలు చేసి, వందల కిలోమీటర్లు ప్రయాణించి న్యాయం కోసం కమిషన్‌ను ఆశ్రయించినప్పటికీ, తమకు పూర్తి స్థాయిలో న్యాయం జరగడం లేదని వారు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల వాదన ప్రకారం, విచారణ సమయంలో "ఇంత సమాచారం ఎందుకు కోరారు?", "ఇన్ని మండలాలకు సంబంధించిన సమాచారం ఎందుకు అడిగారు?" వంటి ప్రశ్నలు ఎదురవుతున్నాయని తెలిపారు. అయితే సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 6(2) ప్రకారం సమాచారం కోరే వ్యక్తి కారణాలు చెప్పాల్సిన అవసరం లేదని, సమాచారం కోరడం ప్రతి పౌరుడి చట్టబద్ధమైన హక్కు అని వారు గుర్తు చేస్తున్నారు.పీవీ శ్రీనివాసరావు కమిషనర్ విచారిస్తున్న కొన్ని కేసుల్లో పూర్తి సమాచారం అందించకుండ కేసులను ముగిస్తున్నారని దరఖాస్తుదారులు వాదిస్తున్నారు. జిరాక్స్ ప్రతులు కోరిన సందర్భాల్లో వాటిని అందించకుండా కేవలం రికార్డుల పరిశీలనకు మాత్రమే అనుమతి ఇవ్వడం వల్ల సమాచార హక్కు లక్ష్యం నెరవేరడం లేదని వారు పేర్కొన్నారు. అలాగే సమాచారాన్ని నిరాకరించిన లేదా ఆలస్యం చేసిన పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులు, అప్పీలేట్ అధికారులపై చట్టం ప్రకారం తీసుకోవాల్సిన చర్యలు ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని కూడా వారు అభిప్రాయపడ్డారు.కమిషన్ నుంచి వెలువడే ఉత్తర్వులు పూర్తిగా పారదర్శకంగా, చట్టబద్ధంగా ఉండాలని, ప్రతి కేసులో సమాచార హక్కు చట్టం ఆత్మకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరారు. ప్రజల్లో సమాచార హక్కు వ్యవస్థపై విశ్వాసం దెబ్బతినకుండా ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో పీవీ శ్రీనివాసరావు కమిషనర్ వ్యవహార శైలిపై వచ్చిన తమ ఫిర్యాదులను రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర గవర్నర్ పరిశీలించి, అవసరమైతే చట్టబద్ధమైన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్టీఐ దరఖాస్తుదారులు డిమాండ్ చేశారు. ఈ అంశాలపై పీవీ శ్రీనివాసరావు కమిషనర్ లేదా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది. పై వ్యాఖ్యలు, డిమాండ్లు ఆర్టీఐ దరఖాస్తుదారులు వ్యక్తం చేసిన వాదనలు మాత్రమే. సంబంధిత అధికారుల స్పందన అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది..

## మొయినాబాద్ లో

## 20వ రోజుకు చేరుకున్న బాధితుల రిలే నిరాహార దీక్ష

290 మంది పేద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

పేద ప్రజలకు కేటాయించిన ఇండ్ల స్థలాలను పేదలకే కేటాయించాలి

గత 19 సంవత్సరాల నుండి న్యాయం కోసం పోరాడుతున్న బాధితులు

మార్కెట్ యార్డ్ వద్దు మా 60 గజాల స్థలాలు మాకు కావాలి



చేవెళ్ల నియోజకవర్గం జులై 15 ( ఆర్టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ )మొయినాబాద్ : మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్ నగర్ పరిధిలోని సర్వే నంబర్ 151 లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు 60 గజాల ఇండ్ల పట్టాలను 290 మందికి మంజూరు చేశారు. పేద ప్రజలకు కేటాయించిన ఇండ్ల స్థలాలని మార్కెట్ యార్డ్ కు కేటాయించడానికి నిరసిస్తూ నాలుగు యువజన సంఘాల అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కట్టమీద శ్రీను, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అధ్యక్షుడు కరీమ్, శాంతి యువజన సంఘం అధ్యక్షుడు కుమారి విట్టల్, సేవాలాల్ యూత్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ ప్రజలు గత 20 రోజుల నుండి రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాన్ని పేద ప్రజలకే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో శాబాద్ ప్రవీణ్, కాళిదాసు చారి, కట్టమిది మల్లేష్, బైండ్ల యాదయ్య, కంజర్ల కిషన్, మాల కన్నా, బైండ్ల నరేందర్, బాబు నాయక్, కట్టమిది శేఖర్, మహిళలు మల్లేపల్లి అమృత, కట్టమిది లక్ష్మి, గూడెపు సుకమ్మ, రెడ్డిపల్లి సుశీల, కట్టమిది శాంతమ్మ, కట్టమిది దేవీ, మాలేపల్లి భాగ్యమా, హిమాయత్ నగర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ చేస్తున్న రాజకీయ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికే కట్టుబడి ఉంది




జగిత్యాల జిల్లా మెట్ పల్లి జులై 15 ఆర్టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్. మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నిన్న బీ ఆర్ ఎస్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారిని అరెస్టు చేయాలని వివిధ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన సందర్భంగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కిసాన్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమే. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి చౌకబారు రాజకీయాలకు పాల్పడటం దురదృష్టకరం.ఏలినో ప్రభావం తెలంగాణ రాష్ట్రం పైన కాదు యావత్ ప్రపంచం పైన ఎలినో ప్రభావం చూపిస్తున్నది,దీనిని సాకుగా తీసుకొని ప్రాజెక్టుల బాట అని చెప్పి పంపు హౌస్ లను స్టార్ట్ చేయాలని అని అంటున్నారు 2023 సంవత్సరంలో మేము అధికారంలోకి వచ్చాం 2023 -2025 సంవత్సరాల్లో అప్పుడు మీకు ఎందుకు గుర్తుకురాలేదు , ఆయా సంవత్సరాల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి మీ కూలేశ్వరం ను ప్రాజెక్టును వాడకుండా గత రెండు సంవత్సరాల్లో భారతదేశంలో రికార్డు స్థాయిలో వరి ధాన్యాన్ని పండించడం జరిగింది, ఈ సంవత్సరంలో ఎలినో ప్రభావంతో వర్షాలు లేనందున ఈ వర్షాలకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యుడు కారు, ఎలినో అనేది యావత్ ప్రపంచం దేశాలలో ప్రభావం ఉన్నది కావున, ఈ ఉద్దేశపూర్వకంగా వెళ్లి రైతులను తప్పు దోవ పట్టిస్తున్నారు, 2014 నుంచి మీరు పది సంవత్సరాలు అధికారంలో ఉన్నారు కదా డి 29 కాలువకు ఒక గెట్ ను కూడా బిగించ లేరు కదా,యూరియా విషయానికి వస్తే,ఎరువుల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ను అరికట్టడం.రైతులకు సమయానికి ఎరువులు అందేలా సమర్థవంతమైన పర్యవేక్షణ.ఫిర్యాదులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కారం పొందే అవకాశం ఉంది, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినందుకా,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల కరెంటు ఇచ్చినందుక,సన్న బియ్యం ఇచ్చినందుకు దీనికోసం అరెస్టు చేయాలి , ఇవాళ రైతులకు విపరీతమైన పంట వచ్చిన సందర్భంగా మక్కలు వద్దు కొన్నందుక మీ ప్రభుత్వ హాయంలో ఎప్పుడన్నా మక్కలు కొన్నారా, వర్షాకాలంలో మక్కలు కొని రైతులకు వేలకోట్ల డబ్బు ను జమ చేసాం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు , మరియు అధికారులు వివిధ హోదాలో ఉన్న అధికారులు రైతుల దగ్గర నుండి ప్రతి గింజ కొని రైతుల ఖాతాలో డబ్బు జమ చేయడం జరిగింది తెలంగాణ ప్రజల కోరుకు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి పనిచేస్తున్నారు అలాగే ఇంత అభివృద్ధిని చూసి ప్రభుత్వంపై ఈర్ష పడడం సబాబు కాదు , మీకు మాట్లాడే అవకాశం ఉన్నది కదా అసెంబ్లీలో మీరు సూచనలు సలహాలు ప్రభుత్వంకి ఇవ్వచ్చు కదా, ఈరోజు తెలంగాణ ప్రజానీకం అన్ని గమనిస్తున్నారు, ఈరోజు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో మీకు తెలియదా అని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. సంక్షేమ పథకాలు, రైతు సంక్షేమ చర్యలపై దృష్టి సారించడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత. కాంగ్రెస్ ప్రభుత్వం అదే దిశగా నిరంతరం కృషి చేస్తోంది అని అన్నారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదిన్ పాషా, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్,పాతధాంరాజ్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ ఇప్పపల్లి గణేష్,వంగ అశోక్ యాదవ్ మొగిలి రాజేందర్,సమీర్ సర్కార్ అన్వర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అటెండెన్స్ విజేతలకు

## నగదు బహుమానం అందజేత



చిన్నంబావి జులై 15 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ )ప్రతినిధి-:వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామం హైస్కూల్ లో తెలుగు టీచర్ రాఘవేంద్ర ప్రతి సంవత్సరం తన బర్త్ డే రోజున ఆ ఇయర్ అటెండెన్స్ ఫస్ట్ విన్నర్స్ కి నగదు బహుమానం అందిస్తుంటాడు.గత అకాడమిక్ ఇయర్(2025-26) విజేతలైన తగరం.లోకేష్ ఢ బక్కి.మేఘరాజు విద్యార్థులకి జి,హెచ్ఎం మీనాక్షి మేడం చేతుల మీదుగా నగదు బహుమానం అందజేశాడు.ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా స్కూల్ కి రావాలని కోరారు.కార్యక్రమంలో టీచర్స్ బృందం ఢ విద్యార్థులు పాల్గొన్నారు. జెడ్ పి హెచ్ ఎస్ కొప్పునూరు

## మండల రైతాంగానికి మంత్రుల పర్యటన స్పష్టతనివ్వాలి .

## - పర్యాటక పర్యటన కావద్దు,పనిచేసే పర్యటన కావాలి

వరాలు ఇస్తారా... వివరాలతో వెళ్తారా..!

- బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 15 ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ పినపాక నియోజకవర్గ ప్రతినిధి అశ్వాపురం మండలంలోని సీతారాం ప్రాజెక్ట్ పరిశీలనకు వస్తున్న రాష్ట్ర మంత్రుల పర్యటన అశ్వాపురం మండల రైతాంగానికి ఒక స్పష్టత నివ్వాలని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి అన్నారు. బుధవారం అశ్వాపురం లో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కోసం మండలంలోని రైతులు ప్రాంతంలో తమ విలువైన భూములు త్యాగం చేశారని,నేడు ఏలినినో ప్రభావంతో కరువు ప్రబలుతుందని,వర్షాలు కురవకుండా తీవ్రమైన ఆవేదన పడుతున్న రైతులకు ఈ పర్యటనలో రాష్ట్ర మంత్రులు ఒక భరోసా కల్పించాలని ఆయన అన్నారు, వివరాలు తెలుసుకొని వెళ్లకుండా ఈ ప్రాంత రైతులకు వరాలు కల్పించాలని, రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని స్థానికంగా ఉన్న రైతాంగానికి యుద్ధ ప్రాతిపదికన మారెళ్ళ పాడు ద్వారా నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేయాలని, అలాగే మండలంలోని కాకతీయుల కాలం నాడు నిర్మించిన తుమ్మలచెరువుకు అభివృద్ధికి 10 కోట్ల రూపాయల నిధులు వెను వెంటనే శాంక్షన్ చేయాలని,అశ్వాపురం మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి కోరారు.

## దాతలచే విద్యార్థులకు భోజనం ప్లేట్ల వితరణ

## యువత సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొనాలి

ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్



చేవెళ్ల నియోజకవర్గం జులై 15 ( ఆర్టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ )శంకర్‌పల్లి : సామాజిక సేవా కార్యక్రమాలలో తన వంతు సహకారాన్ని అందిస్తానని అంతారం సతీష్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల మన్మర్రి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు భోజనం చేయడానికి అవసరమైన స్టీల్ ప్లేట్లను, వాటర్ బబుల్స్, ప్లాస్టిక్ స్టూల్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లాలాపేట బందెయ్య, ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు పరిశుభ్రమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనం చేయడానికి ఈ ప్లేట్లు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థులందరూ కూడా ఒకే రకమైన ప్లేట్లలో భోజనం చేయడం వలన సామాజిక సమతుల్యత కొనసాగుతుందని మధ్యాహ్నం భోజనం చేయడానికి ప్లేట్లు తెచ్చుకోలేని విద్యార్థులు ఎవరు కూడా అన్యూనత భావానికి గురికాకుండా తోటి విద్యార్థులందరి దగ్గర ఒకే రకమైన ప్లేట్లు ఉండడం వలన మానసిక స్థైర్యం మెరుగుపడుతుందని భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంతారం సతీష్ ను గ్రామ సర్పంచ్ ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు అంజయ్య, బందెయ్య, జంగయ్య, నర్సింహులు, ప్రకాష్, ఉపాధ్యాయులు వెంకటమ్మ, శ్రీలత, అనురాధ, చంద్రకళ, కుక్ కం హెల్పర్ శ్యామలమ్మ, మల్లమ్మ విద్యార్థులు వారిని అభినందిస్తూ, సతీష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంతర్గాం యువతకు క్రీడా సామగ్రి పంపిణీ చేసిన

## యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలకుంట రాజేశం



అంతర్గాం, జులై 15 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని అంతర్గాం గ్రామంలో స్థానిక యువతకు యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలకుంట రాజేశం ఆధ్వర్యంలో రెండు వాలీబాల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలకుంట రాజేశం మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. యువత చదువుతో పాటు ఆటల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు దొబ్బల తరుణ్ కుమార్, దండుగుల రఘు కార్తీక్, శ్రీను, లక్ష్మణ్, రాకేష్, రాజేష్‌లతో పాటు గ్రామానికి చెందిన పలువురు యువకులు, క్రీడాకారులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువతకు క్రీడా సామగ్రిని అందజేసినందుకు గ్రామ యువకులు ఆలకుంట రాజేశం మరియు యూత్ కాంగ్రెస్ నాయకులకు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు మరింత ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## కాలనీ రోడ్డు సమస్య పై వార్త రాస్తే విలేకరి కి బెదిరింపులు

విలేకరి కి రక్షణ కల్పించాలని మేడ్చల్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ నాయకులచే వినతి పత్రం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా/జులై, 15(ఆర్టిఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్ )కీసర సర్కిల్ : కాలనీలో రోడ్డు ఏంక్రోచ్మెంట్ వార్త రాసిన రిపోర్టర్ కు బెదిరింపులు.జర్నలిస్ట్ ఇంటిపై దాడికి పాలుపడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కీసర పోలీసులను కోరిన మేడ్చల్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు.కీసర సర్కిల్ సూర్య వెలుగు రిపోర్టర్ శివారెడ్డి కుందన్ పల్లి మనీషా ఎంక్లేవే కాలనీ లో ఓ ఇంటి యజమాని రోడ్డు కబ్జాచేసి నడి రోడ్డుమీద పెద్ద పెద్ద బండ రాళ్లు పెట్టడం వలన జరిగే ప్రమాదాలు ఇబ్బందులపై వార్త రాయడం జరిగింది. దీనిపై ఆ ఇంటి యజమాని మా పైనే వార్త రాస్తవా అంటూ కొందరు వ్యక్తులతో కలిసి రిపోర్టర్ శివారెడ్డి ఇంటిపై దాడికి పాలుపడినట్టు పోలీసులకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యాక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి ప్రసాద్, జిల్లా అద్యక్ష్యుడు మల్లేష్ గౌడ్, కార్యదర్శి బనావత్ రవి నాయక్, మేడ్చల్ నియోజవర్గ కన్వీనర్ అంబాల విష్ణు , సత్యనారాయణ ,శ్రీనివాస రెడ్డి , బాలకృష్ణ,నర్సింహా, శ్రీకాంత్ తదితరు ఉన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు ముఖ్యమంత్రి వెంటనే చొరవ తీసుకుని పరిష్కరించాలి

సమాచార్ భవన్ ఎదుట నిరసన లో టీ డబ్ల్యూ జె ఎఫ్ డిమాండ్

ధర్నా సక్సెస్ ...వందలాదిగా తరలివచ్చిన జర్నలిస్టులు,



చిన్నంబావి జులై 15:(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్) న్యూస్-:దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టి డబ్ల్యూ జే ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. నిత్యం అష్ట, కష్టాలను అనుభవిస్తున్న పాత్రికేయుల ఇబ్బందులను మానవతా దృక్పథంతో అర్థంచేసుకుని యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం హైదరాబాద్ మసాబ్ ట్యాంక్ లోని సమాచార శాఖ కమిషనరేట్ ఎదుట జరిగిన ధర్నాలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వందాలాది మంది జర్నలిస్టులు హాజరై...తమ సమస్యలు పరిష్కరించాలని ప్లకార్డులు పట్టుకొని పెద్దపెట్టున నినాదాలు చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఉచిత ఆర్టీసీ బస్సు, మెట్రో రైలు పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్అక్రిడిటేషన్ కార్డుల జారీ లో పక్షపాతం చూపుతున్నారని ఫెడరేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. యూనియన్ల పేర విభజన రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. జర్నలిస్టుల పట్ల వివక్ష చెల్లదని స్పష్టం చేసారు. మీడియా అకాడమీ జర్నలిస్టులు అందరి తరపున బాధ్యత తీసుకోవాలని సూచించారు. వివక్షకు తావులేకుండా... మీడియా అకాడమీ శిక్షణా తరగతులు నిర్వహించాలని కోరారు. స్టేట్ లెవెల్ అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో దరఖాస్తులు తిరస్కరించి.. తరువాత తమకు నచ్చిన వారికే కార్డులు ఇవ్వడాన్నీ ఫెడరేషన్ తప్పు పట్టింది. ప్రజా స్వామ్య వ్యవస్థలో నియంతృత్వం చెల్లదని హెచ్చరించింది. ధర్నాకు అధ్యక్షత వహించిన ఫెడరేషన్ రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ ల్లో అనధికారికంగా నియమించిన వారిని తొలగించాలనీ, ఈ విషయం పై విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పదవుల్లో ఉన్న పెద్దమనుషులు మీడియా కు, ప్రభుత్వానికి గుర్తింపు వచ్చేలా వ్యవహరించాలి కానీ, బద్నాం చేసేలా నడుచుకోవద్దాని ఫెడరేషన్ హితవు పలికింది. ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టుగా ఫ్యూచర్ సిటీ లో ఇండ్ల స్థలాల ప్రక్రియ ను ప్రారంభించాలనీ, క్యాబినెట్ సబ్ కమిటీకి తగిన ఆదేశాలివ్వాలని ముఖ్యమంత్రిని ఫెడరేషన్ నాయకులు కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఉచితంగా ఆర్టీసీ బస్సు, మెట్రో రైలు పాసులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే పాసుల పునరుద్ధరణకు సంబంధించి కేంద్రం పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలనీ, ప్రధానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలని కోరారు. నిరసన కార్యక్రమానికి పలు జిల్లాల నుంచి జర్నలిస్టులు హాజరయ్యారు. ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎల్గొయి ప్రభాకర్, తాటికొండ కృష్ణ, బి రాజశేఖర్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం సరికాదనీ,ముఖ్యమంత్రి వెంటనే చొరవ తీసుకుని పరిష్కరించాలన్నారు. డీజే ఎఫ్ టి ప్రధాన కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ, డెస్క్ జర్నలిస్టులకు పూర్తి స్థాయిలో అక్రిసిటేషన్లు ఇవ్వాలని కోరారు. ఉపాధ్యక్షులు గుడిగ రఘు, కార్యదర్శులు చంద్రశేఖర్, గంధ్ర నవీన్, మాణిక్ ప్రభు, సలీమా, నిరంజన్,వెంకటేష్, దామోదర్, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, శ్రీనివాస రెడ్డి, నాయకులు దువ్వా సాగర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శేరిబాయి గణేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్ గౌడ్, రవి నాయక్, నాయకులు హరి ప్రసాద్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఐ రాంబాబు, బి రాంబాబు,నాగర్ కర్నూల్ కార్యదర్శి వెంకటస్వామి, నాయకులు రాంచందర్, వనపర్తి అధ్యక్షుడు రాము, నాయకులు జ్ఞానేశ్వర్, జోగులాంబగద్వాల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జాన్, నాయకులు రంగముని, ఫెడరేషన్ నాయకులు శశికళ, విజయ, మణిమాల. రాణి, రేనయ్య, భాస్కర్, జే ఎన్ జే నాయకులు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి భవిష్యత్ కు బీజేపీ భరోసా యాత్ర ప్రభావం చూపింది

## తాడిచెర్ల బ్లాక్--2 సింగరేణికి కేటాయింపే నిదర్శనం

## బీజేపీ రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



మంథని, జూలై 15 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) : సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ నుంచి కాపాడుతూ భవిష్యత్తుకు భరోసా కల్పించింది భారతీయ జనతా పార్టీనేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్లే సింగరేణి మనుగడకు రక్షణ లభించిందని మంథని బీజేపీ రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వాస్తవాలను గుర్తు చేసుకుని మాట్లాడాలని సూచిస్తూ, 2013-14లో బొగ్గు గనుల కేటాయింపుల వ్యవహారం, అనంతరం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను గుర్తుచేశారు. బుధవారం మంథని పట్టణంలోని రామ్‌రెడ్డి కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి భవిష్యత్తు, కార్మికుల సంక్షేమం, మంథని అభివృద్ధి లక్ష్యంగా బీజేపీ చేపట్టిన "సింగరేణి భరోసా యాత్ర" రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన పొందిందన్నారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు, శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు ఈ యాత్రలో పాల్గొని కార్మికులకు భరోసా కల్పించారని చెప్పారు. సింగరేణి కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, లక్షలాది కుటుంబాల జీవనాధారమని పేర్కొన్న ఆయన, దానిని బలోపేతం చేయాలన్నదే బీజేపీ ప్రధాన లక్ష్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సింగరేణి అభివృద్ధికి అనుకూల నిర్ణయాలు తీసుకుంటోందని, కార్మికుల ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉందని వివరించారు. మంథని ప్రాంతంలో బొగ్గు, గోదావరి జలాలు, ఇసుక వంటి అపార సహజ వనరులు ఉన్నప్పటికీ పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు వెనుకబాటుకు గురవుతున్నారని సునీల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు, సింగరేణి వంటి కీలక వనరులు మంథనితో ముడిపడి ఉన్నప్పటికీ స్థానిక యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. మంథని నుంచి మంత్రులు, స్పీకర్లు, దేశ ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన నాయకులు ఉన్నప్పటికీ నియోజకవర్గ అభివృద్ధి మాత్రం ఆశించిన స్థాయిలో జరగలేదన్నారు. రాజకీయంగా ఇంతటి ప్రాధాన్యం ఉన్న ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు లక్షా నలభై వేల నుంచి లక్షా యాభై వేల మంది వరకు ఉద్యోగులు పనిచేసిన సింగరేణిలో ప్రస్తుతం సుమారు 35 వేల మంది మాత్రమే పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితికి గత కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలే కారణమని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణిలో 51 శాతం వాటా ఉన్నప్పటికీ సంస్థను బలోపేతం చేయకుండా ఆదాయ వనరుగా మాత్రమే ఉపయోగించుకుందని విమర్శించారు. జెన్‌కో సహా ఇతర ప్రభుత్వ సంస్థలు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో సింగరేణిపై ఆర్థిక భారం పెరిగిందని, దాని ప్రభావం కార్మికుల జీతాలు, ఇంక్రిమెంట్లు, బోనస్‌లపై పడుతోందని అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణిపై వ్యాఖ్యలు చేసే ముందు 2013-14లో జరిగిన బొగ్గు గనుల కేటాయింపుల వ్యవహారాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు. అప్పట్లో వెలుగులోకి వచ్చిన కుంభకోణం నేపథ్యంలో సుప్రీంకోర్టు పాత కేటాయింపులను రద్దు చేసి, బొగ్గు గనుల కేటాయింపులు వేలం విధానంలోనే జరగాలని ఆదేశించిందన్నారు. అలాంటి పరిస్థితుల్లో కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తాడిచర్ల బ్లాక్--2ను ఎలాంటి ప్రైవేట్ టెండర్లు లేకుండా నేరుగా సింగరేణికి కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. ఈ కేటాయింపు వెనుక కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని, మంథని బీజేపీ నాయకుల విజ్ఞప్తిని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లడం వల్లే సాధ్యమైందని తెలిపారు. తాడిచెర్ల బ్లాక్--2 కేటాయింపుతో మైనింగ్ పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమలు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పడే అవకాశముందని, దీని ద్వారా వేలాది మంది స్థానిక యువతకు ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. రామగుండం, మంచిర్యాల, భూపాలపల్లి తరహాలో మంథని కూడా పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఈ నిర్ణయంతో ఏర్పడ్డాయని అభిప్రాయపడ్డారు. ఏఎమ్మార్ సంస్థ స్థానిక ప్రజల భూములను సేకరించినప్పటికీ స్థానిక యువతకు తగిన ఉద్యోగాలు ఇవ్వడం లేదని సునీల్‌రెడ్డి ఆరోపించారు. పలుమార్లు సంస్థ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం విచారకరమన్నారు. ఇకనైనా స్థానిక నిరుద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలని, లేకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సింగరేణి పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన, స్థానిక యువతకు ఉపాధి కల్పన, మంథని సమగ్ర అభివృద్ధే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని చంద్రుపట్ల సునీల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కొండపాక సత్యప్రకాశ్, బోగోజు శ్రీనివాస్, సిలివేరి సతీష్, లక్ష్మణ్, సామల అశోక్, రేపాక శంకర్, సబ్బని సంతోష్ , స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పరి లింగయ్య కుటుంబాన్ని

## పరామర్శించిన మున్నూరు కాపు సంఘం నాయకులు



**ముత్తారం, జూలై 15 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) : పెద్దపల్లి జిల్లా ముత్తారం (మంథని) మండలంలోని కేషన్‌పల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం తండ్రి చొప్పరి లింగయ్య కుటుంబ సభ్యులను పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు పరామర్శించారు. లింగయ్య చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు, 23వ వార్డు కౌన్సిలర్ జడల సురేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్. రాజయ్య, రాష్ట్ర నాయకులు రామస్వామి, రామకృష్ణాపూర్ గ్రామ సర్పంచ్ తానీ ప్రభాకర్, ఇసంపెల్లి శ్రీనివాస్, రామకృష్ణాపూర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు నల్లాల నందు తదితరులు పాల్గొన్నారు.**

## ఉద్యమకారుల సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలి

## జూలై 16న హైదరాబాద్‌లో అభిప్రాయాల సేకరణ సమావేశం



మంథని, జూలై 15 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం అధికారికంగా గుర్తించి, వారికి ప్రకటించిన సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేతలు డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం, సంక్షేమ చర్యలపై ప్రభుత్వానికి సూచనలు అందించేందుకు జూలై 16న హైదరాబాద్ సచివాలయం సమీపంలోని అమరజ్యోతి కార్యాలయంలో కరీంనగర్, మంచిర్యాల జిల్లాల ఉద్యమకారుల అభిప్రాయాల సేకరణ సమావేశం నిర్వహిస్తున్నట్లు బుధవారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌లో వెల్లడించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు చీమ శ్రీనివాసు ఆదేశాల మేరకు, కేకే కమిటీ ఆహ్వానం నేపథ్యంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి ఎక్కేటి అనంతరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేల్పుల గట్టయ్య తెలిపారు. మంథని నియోజకవర్గానికి చెందిన ఉద్యమ నాయకులు, నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ఉచిత బస్సు పాస్, పెన్షన్, హెల్త్ కార్డు, రైల్వే పాస్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే ఉద్యమకారుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 20 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, కేకే కమిటీ సభ్యుడు కే. కేశవరావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ కోదండరామ్, ఎమ్మెల్సీ రాములు నాయక్‌లకు ఫోరం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. కేకే కమిటీ ఉద్యమకారుల అభిప్రాయాలను వేగంగా సేకరించి, రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో దేవల్ల విజయ్‌కుమార్, కంకణాల తిరుపతి రెడ్డి, పోరెడ్డి గోపాల్‌రెడ్డి, పోరెడ్డి వెంకట్‌రెడ్డి, మట్ట రాజయ్య, పంతంగి రవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఐ ఎక్స్‌ప్రెస్ తెలుగుదిన/మాసపత్రిక
* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
RTI EXPRESS



## ఆర్టీఐ చట్టాన్ని అమలు చేయకుండా భూ రికార్డులు నిలిపివేత? -- కాగజ్‌నగర్ రెవెన్యూ అధికారులపై డీజీపీకి రైతు ఫిర్యాదు

**సర్వే నంబర్ 32/1కు సంబంధించిన పూర్తి రికార్డులు ఇవ్వలేదని ఆవేదన -- బాధ్యులపై చర్యలు తీసుకుని కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి**




కాగజ్ నగర్ జులై 15 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్కొమురం భీం ఆసిఫాబాద్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటీనగర్ గ్రామానికి చెందిన రైతు పెరుగు కార్తీక్ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)కి ఫిర్యాదు చేశారు. తమ కుటుంబ భూమికి సంబంధించిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం--2005 ప్రకారం కోరినా, పూర్తి వివరాలు అందించలేదని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు వివరాల ప్రకారం, 2026 జూన్ 4న కాగజ్‌నగర్ మండల రెవెన్యూ కార్యాలయంలోని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారికి ఆర్టీఐ దరఖాస్తు సమర్పించి, సర్వే నంబర్ 32/1కు సంబంధించిన పూర్తి భూ రికార్డులను కోరినట్లు తెలిపారు. అయితే తమకు కేవలం పహాణీలను మాత్రమే అందజేసి, ఫైసల్ పట్టి, శేత్వార్, ఇతర భూ రికార్డుల జిరాక్స్ ప్రతులను ఇవ్వలేదని పేర్కొన్నారు.అంతేకాకుండా, తమ దరఖాస్తులో పేర్కొన్న అంశాల ప్రకారం భూమికి సంబంధించి సర్వే నిర్వహించి, పెద్దమనుషుల సమావేశంలో నమోదు చేసిన వాంగ్మూలాల ప్రతులు, ఎంసీ సర్వేయర్ మరియు ఆర్ఐ నిర్వహించిన సర్వేకు సంబంధించిన మ్యాపులు, వాంగ్మూలాల పూర్తి జిరాక్స్ కాపీలు అందించాలని కోరినా స్పందన రాలేదని తెలిపారు. సంబంధిత రికార్డులు ఇవ్వకపోతే సమాచార హక్కు చట్టం--2005లోని సెక్షన్ 4..1..సి..డి.. ప్రకారం సమాచారం నిరాకరించడానికి గల కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని కూడా దరఖాస్తులో కోరినట్లు పేర్కొన్నారు.అయితే ఇప్పటి వరకు పూర్తి సమాచారం అందకపోవడంతో పాటు భూమి సర్వే ప్రక్రియ కూడా ఆలస్యమవుతోందని పెరుగు కార్తీక్ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తమ కుటుంబం న్యాయం కోసం పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కాగజ్‌నగర్ రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి తమ ఆర్టీఐ దరఖాస్తుపై చట్టబద్ధంగా స్పందించలేదని ఆరోపిస్తూ, విషయాన్ని సమగ్రంగా పరిశీలించాలని డీజీపీని కోరారు. బాధ్యులపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, తమ కుటుంబ భూమికి సంబంధించిన పూర్తి రికార్డులు అందజేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.




## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు




యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట జులై 15 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శంకర్ రాజాపేట ఎస్.ఐ లింగా రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది తో రాజపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించాము.ఈ కార్యక్రమంలో వాహనదారులు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు మరియు ప్రజలకు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, అతివేగంగా ప్రయాణించకపోవడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించడం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించబడింది.రోడ్డు ప్రమాదాలను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి, సురక్షితంగా ప్రయాణించి, ఇతరులకు కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని అవగాహన కల్పించడం జరిగింది.

## కేషన్‌పల్లిలో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు



ముత్తారం, జూలై 15 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): ముత్తారం మండలంలోని కేషన్‌పల్లి గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జడల సురేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్ రాజయ్య, రాష్ట్ర నాయకుడు అమీరిశెట్టి రామస్వామి, తోట చంద్రయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు భూమన్న, తోట భూమయ్య, తోట నారాయణ, తోట శంకరయ్య, తోట సమ్మయ్య, బొజ్జ గోపాల్‌తో పాటు కుల బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రార్థించారు. అనంతరం భక్తులు సంప్రదాయ బోనాలను సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.

## ఇచ్చిన హామీ నెరవేర్చిన ప్రభుత్వ విప్ అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జూలై 15 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ ఆలేరు రైల్వే అండర్‌పాస్‌తో ప్రజలకు ఊరట ఎమ్మెల్యే ఐలయ్య హామీ నెరవేరింది మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బీజన బాలమణి భాస్కర్ ఆలేరు: పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలో ఇటీవల పూర్తయిన అండర్‌పాస్ నిర్మాణాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో మాజీ ఎమ్మెల్యే, అప్పటి మున్సిపల్ పాలకవర్గం నిర్లక్ష్యం కారణంగా రైల్వే గేటు అవతల ఉన్న 8, 9, 10, 11, 12 వార్డుల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, రోగులు, వృద్ధులు రాకపోకల్లో అనేక అవస్థలు పడ్డారని పేర్కొన్నారు.ప్రస్తుత ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అండర్‌పాస్ నిర్మాణాన్ని పూర్తి చేయించి గేటు అవతల ప్రాంత ప్రజల చిరకాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారని కొనియాడారు. ఈ అండర్‌పాస్ అందుబాటులోకి రావడంతో ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు పట్టణ అభివృద్ధికి మరో మైలురాయిగా నిలిచిందన్నారు. ఆలేరు పట్టణ ప్రజల తరఫున ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు .పరిశీలన కార్యక్రమంలో కౌన్సిలర్లు మరియమ్మ మార్కు, పస్తం ఆంజనేయులు, జూకంటి సంపత్, మల్లెల సరిత శ్రీకాంత్, జట్ట నీరజా సిద్ధులు, కాంగ్రెస్ నాయకులు చిన్నం యాదగిరి శికిలం శ్రీను, వెంకట్ రెడ్డి, తాళ్లపల్లి మహేష్, ఆలేరు పట్టణ అఖిలపక్ష నాయకుడు బందెల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యగారి చెరువు మట్టి అక్రమ తరలింపుపై చర్యలు తీసుకోవాలి

**అక్రమ వెంచర్లకు మట్టి తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణ**

**సీజ్ చేసిన మట్టిని పేద రైతుల పొలాలకు ఉచితంగా అందించాలని డిమాండ్**



మంథని, జూలై 15 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): మంథని పట్టణంలోని అయ్యగారి చెరువు నుంచి తవ్విన మట్టిని అక్రమంగా వెంచర్లు, ఇటుక బట్టీలకు తరలిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు. చెరువు సుందరీకరణ పనుల అనంతరం కొందరు మట్టి మాఫియా జేసీబీలతో మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా అక్రమ వెంచర్లు, ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్లు లక్షల రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారని విమర్శించారు. సామాన్య రైతులు తమ వ్యవసాయ భూములకు మట్టి ఇవ్వాలని పలుమార్లు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అనుమతులు ఇవ్వడం లేదని, అదే సమయంలో వందలాది ట్రాక్టర్లతో మట్టిని అక్రమంగా తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ భూముల పేరిట అక్రమ వెంచర్లలో డంప్ చేసిన మట్టి కుప్పలను వెంటనే సీజ్ చేసి, ఆ మట్టిని పేద రైతుల వ్యవసాయ పొలాలకు ఉచితంగా అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే అక్రమ మట్టి తరలింపునకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## పోలీసు శాఖ సమిష్టి కృషితో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం జిల్లా ఎస్పీ: ఎస్పీ వ్యూహాత్మక నాయకత్వంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు








వనపర్తి జిల్లా ప్రతినిధి ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ 15 జూలై బుధవారం బందోబస్తు విధుల్లో పాల్గొన్న ప్రతి పోలీసు అధికారి, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆ తర్వాత,ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన జోన్ -7 డిఐజీ, వనపర్తి జిల్లా కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధులురాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా,కొత్తకోట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవ పర్యటనను వనపర్తి జిల్లా పోలీసులు అత్యంత సమర్థవంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించినట్లు జోగులాంబ జోన్ -7 డిఐజీ ఎల్ ఎస్, చౌహాన్,ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీసునిత రెడ్డి, విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీసు శాఖ ముందస్తుగా సమగ్ర కార్యాచరణ రూపొందించి, 850 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బహుళస్థాయి భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసింది. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, రూట్ లైనింగ్, ట్రాఫిక్ నియంత్రణ, కీలక కూడళ్లు, ప్రజా రాకపోకల ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు.వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,స్వయంగా ప్రతి ఏర్పాటును నిరంతరం పర్యవేక్షిస్తూ, అన్ని విభాగాల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఆమె వ్యూహాత్మక ప్రణాళిక, సమన్వయ నైపుణ్యం, ముందుచూపు, నిరంతర పర్యవేక్షణతో పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది.బందోబస్తు విధుల్లో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, వాహన తనిఖీ బృందాలు, రిజర్వ్ పోలీసు బలగాలు సమన్వయంతో పనిచేసి అత్యున్నత స్థాయి వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి జోగులాంబ జోన్ -7 డిఐజీఎల్ ఎస్, చౌహాన్, ఐపీఎస్, జిల్లా కలెక్టర్, ఆదర్శ సురభి, జిల్లా ఎస్పీ, సునిత రెడ్డి ప్రజాప్రతినిధులు మరియు అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడంలో ప్రతి పోలీసు అధికారి, ప్రతి పోలీసు సిబ్బంది చూపిన కర్తవ్యనిబద్ధత, అప్రమత్తత, సమయపాలన, క్రమశిక్షణ ప్రశంసనీయమైనవి. జిల్లా యంత్రాంగం, వివిధ శాఖల అధికారులు, పోలీసు శాఖ మధ్య నెలకొన్న అద్భుతమైన సమన్వయం వల్లే ఈ భారీ బందోబస్తు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా పూర్తయింది.బందోబస్తు విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను అత్యంత అంకితభావంతో నిర్వర్తించి పోలీసు శాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు. వారి సేవాస్ఫూర్తి, వృత్తి నైపుణ్యం, అంకితభావానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో కూడా ఇదే క్రమశిక్షణ, సమన్వయం, ప్రజాసేవా దృక్పథంతో పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నానని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు.

## : భూ పరిపాలనలో రైతుల దరఖాస్తులకే సమాధి? సీసీఎల్ కమిషనర్ కార్యాలయంలో ఆర్టీఐతో రైతుల ప్రశ్నలు

**భూమి సమస్యలపై రైతులు సమర్పించిన వినతులు పెండింగ్‌లోనేనా? దరఖాస్తులను పాతిపెడుతున్నారా అంటూ సీసీఎల్ కమిషనర్ అధికారులను సమాచార హక్కు చట్టం కింద నిలదీసిన బాధితులు**



హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర జులై 15 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ హైదరాబాద్: భూమి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలను ఆశ్రయిస్తున్న రైతులు తమ దరఖాస్తులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టం--2005ను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించిన భూమి సమస్యకు సంబంధించిన దరఖాస్తు స్థితిగతులపై పూర్తి సమాచారాన్ని కోరుతూ ఒక ఆర్టీఐ దరఖాస్తు సమర్పించబడింది. అధికారులు దరఖాస్తులను స్వీకరించిన తర్వాత వాటిపై తీసుకున్న చర్యలు, ఫైల్ ప్రస్తుతం ఎవరి వద్ద ఉందో, ఎన్ని రోజులుగా పెండింగ్‌లో ఉందో, సంబంధిత జిల్లా అధికారులకు ఎప్పుడు, ఏ విధంగా పంపించారో, ఫైల్‌కు కేటాయించిన కేసు నంబర్ ఏమిటో తదితర పూర్తి వివరాలను కోరారు.దరఖాస్తులో పేర్కొన్న వివరాల ప్రకారం, గత జూన్ 30న భూమి సమస్యకు సంబంధించి కమిషనర్ కార్యాలయంలో వినతి సమర్పించామని, ఆ దరఖాస్తు ప్రస్తుతం ఏ అధికారి వద్ద ఉందో, దానిపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారో వెల్లడించాలని కోరారు. అలాగే సంబంధిత అధికారులు తీసుకున్న ప్రతి నిర్ణయానికి సమాచార హక్కు చట్టం సెక్షన్ 4..1..సి..డి.. ప్రకారం కారణాలను కూడా వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా భూమి సమస్య పరిష్కారానికి ఏ అధికారులు బాధ్యత వహిస్తారు, ఎంత కాలంలో పరిష్కరిస్తారు, సంబంధిత ఫైల్‌కు సంబంధించిన అన్ని నోట్ ఫైళ్లు, లేఖలు, నివేదికలు, కార్యాచరణ వివరాలు, జిరాక్స్ కాపీలను ధ్రువీకరించి అందించాలని ఆర్టీఐ దరఖాస్తులో కోరారు. సమాచారం తమ వద్ద లేకుంటే సమాచార హక్కు చట్టం సెక్షన్ 6(3) ప్రకారం సంబంధిత శాఖకు బదిలీ చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.బీపీఎల్ దరఖాస్తుదారుడిగా సమాచార హక్కు నిబంధనల ప్రకారం ఉచితంగా సమాచారం అందించాలని, ప్రతి పేజీని ధ్రువీకరించి తెలుగులో అందించాలని కోరారు. అలాగే కార్యాలయం స్వయంప్రకటన (సెక్షన్ 4(1)(బి)) కింద వెల్లడించాల్సిన 17 అంశాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కూడా అందించాలని దరఖాస్తులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా భూమి సమస్యలపై రైతులు సమర్పించిన వినతులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండకుండా పారదర్శకంగా పరిష్కరించాలని, దరఖాస్తులపై తీసుకున్న చర్యలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం నిర్ణీత గడువులో సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ప్రజల దరఖాస్తుల నిర్వహణలో జవాబుదారీతనం, పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందని ఆర్టీఐ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. అధికారులు చట్టబద్ధమైన విధానంలో స్పందించి, భూమి సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

## వీధి కుక్కల దాడిలో మృతి చెందిన పెద్దన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్



నార్పల, జూలై 15, (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) నార్పల మండలంగుంజేపల్లి గ్రామంలో వీధి కుక్కల దాడిలో మృతి చెందిన పెద్దన్న కుటుంబాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు కార్యకర్తలు బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రభుదాస్ మాట్లాడుతూ, గ్రామాల్లో వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతూ ప్రజల్లో తీవ్ర భయాందోళనలకు కారణమవుతోందన్నారు. గుంజేపల్లిలో జరిగిన ఈ విషాద ఘటన ఎంతో బాధాకరమని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ అధికారులు, సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి వీధి కుక్కలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న వీధి కుక్కల సమస్యపై నిర్లక్ష్యం వహించకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జిమాను సూర్యనారాయణ ,ఎంపీటీసీ కాటమయ్య సాకే ఆంజనేయులు ,డీలర్ నారాయణస్వామి, గుంజేపల్లి వెంకటరాముడు ,చంద్రశేఖర్, కుల్లాయప్ప, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కొనుగోలు చేయరాదు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జూలై 15 ఆర్టిఐ ఎక్ప్రెస్ న్యూస్ కొలనుపాక గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 425 లో విస్తీర్ణం 5 ఎకరాల 35 గుంటలు సీలింగ్ భూమి ప్రభుత్వనిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు కొనుగోలు జరిగినందున తహశీల్దార్ ఆలేరు ఆదేశాల మేరకు ఈరోజు గ్రామస్తులు మరియు పంచుల సమక్షంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీ పూర్ణ చందర్ రావు పంచనామా నిర్వహించి ప్రభుత్వ స్వాధీనం చేసుకోనైనది. మండల సర్వేయర్ రోజన్ , గ్రామ పాలనాధికారి నరసింహ రెడ్డి, ఉప సర్పంచ్ విజయేందర్ రెడ్డి, గ్రామస్తులు బెదరబోయిన వెంకటేశ్వర్లు, చీర బోయిన రమేష్, గాదే సోమిరెడ్డి, వాన రాశి నరసయ్య సంపత్ మహేష్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.**

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...

ఖమ్మం.పోలీస్ డ్యూటీ మీట్ లో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులను అభినంధించిన పోలీస్ కమిషనర్జులై 7 నుండి 9 వరకు వరంగల్ జిల్లా మామునూరు పోలీస్ శిక్షణ కళాశాల పరేడ్ గ్రౌండ్లో జరిగిన భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్-2026 లో వృత్తి నైపుణ్యాల్లో ప్రతిభ కనబరచి పతకాలు సాధించిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. జోనల్ స్థాయిలో కనబరిచిన ప్రతిభనే రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలన్నారు.

**పతకాలు సాధించినవారు:**

టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ వి. ఉదయ్ కుమార్, ఫోరెన్సిక్ సైన్స్, చట్టం దర్యాప్తు రాత పరీక్షలలో రెండు బంగారు పతకాలు, వేలిముద్రల ప్రాక్టికల్ పరీక్షలో కాంస్యం పతకం సాధించారు. కూసుమంచి ఎస్సై వి. దివ్య, వైద్య-న్యాయ పరిశీలన పరీక్షలో రజిత పతకం, ఫోరెన్సిక్ సైన్స్ రాత పరీక్షలో కాంస్య పతకం సాధించారు. ఏ ఆర్ కానిస్టేబుల్ ఎం. మహేష్, యాక్సెస్ కంట్రోల్ పరీక్షలో కాంస్యం పతకం సాధించారు.ఏ ఆర్ కానిస్టేబుల్ పి.కిరణ్, డాగ్ స్క్వాడ్ పోటీలో కాంస్య పతకం సాధించారు.ఈ డ్యూటీ మీట్లో జోనల్ పరిధిలోని వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పోలీసులు అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ప్రొఫెషన్, ఫోటో, వీడియో గ్రాఫిక్ విభాగాల్లో పోటీ పడ్డారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ సాంబరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు ఎస్‌బీఐ ఎస్జిఎస్పి శాలరీ ప్యాకేజ్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఎస్‌బీఐ శాలరీ ప్యాకేజ్‌తో

ప్రభుత్వ ఉద్యోగులకు మరింత ఆర్థిక భద్రత

ఎస్‌బీఐ స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్

ప్రయోజనాల కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

:రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక భద్రత, మెరుగైన బ్యాంకింగ్ సేవలు, కుటుంబ సభ్యులకు అదనపు ప్రయోజనాలు కల్పించే లక్ష్యంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అందిస్తున్న స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ (రా+ఝా) ద్వారా లభించే ప్రయోజనాలను ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌బీఐ రూపొందించిన ఎస్.జి.ఎస్.పి. శాలరీ ప్యాకేజ్ కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఎస్‌బీఐ అధికారులు ప్యాకేజ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు అందుబాటులో ఉన్న ప్రత్యేక సౌకర్యాలు, భీమా రక్షణ, కుటుంబ సభ్యులకు లభించే ప్రయోజనాలు, రుణ సదుపాయాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు తదితర అంశాలను కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎస్‌బీఐ ప్రత్యేకంగా రూపొందించిన స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ ద్వారా అనేక విలువైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం సాధారణ శాలరీ ఖాతాలను నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ ఖాతాలను స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ ఖాతాలుగా మార్చుకోవడం ద్వారా అదనపు ఆర్థిక భద్రతతో పాటు పలు ప్రత్యేక బ్యాంకింగ్ సేవలను పొందే అవకాశం ఉంటుందని అన్నారు.ఉద్యోగులు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ఎస్బిఐ రిష్తే ద్వారా ప్రత్యేక బ్యాంకింగ్ సేవలను పొందగలరని, అవసరమైన సమయంలో ఆకర్షణీయమైన రుణ సదుపాయాలు, ప్రాధాన్య సేవలు, డిజిటల్ బ్యాంకింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ ప్యాకేజ్ ద్వారా లభించే ప్రయోజనాలపై అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పూర్తి అవగాహన పెంపొందించుకుని వాటిని వినియోగించుకోవాలని సూచించారు.స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ ద్వారా ఒక కోటి రూపాయల వరకు ఉచిత ప్రమాద భీమా రక్షణ ఉంటుందన్నారు.ఎస్బిఐ రిష్తే ద్వారా కుటుంబ సభ్యులకు ప్రత్యేక బ్యాంకింగ్ సౌకర్యాలు, ఆకర్షణీయమైన ప్రయోజనాలు ఉంటాయన్నారు. తక్కువ వడ్డీ రేట్లతో వ్యక్తిగత, గృహ, వాహన తదితర రుణ సౌకర్యాలు పొందవచ్చని తెలిపారు. ఆధునిక డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, యోనో వంటి సౌకర్యాల ద్వారా సులభమైన బ్యాంకింగ్ లావాదేవీలు పొందవచ్చని తెలిపారు.ప్రాధాన్య కస్టమర్ సేవలు,

# రాష్ట్ర భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని నమ్మే వ్యక్తిని, అందుకే విద్యా శాఖను నా వద్దే పెట్టుకున్నా

## ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మెరుగైన విద్యా బోధన

## చదువులో రాణించలేని విద్యార్థులు క్రీడల్లో పోటీ పడాలి - రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి ఆర్టిఐ ఎక్స్ప్రెస్ 15 జూలై బుధవారం బుధవారం వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో రూ.1.77 కోట్ల (సీ ఎస్ ఆర్ నిధులతో)వ్యయంతో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల భవనాన్ని విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి స్థానిక శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డితో కలిసి పాఠశాలతో పాటు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ. 1.45 కోట్ల వ్యయంతో, 4,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కురుమూర్తి రాయ లిఫ్ట్ ఇరిగేషన్, రూ.92 లక్షల వ్యయంతో 3,100 ఎకరాలకు సాగునీరు అందించే నెల్విడి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణ పనులకు శంకుస్థాపన చేశారు. దాంతో పాటుగా రూ.1.94 కోట్ల వ్యయంతో 4,200 ఎకరాలకు సాగునీరు అందించే సరళ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణ పనులకు శంకుస్థాపనలు చేశారు.అనంతరం పాఠశాల తరగతి గదిని సందర్శించిన ముఖ్యమంత్రి విద్యార్థులతో ముచ్చటించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఇందు, ఏంజెల్ అనే విద్యార్థినులు ముఖ్యమంత్రితో స్వయంగా మాట్లాడి విద్యా శాఖపై ముఖ్యమంత్రికి ఉన్న అభిమానం, ప్రత్యేక దృష్టి పై ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ చదువే జీవితంలో వెలుగులు నింపుతుంది, చదువే పేదల ఆత్మగౌరవాన్ని నిలబెడుతుందని విద్యార్థులకు తెలియజేశారు. పది సంవత్సరాలు ప్రభుత్వ పాఠశాలలను గత పాలకులు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వారి నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు ఎన్నో కష్టాలను ఎదుర్కొని కొందరు విద్యకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రాష్ట్ర భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని నమ్మే వ్యక్తిగా, 2023 డిసెంబర్ 7న అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే విద్యా శాఖను తన వద్ద పెట్టుకున్నట్లు చెప్పారు. మలిదశ ఉద్యమంలో ఆనాడు శ్రీకాంతాచారి సహా ఎంతోమంది విద్యార్థులు తెలంగాణ నినాదాన్ని ఎలుగెత్తి, తమ జీవితాలను త్యాగం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి కృషి చేశారు. ఆ త్యాగాలు చేసిన వారు తెలంగాణ బంగారు భవిష్యత్తును కోరుకున్నారు. కానీ గత పాలకులు వాటన్నిటిని నిర్లక్ష్యం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ 100 సంవత్సరాల వేడుకలను నిర్లక్ష్యం చేశారు. మేము వచ్చిన తర్వాత ఉస్మానియా యూనివర్సిటీ శత ఉత్సవాలను ఘనంగా నిర్వహించాము. నిర్లక్ష్యం తప్ప గత పాలనలో ఏమీ కనిపించలేదని తెలిపారు. ప్రజలను వ్యసనాలకు బానిసల్ని చేశారు అని విమర్శించారు. రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల విద్యార్థులు చదువుకుంటే అదే 11 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 33 లక్షల విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇంత తేడా ఎందుకు ఉంది? ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుల కంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎంతో నైపుణ్యం, అనుభవజ్ఞులైన వారు ఉన్నారని తెలిపారు. గత పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించకనే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు లో జాయిన్ చేయడానికి ముందడుగు వేశారని తెలిపారు. కొత్తకోట జడ్పీహెచ్ఎస్ పాఠశాల కూడా అందుకు నిదర్శనమని, గతంలో నిర్లక్ష్యానికి గురైనందువల్లే ఇక్కడి విద్యార్థులు ప్రైవేటు పాఠశాలకు వెళ్లాల్సి వచ్చిందని, ఆ కష్టాల్ని చూసిన స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చి బాలికల కోసం నూతన భవనాన్ని నిర్మించి తన హామీని నిలబెట్టుకున్నారని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుందని తెలిపారు. ఇప్పుడిప్పుడే విద్యాశాఖలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందని, ఎలాంటి లిటిగేషన్లు లేకుండావ్ బదిలీలు కూడా చేయడం జరిగిందన్నారు. మెల్ల మెల్లగా ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు అత్యంత చైతన్యవంతులని, రాష్ట్రంలో లక్ష మంది ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థుల భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. అందువల్లే గతంలో దేశంలో 35వ స్థానంలో ఉన్న తెలంగాణ నేడు జాతీయ స్థాయిలో విద్యారంగంలో 18వ స్థానానికి ఏకబాకిందని తెలియజేశారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాలకు భద్రత పోయిందని, అందుకే యువతకు సాంకేతిక విద్య అందించడం ఉపాధి పొందే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు ఒక చిన్న సూచన అని పేర్కొంటూ జర్మనీ, జపాన్, దక్షిణ కొరియ వంటి యూరప్ దేశాల్లో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులకు జర్మన్ జపాన్ సౌత్ కొరియా భాషలను సైతం నేర్పించండని, తద్వారా మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు ప్రాధాన్యత ఇచ్చి విదేశాల్లో విద్యారంగాన్ని స్టడీ చేయడం కోసం పంపుతున్నామని తెలిపారు. గతేడాది 50 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపామని, ఈ ఏడాది 150 మంది ఉపాధ్యాయులను విద్యారంగంపై స్టడీ కోసం విదేశాలకు పంపబోతున్నామని తెలిపారు. ఈ ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ తెలంగాణ కిట్ పేరుతో 9 రకాల వస్తువులతో ప్రతి ఒక్క విద్యార్థికి అందజేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం 1000 కోట్ల రూపాయలను కేటాయించిందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఏమొస్తుందని అడిగేవారికి గట్టిగా బదులు ఇవ్వాలని సూచించారు. వనపర్తి ప్రభుత్వ పాఠశాలలో చదివి తాను సీఎం అయ్యానని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివినందుకు నేను గర్వంగా ఫీల్ అవుతున్నానని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అందరూ బాగా చదువుకొని డాక్టర్లు, శాస్త్రవేత్తలు, సహా వివిధ రంగాల్లో స్థిరపడి తెలంగాణ పునర్నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు కొంతే మేలు చేస్తాయని, కానీ విద్య జీవితంలో వెలుగులు నింపుతుందని ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని తెలిపారు. అందుకే తమ ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక ప్రాధాన్యత చూపిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన క్రీడల పాలసీని తీసుకువచ్చామని తద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తున్నామని తెలిపారు. కేవలం చదివే కాకుండా క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని సూచించారు. చదువులో శ్రద్ధ పెట్టలేని విద్యార్థులు క్రీడల్లో పోటీపడి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. చదువు రాకపోయినా క్రికెట్లో రాణించిన తెలంగాణ యువకుడు సిరాజ్, ప్రస్తుతం గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం సంపాదించాడని, బాక్సింగ్ లో ఛాంపియన్గా ఎదిగిన నిక్కత్ జరిన్ కూడా గ్రూప్ అండ్ డీఎస్పీ ఉద్యోగాన్ని సాధించిందని, అదేవిధంగా దీప్తి జీవన్జీ గ్రూప్ 2 ఉద్యోగం, ఇలా ఎంతో మంది క్రీడాకారులు ఎన్నో సాధించారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు తనదే హామీ అని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు ట్రిబుల్ ఐటీ, ఇంజనీరింగ్ కాలేజ్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలను మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఒక్కో విద్యార్థి పైన రూ. 1.08 లక్ష ఖర్చు పెడుతుందని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. తాను ఇక్కడే చదువుకున్నానని, ఈ ప్రాంత అభివృద్ధికి ఎప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. పాలమూరు అంటే కేవలం తట్టా మట్టి మాత్రమే కాదని, పరిపాలనలో కూడా మేటి అని నిరూపించామని స్పష్టం చేశారు. గతంలో వనపర్తి ఎమ్మెల్యేగా డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పోటీ చేసినప్పుడు ఆయన కోసం తాను గోడలపై రాసీ ప్రచారం చేసినట్లు గుర్తు చేసుకున్నారు.



దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కొత్తకోట జెడ్పి బాలికల పాఠశాలను చూసినప్పుడు కేవలం రెండు రూములతో ఉండేదని, అప్పుడు విద్యార్థుల కష్టాలు చూసి నేను నూతన భవనాన్ని కట్టిస్తానని మాటిచ్చానని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం గా నూతన భవనాన్ని నిర్మించి ఈరోజు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు విద్యాశాఖ పై 32 సార్లు సమీక్ష నిర్వహించారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాఠశాలలకు ఉచిత కరెంటు, విద్యార్థులకు యూనిఫామ్స్, షూస్, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల్లో వసతులు, మధ్యాహ్న భోజన పథకం, మెస్ చార్జీలు పెంపు వంటి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. త్వరలోనే విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా అమల్లోకి తేనున్నట్లు తెలియజేశారు. సీఎం రేవంత్ నాయకత్వంలో ఎమ్మెల్యేగా పనిచేస్తున్నందుకు తనకు ఎంతో గర్భంగా ఉందని పేర్కొన్నారు.

### దేవరకద్ర నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశారని, దాని పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

దేవరకద్ర నియోజకవర్గంలో బ్రహ్మోస్ క్షిపని తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతించిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. కొత్తకోట పట్టణానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. దేవరకద్ర పట్టణాన్ని మున్సిపాలిటీగా మార్చాలని కోరారు. ఉర్దూ మాధ్యమా పాఠశాలను, నియోజకవర్గానికి రెండు సబ్ రిజిస్టర్ కార్యాలయాలను, మూసాపేట సమీపంలో రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. అదేవిధంగా కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని కోరారు. సాంఘిక సంక్షేమ, వెనకబడిన కులాల హాస్టల్స్ తోపాటు, అగ్నిమాపక కేంద్రాన్ని కూడా మంజూరు చేయాలని కోరారు. కొత్తకోట మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 20 కోట్లు, వెంకటేశ్వర స్వామి దేవాలయాభివృద్ధికి రూ. 2కోట్లు, వంతెనలు ఇతర పనుల నిర్మాణం కోసం రూ. 100 కోట్లు, మిషన్ భగీరథ పనుల కోసం రూ. 23 కోట్లు మంజూరు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి మాట ఇచ్చాడంటే దాన్ని నిలబెట్టుకునేందుకు ఆయన దేనికైనా వెనకాడరని గుర్తు చేశారు. గత నెలలో మాట ఇచ్చిందే తడువుగా ఇటీవల పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పంపు ట్రైల్స్ వేయించారని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసినందుకు ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఇతర కార్పొరేషన్ల చైర్మన్లు సరితా తిరుపతయ్య, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, కొత్తకోట మునిసిపల్ వైస్ చైర్పర్సన్ పల్లవి సునీతా, ఇతర ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

